

పది పరీక్షల్లో విప్లవాత్మక మార్పులు

- నియామకాలన్నీ డీజీఈ కార్యాలయం నుంచే..
- విద్యార్థుల హాల్‌టికెట్లలో లొకేషన్ క్యూఆర్ కోడ్
- పరీక్షల నిర్వహణకు కార్యాచరణ ప్రకటన

ఒంగోలు విద్య, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకోనున్నాయి. పరీక్షల నిర్వహణకు సంబంధించిన నియామకాలన్నింటినీ కేంద్రీకృతం చేస్తున్నారు. అన్ని నియామకాలు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కార్యాలయం నుంచే జరగనున్నాయి. విద్యార్థులకు తమ పరీక్షా కేంద్రాలను సులువుగా తెలుసుకునేందుకు వారి హాల్‌టిక్కెట్లపైనే లొకేషన్ క్యూఆర్ కోడ్‌ను ముద్రించనున్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన కార్యాచరణను ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కేవీ శ్రీనివాసులురెడ్డి ప్రకటించారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి ఈసారి కేంద్రాల ఏర్పాటు నుంచే అన్ని ముందుజాగ్రత్తలు చేపడుతున్నారు. గతంలో ఆయా విద్యా డివిజన్లకు సంబంధించి ఉప విద్యాశాఖాధికారులు సిఫార్సు చేసిన పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా నిర్ణయించేవారు. ప్రస్తుతం మిగతా 6లో...

యూడైస్ నుంచే వివరాలు

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఇప్పటి వరకు ఆచరణలో ఉన్న మాన్యువల్ నామినల్ రోల్(ఎంఎన్ఆర్)కు స్వస్తి పలికారు. ప్రతి పాఠశాలల్లో విద్యార్థుల పరీక్ష ఫీజు వివరాలతో పాటు మాన్యువల్ నామినల్ రోల్‌ను డీఈవో కార్యాలయంలో సమర్పించాల్సి ఉంది. అయితే ప్రస్తుతం ఆ పద్ధతికి స్వస్తి పలికారు. ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల వివరాలను చేతితో రాసి సమర్పించే అవసరం లేకుండా సాంకేతికతను వినియోగించి విద్యార్థుల వివరాలను యూడైస్ నుంచి తీసుకొని డీజీఈ కార్యాలయమే నామినల్ రోల్‌ను తయారు చేస్తోంది. అందుకు సంబంధించి యూడైస్‌లోని విద్యార్థుల వివరాలను అప్‌లోడ్ చేయాలన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల పేర్లు, వయస్సు, సబ్జెక్టు తదితర వివరాలను సరిచేసి పరీక్ష ఫీజు చెల్లించమన్నారు. విద్యార్థులందరికీ ఆధార్ నెంబర్ తప్పనిసరి అని ఆదేశించారు.

భవన యజమానులకు శుభవార్త. బీపీఎస్ మళ్లీ వచ్చేసింది. అయితే ఇప్పటివరకు అనేకసార్లు గడువు పొడిగించిన ప్రభుత్వం ఈసారి మాత్రం ఇదే చివరి అవకాశం అని ప్రకటించింది. పట్టణ ప్రాంతాల్లో అక్రమ కట్టడాలను రెగ్యులరైజ్ చేయడం ద్వారా పురపాలికలు ఆర్థికంగా మరింత బలోపేతం అవుతాయని భావించిన టీడీపీ ప్రభుత్వం 2014-19లో ఈ పథకాన్ని అమలులోకి తీసుకొచ్చింది. పలుమార్లు గడువు పెంచుతూ అవకాశాన్ని కల్పించినా తక్కువమంది మాత్రమే వినియోగించుకున్నారు. 2019 తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ స్కీమ్‌ను నిలిపివేయడంతో మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లకు ఆదాయ వనరులు లేకుండాపోయాయి. అయితే ప్రజా ప్రభుత్వం మరోసారి బీపీఎస్‌ను పునరుద్ధరించింది. దీంతో ఇటు భవన యజమానులకు, అటు పురపాలక సంఘాలకు మరింత ప్రయోజనం చేకూరనుంది. పథకాన్ని సద్వినియోగం చేసుకుని క్రమబద్ధీకరణ చేసుకోవాలని, లేనిపక్షంలో ఆయా నిర్మాణాలను తొలగించనున్నట్లు పురపాలక శాఖ తెలిపింది.



ఒంగోలు నగరం వ్యూ

ఇదే చివరి చాన్స్!

అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణకు మరో అవకాశం

- బీపీఎస్‌ను పునరుద్ధరిస్తూ ప్రభుత్వం జీవో జారీ
- దరఖాస్తుకు 120 రోజుల గడువు
- బిల్డర్లకు, భవన యజమానులకు ఊరట

బీపీఎస్ వీటికి వర్తించదు

ప్రభుత్వ భూముల్లో చేపట్టిన నిర్మాణాలకు, వివాదాస్పద, యాజమాన్య హక్కు లేని భూముల్లో కట్టిన నిర్మాణాలకు, అర్బన్ ల్యాండింగ్ సీలింగ్, చెరువులు, వాగులు, కాలువలు ఆక్రమించి కట్టినవి, తీరప్రాంత నియంత్రణ మండలి నిబంధనలకు విరుద్ధంగా చేపట్టినవి, అనుమతి పొందిన లేఅవుట్‌లలోని పార్కింగ్, ఓపెన్ స్పేస్, వినోద ప్రదేశాలలో చేపట్టిన నిర్మాణాలకు, 2025 ఆగస్టు 13 తర్వాత నిర్మించిన భవనాలకు ఈ బీపీఎస్ వర్తించదు.

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరించుకునేందుకు రాష్ట్రప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బీపీఎస్)ను పునరుద్ధరిస్తూ జీవో ఎంఎస్ నెం.225ను బుధవారం జారీ చేసింది. జిల్లాలో వెయ్యికిపైగా అనధికార నిర్మాణాలు ఉన్నట్లు అంచనా. అయితే ఒక్క ఒంగోలులోనే 700లకుపైగా కార్పొరేషన్ అనుమతి లేకుండా, ప్లాన్ కూడా లేని నిర్మాణాలు ఉన్నాయి. మరోవైపు అత్యధికశాతం అపార్ట్‌మెంట్లకు ప్లానులు ఉన్నప్పటికీ అదనంగా నిర్మించే ఫ్లోర్లకు అనుమతులు లేవని అధికారులు గుర్తించారు. మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, పొదిలి, దర్శి, చీమకుర్తిలలో కలిపి మొత్తం మరో 300లకుపైగానే అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు అంచనా. అయితే వాటిన్నింటినీ పూర్తిస్థాయిలో బీపీఎస్‌కు కిందకు తీసుకొచ్చి క్రమబద్ధీకరించడం ద్వారా ఒక్క ఒంగోలులోనే రూ.100కోట్లు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఇతర మున్సిపాలిటీలలో మరో రూ.50కోట్లు వరకు ఆదాయం రానుంది. అయితే గతంలో బీపీఎస్‌ను మిగతా 6లో...

క్రమబద్ధీకరణకు రుసుం ఎలా చెల్లించాలి?

విస్తీర్ణం ఆధారంగా చదరపు అడుగుకు రూ.40 నుంచి రూ.400 వరకు పీనలైజేషన్ ఫీజులు విధిస్తారు. నిర్మాణంలో ఉల్లంఘనపై రూ.20 వేల నుంచి రూ.80 వేల వరకు అపరాధ రుసుము ప్రాథమికంగా చెల్లించాలి. అనధికార అంతస్తులకు చదరపు అడుగుకు రూ.120 నుంచి రూ.200 వరకు చెల్లించాలి. అయితే 60 గజాల్లోపు ఇంటి నిర్మాణాలకు (జీ+1)కు బీపీఎస్ స్కీమ్ అవసరం లేదు. 1997 డిసెంబరు 31 నాటికి ముందు చేపట్టిన నిర్మాణాలపై మొత్తం పీనలైజేషన్ రుసుములో 25 శాతం రాయితీ ఉంటుంది. నోటిఫైడ్ మురికివాడల్లో నివాస భవనాలపై 50 శాతం రాయితీ ఉంటుంది. ఈ స్కీమ్ కార్పొరేషన్‌లు, మునిసిపాలిటీలు, నగరపంచాయతీలతోపాటు, ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోని గ్రామపంచాయతీలలో వర్తిస్తుంది.



తాళ్లూరు పోలీస్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

పెండింగ్ కేసులను వేగంగా పూర్తి చేస్తాం

- ఎస్పీ హర్షవర్ధన్‌రాజు
- దర్శి, దొనకొండ, తాళ్లూరు, ముండ్లమూరులలో పరిశీలన

7

బాలుడి మృతి కేసులో నిందితుల అరెస్ట్

గిరిజన యువకుడి మృతిపై కేసు

6

కొండపి ప్రాంతంలో ముమ్మరంగా పొగ నాట్లు

6

- పెరిగిన కూలి, ఇతర ధరలు
- మూట నారు రూ.7వేలకు పైనే



కనిగిరిలో కామెర్లు బాధిత విద్యార్థితో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు, పక్కన ఎమ్మెల్యే ఉగ్ర

పరిసరాల అపరిశుభ్రతతో నీరు కలుషితం

- బడుగులేరులో కామెర్లు బాధిత విద్యార్థులు
- అప్రమత్తమైన జిల్లా అధికార యంత్రాంగం
- ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి గ్రామంలో కలెక్టర్ రాజాబాబు పర్యటన

7

జ్వరాల విజృంభణ

- ఇటీవల వర్షాల తర్వాత జ్వరం, ఒళ్లునొప్పులు ప్రారంభం
- అధికారికంగా పదిరోజుల్లో 6,998 మంది పీడితులు
- అనధికారికంగా రెట్టింపు స్థాయిలోనే..

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. జలుబు, దగ్గు, జ్వరాలు పట్టి పీడిస్తున్నాయి. ఆస్పత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. ఇటీవల కురిసిన భారీవర్షాలకు గ్రామాలు చుట్టుముట్టడంతో బురదమయంగా మారి దోమల ఉత్పత్తి పెరిగి ప్రజానీకం వ్యాధుల బారినపడుతున్నారు. జిల్లాలో 38 మండలాలు ఉండగా అన్నిచోట్లా ఏదో ఒకస్థాయిలో జ్వరపీడితులు ఉంటున్నారు. ఒంగోలు, మార్కాపురం, చీమకుర్తి, కనిగిరి, పామూరు, గిద్దలూరు, దర్శి, పొదిలిలో జ్వరపీడితులు మరింత ఎక్కువగా ఉన్నారు. అనేక ప్రాంతాల్లో తాగునీరు కూడా కలుషితం కావడం, ఇళ్ల చుట్టూ మురుగునీరు చేరడంతో ప్రజలు ఎక్కువగా కాళ్లనొప్పులు, ఒళ్లునొప్పుల బారిన పడుతున్నారు. జిల్లాలో అధికారికంగా ఈనెల 3వతేదీ నుంచి ఇప్పటివరకు 6,898 జ్వరపీడిత కేసులు నమోదు అయ్యాయి. అనధికారికంగా రెండు, మూడు రెట్లు అధికంగా ఉంటుందని తెలుస్తోంది. ఈ పరిస్థితి ఒంగోలులో మరింత అధికంగా ఉంది. ఇటీవల కురిసిన భారీవర్షాలకు సుమారు 30 కాలనీలకుపైగా నీటమునగ్గా అనేక ప్రాంతాల్లో ఇప్పటికి నీరు నిల్వ ఉంది. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆ నీటిని బయటకు పంపినా ఇంకా



పోతవరంలో చిన్నారులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

ఖాళీస్థలాల్లో ఆ నీరు నిల్వ ఉండి దుర్వాసన రావడంతోపాటు దోమల ఉత్పత్తి కూడా గణనీయంగా పెరిగింది. దీంతో ప్రజలు దోమకాటుతో కొద్దిపాటి జ్వరాలతో ఆర్ఎంపీలు, పీఎంల వద్ద ప్రథమచికిత్స పొందిన అనంతరం ప్రభుత్వ వైద్యశాలలకు పరుగులు తీస్తున్నారు.

పీహెచ్‌సీలలో భారీగా రోగులు

సాధారణ వ్యాధులతోపాటు మిగతా 6లో...

ఒకేసారి వందలాది మంది ప్రమాణస్వీకారం

- వివిధ స్థాయిల్లో నూతన నాయకత్వం
- నియోజకవర్గం యూనిట్‌గా
- ఇప్పటికే పలుచోట్ల పూర్తి
- నేడు ఒంగోలు, రేపు మార్కాపురంలో..
- సంస్థాగతంపై టీడీపీ అధిష్ఠానం దృష్టి



వివిధ స్థాయిల పార్టీ బాధ్యులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

కోలాహలంగా..

ఒంగోలు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పార్టీ సంస్థాగత నిర్మాణంపై అధిష్ఠానం ప్రత్యేక దృష్టిసారించడంతో జిల్లాలో పార్టీ ఆదేశాలతో టీడీపీ వివిధ స్థాయిల్లోని బాధ్యులు ప్రమాణ స్వీకారోత్సవాలు జరుగుతున్నాయి. నియోజకవర్గం యూనిట్‌గా ఒకే విడత వందలాది మంది నూతన నాయకులు పదవుల బాధ్యతలు స్వీకరిస్తున్నారు. రెండు రోజులుగా జిల్లా అంతటా కోలాహలంగా ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. కడప మహానాడు నుంచి టీడీపీ అధిష్ఠానం గ్రామ, బూత్ స్థాయి నుంచి పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక దృష్టిసారించిన విషయం విదితమే. క్షేత్రస్థాయిలోని బూత్, యూనిట్, క్లస్టర్ కన్వీనర్‌ల వ్యవస్థను పటిష్టం చేయడంతోపాటు మండల, గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాలకు కమిటీల నియామకంలో మార్పులు చేశారు. గతంలో వరుసగా మూడుసార్లు ఆ బాధ్యతలతో పనిచేసిన వారిని తప్పించి కొత్తవారికి అవకాశంతోపాటు సామాజికవర్గాల సమతుల్యంను పాటిస్తూ నూతన కమిటీలను పొందుపర్చారు. తద్వారా వివిధ స్థాయిల్లో చాలాచోట్ల అత్యధికులు కొత్త వారు బాధ్యతల్లోకి రాగా పదవీ స్వీకరణ కూడా అధిష్ఠానం నిర్దిష్ట నమూనాలో మిగతా 6లో...



దర్శిలో పార్టీ బాధ్యులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి లక్ష్మి

రైలులో 3 కిలోల గంజాయి పట్టివేత

పోలీసుల అదుపులో తమిళనాడుకు చెందిన నిందితుడు

7

కష్టపడిన ప్రతి కార్యకర్తకూ గుర్తింపు

పదవి అలంకారం కాదు.. బాధ్యత

ప్రజాసమస్యలపై దృష్టి పెట్టాలని సూచన

నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి



బాధ్యతలు చేపడుతున్న వారితో ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : కష్టపడిన ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని, ఆక్రమంలో ఇటీవల పదవులు ఇచ్చి బాధ్యతలను అప్పజెప్పామని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి చెప్పారు. గురువారం పార్టీ కార్యాలయంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సభ్యులు, అనుబంధ విభాగాలు, గ్రామ పార్టీ అధ్యక్షులతో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈసందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ 25 సంవత్సరాల తరువాత జెండా ఎగురవేయడంలో ప్రతి ఒక్కరూ ఎంతో కృషి చేశారని, కష్టపడిన ప్రతి కార్యకర్తను పార్టీ అధిష్ఠానం గుర్తిస్తుందని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వ పాలనలో బీసీ, ఎస్సీ, మైనారిటీ, కాపు సోదరులకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తున్నామని, ప్రతి ఒక్కరూ గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేయాలని, పదవి అలంకారం కాదని, ఒక బాధ్యతగా గుర్తుంచుకోవాలన్నారు.

ప్రమాణం చేయించిన ఎమ్మెల్యే

నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సభ్యులు, అనుబంధ విభాగాలు, గ్రామపార్టీ అధ్యక్షులతో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ప్రమాణం చేయించారు. అర్ధవీడు మండలపార్టీ అధ్యక్షులుగా బండ్లమూడి ఆంజనేయులుయాదవ్, ప్రధాన కార్యదర్శిగా కొణతం రంగారెడ్డి, కంభం మండలపార్టీ అధ్యక్షులుగా తోట వెంకటశ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఆరేపల్లి మల్లికార్జున, బేస్తవారపేట మండలపార్టీ అధ్యక్షులుగా సోరెడ్డి మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుంటక నరసింహయాదవ్, రాచర్ల మండలపార్టీ అధ్యక్షులుగా కటికె యోగానంద్, ప్రధాన కార్యదర్శిగా యాసం లక్ష్మీరెడ్డి, గిద్దలూరు మండలపార్టీ అధ్యక్షులుగా మార్తాల సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బొమ్మినేని వెంకటేశ్వర్లు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులుగా సయ్యద్ షానేషావలి, ప్రధాన కార్యదర్శిగా బొజ్జా రంగనాథ్, కొమరోలు మండలపార్టీ అధ్యక్షులుగా బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా బిజ్జాల తిరుమలరెడ్డిలను ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు.

బాలుడి మృతి కేసులో నిందితుల అరెస్ట్

గిరిజన యువకుడి మృతిపై కేసు

పెద్దదోర్నాల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నందిగూడేనికి చెందిన గిరిజన యువకుడు అర్తి నాగన్న(16)మృతికి కారణమైన నిందితులు పర్శిపోగు ఏసులు, దానియేలును పోలీసులు గురువారం అరెస్టు చేశారు. పోలీసుస్టేషనులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ అజయ్‌కుమార్ మాట్లాడుతూ గత నెల 28న నందిగూడెంకు చెందిన అర్తి నాగులు మరి కొంత మంది గిరిజనులతో కలిసి అటవీ ప్రాంతంలో పిచ్చుకల వేటకు వెళ్లారు. అందరూ తిరిగి సాయంత్రానికల్లా ఇంటికి వచ్చారు. కాని నాగన్న మాత్రం ఇంటికి రాలేదు. ఈ క్రమంలో తల్లిదండ్రులు అడవిలో వెతుకుతుండగా ఈనెల 7న మొక్కజొన్న పొలం వద్దకు వెళ్లగానే దుర్వాసన వస్తుండడంతో పొలం మధ్యలో అనుమానాస్పదంగా ఉండడంతో దోర్నాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ మహేశ్ సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి తహసీల్దార్ సమక్షంలో మృతదేహాన్ని వెలికి తీశారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. అనంతరం దర్యాప్తు చేపట్టగా అసలు విషయాలు తెలిశాయి. చిలకచెర్ల గ్రామానికి చెందిన పర్శిపోగు, ఏసులు, తండ్రి దానియేలు కౌలుకు తీసుకుని మొక్కజొన్న విత్తారు. అడవి జంతువుల నుంచి పంటను కాపాడుకునేందుకు చుట్టూ తీగలను ఏర్పాటు చేసి వాటికి కరెంట్ సరఫరా ఇచ్చారు. ఇది తెలియని అర్తి నాగన్న పిచ్చుకలు వేటాడుతూ తీగలను తాకడంతో షాక్‌కు గురై మృతి చెందాడు. కొన్ని రోజులకు మొక్కజొన్న పొలం వద్దకు వచ్చిన తండ్రీకొడుకులు మృతదేహాన్ని చూశారు. భయాందోళనతో పంట మధ్యలో మృతదేహాన్ని పాతిపెట్టినట్లు ఏసులు, దానియేలు పోలీసులకు చెప్పారు. దీంతో వారిద్దరిని అరెస్టు చేసినట్లు సీఐ అజయ్‌కుమార్ తెలిపారు. పొలాల కంచెలకు కరెంట్ సరఫరా చేయవద్దని సూచించారు

WANTED
International
DELHI PUBLIC SCHOOL(IDPS), VINUKONDA
DAY & RESIDENTAIL
❖ RECEPTION, FRONT OFFICE INCHARGE, TELE CALLERS
❖ A.O'S, PRO'S AND BUSINESS MANAGERS
❖ P.E.T'S (ALL GAMES), ACTIVITY TEACHERS
❖ EX ARMY, NAVY, AIR FORCE STAFF
INTERVIEW DATE : 16-11-2025 (9 A.M TO 5 P.M)
VENUE: ADMINISTRATIVE OFFICE
International
DELHI PUBLIC SCHOOL(IDPS),
Markapur Road, Near Chandamama Cafe, Dollars City, Vinukonda, Palnadu (Dist)
Contact:7095566881,7095566882
idpsvnkjobs@gmail.com

నేడే బ్రహ్మాండమైన విడుదల



కీర్తన - గుంటూరు
హరిహర మహల్ - గుంటూరు
మైత్రి ఫోనెక్స్ మాల్ - గుంటూరు
గోరంట్ల సినిమాస్ - గుంటూరు
ఆశ - తెనాలి
సురేష్ మహల్ - చీరాల

గుంటూరు : నాజ్‌థియేటర్ | రేపల్లె : రాజ్యలక్ష్మీ
గుంటూరు : హరిహరమహల్ | బాపట్ల : విజయకృష్ణ
గుంటూరు : సినీప్రైమ్ | పొన్నూరు : శ్రీలక్ష్మీ
గుంటూరు : సినీస్కోర్ | వినుకొండ : కీర్తి
గుంటూరు : ఫోనిక్స్‌మాల్ (మైత్రి) | పిడుగురాళ్ళ : అశ్విని
గుంటూరు : వి.ప్లాటినో | సత్తెనపల్లి : లక్ష్మీథియేటర్
గుంటూరు : జె.ఎల్.ఈ.సినిమాస్ | అద్దంకి : వి.ఎస్.ఎస్.థియేటర్
ఒంగోలు : గోరంట్లసినిమాస్ | టంగుటూరు : వెంకటేశ్వర
ఒంగోలు : రవిప్రియామాల్ | చీమకుర్తి : కె3కెసినిమాస్
తెనాలి : సంగమేశ్వర థియేటర్
నరసరావుపేట : లక్ష్మీనరసింహడీలక్స్
నరసరావుపేట : గీతామల్టీప్లెక్స్
చీరాల : సురేష్‌మహల్
మంగళగిరి : ఊర్వశిథియేటర్
మాచర్ల : వెంకటేశ్వరథియేటర్



ప్రమాదం సంభవిస్తేనే పట్టించుకుంటారా?





తుఫాన్ ధాటికి రోడ్లు దెబ్బతిన్నాయి. అక్కడక్కడా పొంగిన వాగుల ఉధృతికి ప్రధాన రోడ్లపై ఉన్న చప్టాలు కుంగిపోయాయి. తక్షణమే వాటికి మరమ్మతులు చేయకపోతే మరో వర్షానికి పూర్తిగా నేలమట్టం కావటమో ఈలోగా అధిక బరువున్న వాహనాలు వచ్చినప్పుడు ఏదైనా ప్రమాదం చోటుచేసుకోవడమో జరుగుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని పుల్లలచెరువు, దోర్నాల మండలాల్లో ఇటువంటి చప్టాలు కనిపిస్తున్నాయి. పుల్లలచెరువు- ఎర్రగొండ పాలెం మధ్య ప్రధాన రహదారిపై చాపలమడుగు వద్ద పురాతన చప్టా కుంగి ప్రమాదకరంగా మారింది. దోర్నాల మండలంలో దొంగలవాగు వద్ద చప్టా కుంగి కర్నూలు రహదారిలో నిత్యం రద్దీ వాహనాలు వెళ్లే చోట ఉన్నా చర్యలు చేపట్టడంలేదు. దోర్నాల-మార్కాపురం రహదారిలో చిన్నదోర్నాల వద్ద చప్టా కూడా ప్రమాదకరంగా కుంగిపోయింది. పాలకులు ఇటువంటి ప్రజాసమస్యలపై తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

- త్రిపురాంతకం, ఆంధ్రజ్యోతి

కొండపి ప్రాంతంలో ముమ్మరంగా పొగ నాట్లు

● పెరిగిన కూలి, ఇతర ధరలు



పొగ మొక్కలు వేస్తున్న కూలీలు



పొలంలో ఎరువులు చల్లుకుంటున్న రైతులు

కొండపి, నవంబరు13 (ఆంధ్రజ్యోతి) : కొండపి ప్రాంతంలో పొగాకు నాట్లు ఊపందుకున్నాయి. వర్షాలతో పొలాలు బీడులుగా మారాయి. దీంతో ఇప్పుడిప్పుడే రైతులు గడ్డి నివారణ మందులు చల్లి, గడ్డిని నిర్మూలించి, వెంటనే ఎరువులు చల్లి, గొర్రు తోలుకుని, అచ్చు తోలి, పొగ మొక్కలు నాట్లు వేసుకుంటున్నారు. దీంతో ముమ్మర పనులుతో రైతులు, కూలీలు ఒక్కసారిగా బిజీ అయ్యారు. అందరూ ఒక్కసారిగా పొగమొక్కలు వేసే కార్యక్రమం చేపట్టడంతో పొగాకు నారు మూట ధరలతో పాటు, అచ్చు తోలకం కూలీ, పొగనాట్లు వేసే కూలీల ధరలు విపరీతంగా పెరిగాయి. ఎర్రరేగడి, నల్లరేగడి నేలల్లోని గ్రామాల్లో ఈఏడాది ఒకేసారి పొగాకు నాట్లు ప్రారంభమయ్యాయి. ఏటా నెలరోజుల వ్యవధి ఉండేది. ముందుగా ఎర్రనేలల్లో పొగ మొక్కలు వేసేవారు, తర్వాత నల్లరేగడి నేలల్లో పొగాకు నాట్లు వేసేవారు.

నాణ్యంగా ఉంటే మూట నారు రూ.7వేలు

పొగాకు నారు మూట ధర ఆరునుంచి ఏడువేల రూపాయల మధ్య నాణ్యత ఆధారంగా రేటు నడుస్తోంది. రాజమండ్రి ఏరియాలో, ఈప్రాంతంలో రెండుచోట్లా నారు ధర కొండెక్కి కూర్చుంది. నారు నాణ్యత కోసం రాజమండ్రి ప్రాంతానికి ఇక్కడి రైతులు వెళ్తున్నారు. వీరికి పొగాకు నారు ధరకు అదనంగా రవాణా చార్జీలు కూడా కలిసి పొగాకు నారు మూట ధర రూ.7400 వరకు పడుతున్నదని రైతులు తెలిపారు.

ఎకరానికి నారు ఏతకు 4500 కాంట్రాక్టు

పొగాకు నాట్లు వేయడానికి కూలీలు కాంట్రాక్టుగా ఎకరానికి రూ.4500 రూపాయలు తీసుకుంటున్నారు. గడిచిన ఏడాది 3500 రూపాయల నుంచి 4000 రూపాయల వరకు తీసుకున్నారని రైతులు తెలిపారు. ఇపుడు అందరూ ఒక్కసారిగా నాట్లు వేస్తుండటంతో రేటు పెరిగిందని అంటున్నారు. అచ్చుతోలకానికి రెండు వేల రూపాయలు, ట్రాక్టర్‌తో ఒకసారి గొర్రు తోలకానికి 900 రూపాయలు తీసుకుంటున్నారని రైతులు తెలిపారు. ఒక ట్యాంకర్ నీళ్లు ఒక టిన్నర ఎకరానికి మొక్కలు వేయడానికి వస్తాయని, ట్యాంకర్ నీటికి రెండు వేల రూపాయలు బాడుగ తీసుకుంటున్నారని రైతులు తెలిపారు. మొత్తంగా నారు, ఇతర ప్లాంటేషన్ ఖర్చులు ఈ ఏడాది పెరిగాయని రైతులు వాపోతున్నారు. మరో పక్షం రోజుల పాటు పొగాకు నారు, ఇతర ధరలు తగ్గే అవకాశం లేదని రైతులు భావిస్తున్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

తర్లుపాడు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాలలోని అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన వారికి సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతలక్ష్మి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. బుడ్డపల్లికి చెందిన తమ్మిశెట్టి పిచ్చయ్యకు రూ.25,350 చెక్కును, గొల్లపల్లికి చెందిన మేడిపల్లి ఆశీర్వాదం రూ.30,786 చెక్కును, కలుజువ్వలపాడు గ్రామానికి చెందిన కాకి శ్రీనుకు రూ.66,692 చెక్కును, నాయుడుపల్లెకి చెందిన మెండ్యం రామసుబ్బయ్య రూ.1,47,186 చెక్కును, తర్లుపాడు గ్రామానికి చెందిన కొప్పుల కృష్ణవేణికి రూ.20వేల చెక్కును మొత్తం రూ.2,90,014 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కందుల వసంతలక్ష్మి లబ్ధిదారుల ఆరోగ్య స్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు పి.గోపినాథ్ చౌదరి, నందుర్ల లక్ష్మయ్య, మేకల వెంకట్, కందుల రోహిత్ రెడ్డి, బీర్ల వెంకటయ్య, వెన్న వెంకటరెడ్డి, కాశీశ్వర రెడ్డి పాల్గొన్నారు.

38,600 ఎకరాల్లో పంట నమోదు పూర్తి

త్రిపురాంతకం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలో పంట నమోదు చివరితేదీ గురువారం నాటికి మొత్తం 38,600 ఎకరాల్లో డిజిటల్ క్రాప్ సర్వే పూర్తి చేసినట్లు వ్యవసాయాధికారి బి.సంగమేశ్వరరెడ్డి తెలిపారు. 13,172 మంది రైతుల పంట నమోదు చేసినట్లు శుక్రవారం నుంచి ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో ఈ వివరాలు నోటీసుబోర్డులో ఉంచుతామన్నారు. రైతు సేవా కేంద్రం వద్ద ఉండే ఈ వివరాలను పరిశీలించుకుని రైతులు వారి పేరు, వేసిన పంట వివరాలు సరిగా ఉన్నాయా లేదా అని తెలుసుకోవాలని చెప్పారు. తప్పులు ఉన్న రైతులు వారి వివరాలు రైతు సేవా కేంద్రంలో సరిచేసుకునే ఈ సోషల్ ఆడిట్‌కు ఈనెల 17వరకు గడువు ఉంటుందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ వివరాలు సరిగా నమోదయ్యేలా చూసుకోవాలన్నారు.

నిరంతర సాధన అవసరం



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మార్కాపురం వన్‌టౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పోటీ పరీక్షల్లో గెలవాడానికి విద్యార్థులు నిరంతర సాధన అవసరమని బాలుర ఉన్నత పాఠశాల్ హెచ్‌ఎం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర స్థాయి ప్రతిభ అన్వేషణ పోటీల్లో భాగంగా జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను గురువారం అభినందించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు సరైన వ్యూహం, కష్టపడి పని చేయడం, సానుకూల దృక్పథం అవసరం అన్నారు. బలహీనతలను మెరుగుపరుకుని, ప్రిపరేషనలో సబ్జెక్టులో పట్టు సాధించాలన్నారు. ముఖ్యంశాలను నోట్సు రాసుకోవాలని, గత ప్రశ్నపత్రాలను సాధన చేయాలని సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. షేక్ షంషీర్, వెంకట సాయి, హరి కిరణ్, భాను సాకేత్, ఉమర్, ధార ప్రదీప్ లు జిల్లా స్థాయికి ఎంపికయ్యారని, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు వేణుగోపాల్‌లను అభినందించారు.

కోర్టు సిబ్బంది అరెస్ట్

పొదిలి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నకిలీ మెడికల్ సర్టిఫికెట్‌తో మోసం చేయడానికి ప్రయత్నించిన కోర్టు సిబ్బందిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ వేమన గురువారం తెలిపారు. గిద్దలూరుకు చెందిన గుంటూరు సురేష్‌కుమార్ అనే వ్యక్తికి 2003 సంవత్సరంలో ఆఫీస్ సబార్డినేట్‌గా ఉద్యోగం వచ్చింది. మొదట గిద్దలూరు ఏడీఎం కోర్టులో సుమారు 20 నెలలు పనిచేశారు. అనంతరం బదిలీపై పొదిలి కోర్టుకు వచ్చారు. ఇక్కడ 5 నెలల నుంచి విధులు నిర్వహిస్తున్నారు. అయితే సురేష్‌కుమార్ మెడికల్ లీవ్ కోసం విధుల్లో లేని డాక్టర్ పేరుతో ఫోర్జరీ సంతకం, స్టాంప్‌ను తయారు చేసి నకిలీ మెడికల్ సర్టిఫికెట్‌ను తయారుచేసి ఒంగోలు ప్రభుత్వ వైద్యశాల నుంచి వచ్చిన ఒరిజనల్ మెడికల్ సర్టిఫికెట్‌లా పొదిలి కోర్టుకు సమర్పించారు. దీనిపై సూపరింటెండెంట్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి గురువారం సురేష్‌కుమార్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ వేమన తెలిపారు.

డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు

పొదిలి, నవబంరు 13 (ఆంధ్రజ్యోతి) : ఢిల్లీ పేలుళ్ల నేపథ్యంలో పొదిలి సీఐ రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ వేమన తన సిబ్బందితో పట్టణంలోని పలు ప్రాంతాల్లో గురువారం తనిఖీలు చేపట్టారు. జిల్లా భద్రతను దృష్టిలో పెట్టుకొని కోస్టల్ ప్రాంతాలతోపాటు అనుమానాస్పదంగా ఉన్న ప్రాంతాలలో బాంబ్‌స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సహకారంతో బీఎస్ఎన్ఎల్ ఆఫీస్, పొగాకు బోర్డు, ఆర్టీసీ బస్టాండ్, పార్శిల్ కార్యాలయాల వద్ద సోదాలు చేశారు.



తనిఖీ చేస్తున్న డాగ్‌స్క్వాడ్

కోలాహలంగా..

(5వ పేజీ తరువాయి)

నిర్వహించాలని ఆదేశించింది.

సామూహికంగా.. పండగలా..

నియోజకవర్గం యూనిట్‌గా ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే లేదా ఇన్‌చార్జి పర్యవేక్షణలో ఆ పరిధిలోని బూత్ స్థాయి నుంచి మండల లేదా పట్టణ అధ్యక్షుల వరకు ఒకేసారి, ఒకే చోట సామూహికంగా ప్రమాణ స్వీకారం చేసేలా ఏర్పాటుచేశారు. తదనుగుణంగా రెండురోజుల నుంచి నియోజకవర్గాల వారీ కార్యక్రమాలు జరుగుతుండగా అవి వందలాది మంది పార్టీ శ్రేణులతో కోలాహలంగా సాగుతున్నాయి. జిల్లాలో తొలుత ఈనెల 11న ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ కార్యక్రమం ఎమ్మెల్యే బీఎన్.విజయకుమార్ నేతృత్వంలో ఒంగోలులో జరగ్గా 12న కొండపిలో మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య నేతృత్వంలో జరిగింది. అలాగే గురువారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నేతృత్వంలో కనిగిరి, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి నేతృత్వంలో గిద్దలూరు, టీడీపీ ఇన్‌చార్జీ ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో వైపాలెం నియోజకవర్గంలో, టీడీపీ దర్శి ఇన్‌చార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో దర్శి నియోజకవర్గ ప్రమాణస్వీకారోత్సవాలు జరిగాయి. ఇక మిగిలిన వాటిలో చూస్తే ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నేతృత్వంలో 14వతేదీన ఒంగోలులో, అలాగే ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నేతృత్వంలో మార్కాపురం నియోజకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం 15వతేదీన జరగనుంది.

మెనూను తప్పకుండా అమలు చేయాలి

అవీఇవీ

ఆహారంలో నాణ్యత విషయంలో తేడాలు వస్తే చర్యలు



వంటను రుచిచూస్తున్న ఆహార కమిషన్ సభ్యులు గంజిమాల దేవి

పొదిలి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజి మాల దేవి చెప్పారు. గురువారం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో అంగన్‌వాడీ, జిల్లా పరిషత్, పీహెచ్‌సీ, ఉన్నత పాఠశాలలను ఆమె తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలలో భోజన పథకం అమలులో అవకతవకలు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. భోజనాన్ని రుచిగా, శుభ్రంగా వండాలని, తాజా కూరగాయలు ఉపయోగించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి సరఫరా అయ్యే వాటిలో తేడాలుంటే వెంటనే తిరిగి పంపించాలన్నారు. అనంతరం విద్యార్థులకు అందించే చిక్కీలు, వండిన వంటకాలను రుచి చూశారు. రోజూ భోజనం రుచిగా పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కోడి గుడ్లు చిన్నసైజులో ఉండడాన్ని గుర్తించి ఏజెన్సీకి ఫోన్‌చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి గుడ్లు సరఫరా చేస్తే ఏజెన్సీ రద్దు చేస్తామని హెచ్చరించారు. పీహెచ్‌సీని సందర్శించిన ఆమె గర్భిణులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. గర్భిణులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఇక్కడి వంటచేసేవారిని ఆమె అభినందించి సన్మానించారు. ఆమె వెంట పౌరసరఫరాల శాఖ అధికారి పద్మశ్రీ, సివిల్‌సప్లయిస్ డీఎం వరలక్ష్మి, మార్కాపురం ఉపవిద్యాశాఖ అధికారి ఎం.శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

కొనకొనమిట్లలో...

కొనకనమిట్ల మండలం మర్రిపాలెంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను రాష్ట్రఆహార కమిషన్ సభ్యురాలు గంజి మాలదేవి తనిఖీ చేశారు. మార్కాపురం మండలంలోని పలు గ్రామాల్లో కూడా ఆమె తనిఖీలు చేశారు.

ఇదే చివరి చాన్స్

(5వ పేజీ తరువాయి)

వినియోగించుకోకపోగా, అనుమతి లేని నిర్మాణాలను కూల్చివేసేందుకు టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు చేపట్టారు. దీంతో యజమానులు తమ భవనాలను క్రమబద్ధీకరించుకునేందుకు ఎదురుచూపులు చూస్తున్నారు.

దరఖాస్తు చేసుకోవడం ఇలా..

ఈ ఏడాది ఆగస్టు 31లోపు నిర్మించిన ఇళ్లు, భవనాలు బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బీపీఎస్)లో క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది. అందులో ప్రకటన వెలువడిన తేదీ 12 నవంబరు 2025 నుంచి 120 రోజుల్లోగా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. బీపీఎస్.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. లైసెన్స్ కలిగిన టెక్నికల్ పర్సన్‌లు (ఎల్‌టీపీ) ద్వారా ప్రాసెస్ చేయించాలి. దరఖాస్తుతోపాటు యాజమాన్య హక్కు పత్రాలు (రిజిస్టర్ దస్తావేజులు), సబ్‌రిజిస్ట్రార్ జారీ చేసిన ఎన్‌కంబరెన్స్, మార్కెట్ విలువ సర్టిఫికెట్‌లు, బిల్డింగ్ ప్లాను, తేదీ కనిపించేలా, భవనం మొత్తం కనిపించేలా 2 లేటెస్ట్ ఫొటోలు పొందుపరచాలి. వాటితోపాటు నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన ప్రాంతం, అనుమతించిన ప్రాంతంలో చేపట్టిన నిర్మాణాల డ్రాయింగ్‌లు, అనుమతులు లేకుండా మొత్తం భవనం నిర్మిస్తే బిల్డింగ్ నిర్మించిన ఏరియా, సైట్‌ప్లాన్, ఇంటెమ్నిటీ బాండ్, రోడ్డు విస్తరణకు సమ్మతి పత్రం, లైసెన్సు కలిగిన స్ట్రక్చరల్ ఇంజనీర్‌తో నిర్మాణ స్థిరత్వ ధ్రువీకరణ పత్రం (స్ట్రక్చర్ స్టెబిలిటీ సర్టిఫికెట్) పొందుపరచాలి.

బీపీఎస్ నిధులు స్థానిక సంస్థలకే..

అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణ ద్వారా వచ్చే నగదు మొత్తాలను ఆయా స్థానిక సంస్థలకే ఖర్చుచేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. అన్న క్యాంటీన్‌లు, సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, లెగసీ వ్యర్థాలు, స్ట్రోమ్ వాటర్ డ్రెయిన్‌లు, రోడ్లు, ఇతర ప్రాధాన్యత పనులకు వాడుకోవాలని సూచించింది. కొత్త మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్లు, లింక్ రోడ్‌లు, చెరువులు, రిక్రియేషన్ క్లబ్‌లు, ఓపెన్ లేఅవుట్‌ల పరిరక్షణకు వాడుకోవాలని పురపాలక శాఖ ఆదేశించింది.

పది పరీక్షల్లో విప్లవాత్మక మార్పులు

(5వ పేజీ తరువాయి)

ఆ విధానాన్ని మార్చి ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్, ఉప విద్యాధికారి, జిల్లా విద్యాధికారి ఈ ముగ్గురు అధికారులు పాఠశాలలను, అక్కడి వసతులను పరిశీలించి ఒకే చేసిన పాఠశాలలనే కేంద్రాలుగా ఏర్పాటు చేయనున్నారు. ఆ పరీక్షా కేంద్రాల్లో పరీక్ష రాసే విద్యార్థులకు హాల్‌టిక్కెట్లపై లొకేషన్ క్యూఆర్ కోడ్ ముద్రించనున్నారు.

నియామకాలన్నీ అక్కడి నుంచే..

పరీక్షల నిర్వహణకు సంబంధించిన నియామకాలన్నింటినీ కేంద్రీకృతం చేశారు. పరీక్షా కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, ఇన్విజిలేటర్ల నియామకాలన్నింటినీ డీజీఈ కార్యాలయం నుంచే నియమించనున్నారు. గ్రేడ్-2 హెచ్‌ఎంలు, స్కూలు అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్లు, ఇతరుల వివరాలన్నింటినీ ఆన్‌లైన్‌లో తీసుకొని నియమించి జాబితాలను జిల్లాలకు పంపనున్నారు. ఈ విధానంతో పరీక్షల సిబ్బంది నియామకంలో పైరవీలకు కూడా ఫుల్‌స్టాప్ పడనుంది. జూనియర్ కళాశాలల్లో పదవ తరగతి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయవద్దని డీజీఈ ఆదేశించారు. ఇంటర్ విద్యా సంస్కరణల ఫలితంగా ఇంటర్ పరీక్షలు ఈ ఏడాది నెలరోజులకుపైగా జరగనున్నాయి. ఫిబ్రవరి చివరి వారం నుంచి ఇంటర్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో పరీక్షల నిర్వహణకు ఆటంకం కలగకుండా జూనియర్ కళాశాలల్లో పదవ తరగతి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయవద్దన్నారు. జిల్లాలో 10వ తరగతికి 180 పరీక్షా కేంద్రాలుండగా వాటిలో 14 కేంద్రాలు జూనియర్ కళాశాలల్లో ఉండటంతో వాటిని తప్పించి కేవలం పాఠశాలల్లో మాత్రమే కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.

జ్వరాల విజృంభణ

(5వ పేజీ తరువాయి)

చికున్‌గున్యా, మలేరియా, డెంగ్యూ వంటి కేసులు కూడా అక్కడక్కడ నమోదవుతున్నా వెలుగులోకి రావడం లేదు. ప్రతి పీహెచ్‌సీకి ప్రతిరోజు పది నుంచి 20 మంది వరకు జ్వరపీడితులు వస్తున్నట్లు సమాచారం. సీజనల్ వ్యాధులపట్ల క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన లేకపోవడం, ప్రస్తుత సీజన్‌లో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం లేకపోవడంతో ప్రజలు ఈ వ్యాధుల బారిన పడుతున్నారు. గత నాలుగైదు రోజుల నుంచి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గిపోవడంతో చలి వాతావరణం నెలకొనడంతో ప్రజలు దగ్గు, దుమ్ములు, జలుబు వంటి వ్యాధుల బారిన కూడా పడుతున్నారు. ఆ పరిస్థితి జిల్లావ్యాప్తంగా ఉంది. ఒంగోలులో ప్రభుత్వ వైద్యశాలల్లో ఈ పదిరోజుల వ్యధిలోనే 693 జ్వరం కేసులు నమోదయ్యాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మార్కాపురం 395, చీమకుర్తి 375, కనిగిరి 374, పామూరు 248, గిద్దలూరు 239, దర్శి 233, పొదిలి 223, త్రిపురాంతకం 223, నాగులుప్పలపాడు 202 జ్వరపీడిత కేసులు నమోదయ్యాయి. జరుగుమల్లి మండలంలో 58 కేసులు నమోదు కాగా మిగిలిన మండలాల్లో వంద నుంచి 200లోపు కేసులు నమోదయ్యాయి.

రేపు రంగనాయకుని ఆలయంలో సుదర్శన హోమం



రంగనాయక స్వామి ఆలయం

రాచర్ల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జేపీ చెరువు సమీపంలోని శ్రీ నెమలిగుండ్ల రంగనాయకస్వామి ఆలయంలో శనివారం సుదర్శన హోమం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి మల్లవరపు నాగయ్య తెలిపారు. భక్తులు కార్యక్రమంలో పాల్గొని స్వామివారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని ఆయన కోరారు.

ప్రజా సమస్యలపై వైసీపీకి చిత్తశుద్ధి ఏదీ?

శిక్షణ తరగతులకు ఒకే ఒక్క సర్పంచ్ హాజరు

ఆ పార్టీ సానుభూతిపరులు 15 మంది డుమ్మా

నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

పెద్దారవీడు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రజల సమస్యలను పరిష్కారించడానికి వారు ఎన్నుకున్న సర్పంచ్‌లకున్న చిత్తశుద్ధి గురువారం తేటతెల్లమైంది. ప్రజాప్రతినిధులను చైతన్యవంతులను చేసి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేసింది. అందులో భాగంగా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న అంశాలవారీగా సర్పంచ్‌లకు శిక్షణ ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గత ప్రభుత్వ హయాంలో శిక్షణ కార్యక్రమాల పేరుతో తూతూమంత్రంగా చేశారేకానీ నిధుల మంజూరు చేయని కారణంగా అమలుకు నోచుకోలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని టీడీపీ ప్రభుత్వం గ్రామీణ సమస్యల పరిష్కారానికి రూ.400కోట్లను కేటాయించింది. అంతేకాక నిధులను ఏ సమస్యల పరిష్కారానికి ఏ విధంగా ఖర్చు చేయాలన్న దానిపై సర్పంచ్‌లకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. అందులో భాగంగా ఈనెల 13, 15 తేదీలలో గ్రామాలలో పారిశుధ్యం నిర్వహణ, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి సర్పంచ్‌లకు శిక్షణ ఇవ్వాలని ప్రకటించారు.



శిక్షణ తరగతులకు హాజరైన సర్పంచ్ ఆదాం, అధికారులు

ఒకే ఒక్కడు హాజరు

ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దారవీడు ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సర్పంచ్‌లకు, ఆయా పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. ఎంపీడీవో జాన్ సుందరం అధికార కార్యక్రమాలలో మరో పనిలోకి వెళ్లగా డిప్యూటీ ఎంపీడీవో వి.శ్రీనివాసులు శిక్షణ తరగతులను నిర్వహించారు. మండలంలోని అన్నిపంచాయతీలకు సంబంధించి పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. కానీ ప్రభుత్వ విధివిధానాలను ప్రజలలోకి తీసుకెళ్లాల్సిన సర్పంచ్‌ల విషయాని కొస్తే కేవలం ఒకే ఒక్కరు హాజరయ్యాడు. కంభంపాడు సర్పంచ్ ఆదాం మాత్రం తరగతులు పూర్తయ్యేంత వరకూ శ్రద్ధగా కూర్చున్నారు. మండలంలోని మిగిలిన 18 మంది డుమ్మాకొట్టారు. అందులో వైసీపీ సర్పంచులు 15 మంది ఉన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ఇదేనా ప్రస్తుత ప్రతిపక్ష సర్పంచ్‌లకు ఉన్న చిత్తశుద్ధి అని అధికారులు, ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏదేమైనప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో ప్రజల సమస్యలను పరిష్కరించాలన్న ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతోంది.



సంధ్యాసమయం.. నయనమనోహరం

పచ్చని కొండల మాటున, సప్తవర్ణ శోభను అద్దుతూ ఒదిగిపోతున్న ఆదిత్యుడు ఒకవైపు.. పరవళ్లు తొక్కుతున్న పైర్లను స్పృశిస్తూ పయనిస్తున్న మలయమారుతం మరోవైపు.. మనోరంజితమైన ఈ దృశ్యం బల్లికురవ మండలం కొప్పెరపాడు గ్రామంలో గురువారం సాయంత్రం సాక్షాత్కరించింది. గ్రామంలో పచ్చని వరి పొలాల మధ్య సూర్యుడు అస్తమించటం ప్రజలను కనువిందు చేసింది.

- బల్లికురవ, ఆంధ్రజ్యోతి

నేటి ఎస్‌ఏ-1 పరీక్ష వాయిదా

ఒంగోలు విద్య, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జరగాల్సిన సమ్మెటివ్ అసెస్‌మెంట్-1 పరీక్షను వాయిదా వేస్తున్నట్లు ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఎంవీ కృష్ణారెడ్డి ప్రకటించారు. పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని నిర్వహించేందుకు వీలుగా వాయిదా వేశారు. వాయిదాపడిన పరీక్షను 1నుంచి 5 తరగతులకు ఈనెల 17న.. 6నుంచి పది తరగతులకు ఈనెల 20వ తేదీన నిర్వహించాలని చెప్పారు. శుక్రవారం జరగాల్సిన పరీక్షల ప్రశ్నాపత్రాలను జాగ్రత్తగా భద్రపర్చుకోవాలని ఆదేశించారు.

రైలులో 3 కిలోల గంజాయి పట్టివేత

పోలీసుల అదుపులో తమిళనాడు వ్యక్తి



గంజాయితోపాటు నిందితుడిని చూపిస్తున్న పోలీసులు

ఒంగోలు క్రైం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి) : ఈగల్ టీమ్ తనిఖీలలో భాగంగా గురువారం ఉదయం ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ రైల్‌లో 3 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సుధాకర్ చెప్పారు. ఒంగోలులో ఆర్పీఎఫ్, జీఆర్పీ, ఈగల్ టీమ్ బృందం ఈ తనిఖీలలో పాల్గొన్నారు. రైలు బోగీలలో తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానంతో ఓ బ్యాగ్‌ను ఈగల్ టీమ్ పరిశీలించింది. అందులో 3 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదే క్రమంలో గంజాయి తరలిస్తున్న చెన్నైకు చెందిన ఎస్.గోవిందన్‌ను అదుపులోకి తీసుకొని జీఆర్పీ పోలీసులు విచారిస్తున్నారు. ఈ తనిఖీలలో ఈగల్ టీమ్ ఎస్సైలు శివరామయ్య, సుదర్శన్, చెంచయ్య జీఆర్పీ ఎస్సై మధుసూధనరావు పాల్గొన్నారు.

'దానం'కు ఘన నివాళి

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీఎన్ కుటుంబ సభ్యులు



విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్, కుటుంబ సభ్యులు

కంభం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : కంభం మండలం పెద్దనల్ల కాల్వలో గురువారం రిటైర్డ్ ఐఏఎస్ బొమ్మాజి దానం 4వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దానం కుమారులు సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్, బొమ్మాజి సునీల్, టీడీపీ నాయకులు బొమ్మాజి అనిల్, కుటుంబ సభ్యులు దానం చిత్రపటానికి పూలమాలలు వేసి సమాధి వద్ద నివాళులర్పించారు. అనంతరం తండ్రి దానం జ్ఞాపకార్థం జడ్పీ హైస్కూల్‌లో 10వ తరగతిలో మొదటి ర్యాంక్ సాధించిన ముగ్గురు విద్యార్థులకు రూ.10వేల చొప్పున రూ.30వేలను బహుమతిగా అందించారు. గ్రామంలో ప్రతి ఇంటికీ నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామాల ఎంపికలో కీలకంగా వ్యవహరించాలి



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ వెలుగు పీడీ నారాయణ

పొదిలి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఆదర్శ గ్రామాల ఎంపికలో ప్రతి ఒక్కరూ కీలకంగా వ్యవహరించాలని డీఆర్‌డీఏ వెలుగు పీడీ నారాయణ చెప్పారు. గురువారం వెలుగు కార్యాలయంలో మూడురోజులుగా 11 మండలాల ఏపీఎం, సీసీలు, ఎల్‌సీలు, అకౌంటెంట్‌లకు మాన్యువల్ యాక్షన్, బిజినెస్ డెవలప్‌మెంట్‌పై జరుగుతున్న శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 11 మండలాలను మోడల్ మండలాలుగా ఎంపిక చేసినట్లు చెప్పారు. వచ్చే ఐదేళ్లలో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రణాళికతో సాగాలన్నారు. అందుకోసం ప్రభుత్వం 8 అంశాలను నిర్దేశించిందని చెప్పారు. వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, ఉపాధి, నైపుణ్యం, సామాజిక భద్రత, నాయకత్వ లక్షణాలు, ఆస్తుల సృష్టి, పశుపోషణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఉపాధి పథకంలో ఉచితంగా పండ్ల తోటల పెంపకం చేయొచ్చని వారికి తెలియజేయాలన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ఇప్పటికే రూ.1600కోట్లు వెచ్చించగా, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1800కోట్ల వరకు ఖర్చు చేసేలా ప్రణాళిక రూపొందించినట్లు పీడీ తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ వెలుగు అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నీలకంఠారెడ్డి, డీపీఎం లక్ష్మీరెడ్డి, ఏపీఎంలు గోపాలక్రిష్ణ, నరేంద్ర, రమేష్, సమాఖ్య అధ్యక్షురాలు మొహరున్నీసా, సులోచన, అరుణ, ఈసీ మెంబర్లు పాల్గొన్నారు.

పరిసరాల అపరిశుభ్రతతో నీరు కలుషితం

బడుగులేరులో ఇటీవల కామెర్లు బారినపడిన విద్యార్థులు

అప్రమత్తమైన జిల్లా అధికార యంత్రాంగం

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రతో కలసి గ్రామంలో పర్యటించిన కలెక్టర్ రాజాబాబు

కనిగిరి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : పరిసరరాల అపరిశుభ్రతతో భూగర్భంలోని జలాలు కూడా కలుషితంగా మారే అవకాశం ఉందని కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. మండలంలోని బడుగులేరు గ్రామంలో ఇటీవల తొమ్మిది మంది విద్యార్థులు కామెర్లు బారిన పడిన విషయం విదితమే. ఈనేపథ్యంలో కలెక్టర్ రాజాబాబు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి, ఆయా శాఖల అధికారులతో కలసి బడుగులేరు గ్రామలోని ఎస్సీ కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బహిరంగ విసర్జనతో అంటువ్యాధులు, రోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. కాలనీలో విద్యార్థులు తాగే నీటి బోరును పరిశీలించారు. అనంతరం గ్రామంలోని ఇద్దరు దివ్యాంగులను కలెక్టర్ పరిశీలించి వారి ఆరోగ్య పరిస్థితిపై కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కాలనీ వాసులు ఇంటి నివేశ స్థలాలు అడిగారు. అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించి నివేశ స్థలాలు మంజూరు చేయాలని ఆర్డీవో, తహసీల్దార్‌కు సూచించారు. అనంతరం గ్రామంలోని హైస్కూల్‌ను సందర్శించారు. డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులు, ఎమ్మెల్యేతో కలసి భుజించారు. అన్నం సరిగా ఉడకక పోవటంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



నీటి బోరును పరిశీలిస్తున్న కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

మంచినీటి ట్యాంక్‌కు శంకుస్థాపన

బడుగులేరు సమీపంలోని నందనమారెళ్ల గ్రామపరిధిలోని బాలకోటేశ్వరపురంలో రూ.13 లక్షలతో నిర్మించే ఓవర్ హెడ్ మంచినీటి ట్యాంకుకు కలెక్టర్, ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. జలజీవన్ మిషన్ (జేజేఎం)లో భాగంగా 20వేల లీటర్ల సామర్థ్యంతో నిర్మించే ఈ ట్యాంకును రెండేళ్లలో పూర్తిచేసి అందుబాటులోకి తెచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అంతర్గత సిమెంటు రోడ్లు, ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. అందుకు తగినచర్యలు చేపడతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు, డీఈవో కిరణ్‌కుమార్, తహసీల్దార్ జయలక్ష్మి, ఎంఈవో నారాయణరెడ్డి, వివిధ శాఖల అధికారులు, టీడీపీ మండల కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, అధ్యక్షుడు కొండా కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్‌కు బాటలు వేసుకోండి



మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎరిక్షన్ బాబు

ఎర్రగొండపాలెంరూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : చెంచు కుటుంబాలు అటవీ బాటను వీడి భవిష్యత్ బాటలోకి నడవాలని టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు చెప్పారు. గురువారం మండలంలోని మిల్లంపల్లిలోని యూత్ ట్రైనింగ్ సెంటర్(వైటీసీ)లో చెంచు మహిళలకు ఉపయోగపడే కుట్టుమిషన్ ఉచిత శిక్షణ శిబిరాన్ని ఎరిక్షన్‌బాబు, శ్రీశైలం ఐటీడీఏ పీవో వరప్రసాద్‌తో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు కార్యక్రమంలో ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ చెంచు కుటుంబాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసింది ఎన్‌టీఆర్ అని చెప్పారు. ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో చెంచులను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. శిక్షణ తరగతులను యువత వినియోగించుకోవాలని ఐటీడీఏ పీవో వరప్రసాద్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ సీఎంరావ్, చైర్మన్ రామకృష్ణ, మార్కెట్‌యార్డు చైర్మన్ చేకూరి సుబ్బారావు, చెవుల అంజయ్య, ఎంసీహెచ్ మంత్రునాయక్, మహేష్ నాయుడు, రమేష్, సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	125, 134, 145
చికెన్ విత్ స్కిన్(కిలో)	250.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	260.00

తుఫాన్ బాధితులను అన్ని విధాలా ఆదుకోవాలి

ప్రభుత్వానికి నివేదికలు పంపించాలి

జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ వెంకాయమ్మ

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులు, అన్ని వర్గాల ప్రజలను ఆదుకొనేవిధంగా అధికారులు ఉదారభావంతో వ్యవహరించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో గురువారం జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలకు వెంకాయమ్మ అధ్యక్షత వహించారు. ఆయా శాఖల వారీగా సమీక్ష సమయంలో తుపాన్ కారణంగా జరిగిన నష్టాలను అడిగి తెలుసుకున్నారు. భారీ వరదల వల్ల రోడ్లు ధ్వంసం కావడంతో పాటు చెరువులు, కల్వర్టులు, గృహ నిర్మాణాలు వంటివి దెబ్బతినడంతో జిల్లా వ్యాప్తంగా పలు రకాల పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. ఆయా శాఖల వారీగా అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపించారా అని ఆయా శాఖల అధికారులను ప్రశ్నించారు. ఆయా శాఖల అధికారులు తుఫాన్ కారణంగా నష్టపోయిన అంచనాల ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపామని, ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైన వెంటనే ఆయా పనులు చేపడతామని సంబంధిత అధికారులు చైర్‌పర్సన్ దృష్టికి తెచ్చారు. జిల్లాలో ప్రొటోకాల్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. బుధవారం జరిగిన గృహప్రవేశాలు, శంకుస్థాపనలకు కనీసం సమాచారం కూడా ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పనుల కోసం వచ్చిన ప్రతిపాదనలను స్థాయి సంఘ సమావేశంలో ప్రతిపాదించారు. మూడోస్థాయి సంఘ సమావేశానికి యన్నాబత్తిన అరుణ అధ్యక్షత వహించగా, నాల్గో సమావేశంలో విద్య, వైద్య, ఐదో సమావేశంలో ఐసీడీఎస్, ఆరో సమావేశంలో సాంఘికసంక్షేమం, 1, 7వ సమావేశంలో ఆర్థిక అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో దర్శి శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వెంకాయమ్మ

పెండింగ్ కేసులను వేగవంతంగా పూర్తి చేస్తాం

ఎస్పీ హర్షవర్ధన్ రాజు

దర్శి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేస్తామని ఎస్పీ హర్షవర్ధన్‌రాజు చెప్పారు. దర్శి పోలీస్‌స్టేషన్ పనితీరును గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను నూతనంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దర్శి నియోజకవర్గంలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిస్థితులు తెలుసుకునేందుకు సందర్శించినట్లు చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించటాన్ని నిరోధించేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 340 ప్రదేశాల్లో తనిఖీలు చేసి అక్కడ మద్యం సేవించే బాటిల్స్‌ను వారిచేతనే తొలగించామన్నారు. మద్యం సేవించటం వల్ల గొడవలే కాకుండా రోడ్డు ప్రమాదాలు జరగటానికి కూడా కారణమని చెప్పారు. వాహనచోదకులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దొంగతనాలు తగ్గించేందుకు ఫింగర్ ప్రింట్లు టెక్నాలజీ వినియోగిస్తున్నట్లు తెలిపారు. పాత నేరస్తులు, అనుమానితులకు చెందిన ఫింగర్ ప్రింట్స్ రోజుకు 300 నుంచి 400 తీస్తున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పూర్తిగా సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో దర్శి డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ, దర్శి, త్రిపురాంతకం సీఐలు వై.రామారావు అస్సాన్, దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు ఎస్ఐలు ఎం.మురళీ, కమలాకర్, మల్లికార్జున పాల్గొన్నారు.



దొనకొండ పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్క నాటి సంరక్షణ గురించి వివరిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

అర్జీల పరిష్కారంపై దరఖాస్తుదారులు సంతృప్తి చెందారా!

- ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా అడిగి తెలుసుకున్న జేసీ

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన దరఖాస్తులకు సంబంధించి ఐవీఆర్ఎస్ ద్వారా అర్జీదారులకు జేసీ గోపాలకృష్ణ ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోలు రూం నుంచి మీకోసంలో వచ్చిన దరఖాస్తుదారులకు స్వయంగా ఫోన్ చేసి సమస్య పరిష్కార విధానం, సంతృప్తి చెందారా లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సంబంధిత శాఖల అధికారులతో కూడా మాట్లాడి ఏ విధంగా సమస్యను పరిష్కరించారన్న వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఓబులేశు పాల్గొన్నారు.



జేసీ గోపాలకృష్ణ

ఆంధ్రజ్యోతి ప్రతిరోజు క్లాసిఫైడ్స్ — ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

జ్యోతిష్యాలయం

భారత ప్రఖ్యాత జ్యోతిష్యులు మారుతీ జోషి గారు ఎటువంటి జటిల సమస్యలు ఉన్నా యంత్ర, మంత్రాలతో 3 రోజులలో మార్పు చూపుతారు. సంప్ర॥ నాయుడు వీధి, మార్కాపురం సెల్: 9059331096.

AJO-0268351

HOUSE FOR SALE

కొండపి (మం), కె.ఉప్పలపాడు గ్రామంలోని 6 సెంట్లలో కన్‌స్ట్రక్షన్ జరిగిన డూప్లెక్స్ హౌస్ అమ్మబడును. Price : 95 లక్షలు, నెగోషబుల్ కలదు, సెల్: 99590 53803.

AJO-241215

మధువర్షిణి మ్యారేజెస్

గత 24 సం॥రాల నుండి అన్ని కులముల వారి సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, గ్రూప్ ఆఫీసర్స్, అబ్రాడ్, VIP, వారికి 1వ, 2వ పెళ్లి సంబంధాలు త్వరగా కుదర్చబడును. సంప్ర॥ తోట రవినాయుడు, మధువర్షిణి మ్యారేజెస్, కేశవస్వామిపేట, ఒంగోలు, సెల్: 9392192193.

AJO-241171

క్లాసిఫైడ్ ప్రకటన: బ్లాక్ & వైట్ 4 లైన్లు రూ. 190/- ప్రతి అదనపు లైనుకు రూ.45/- కలర్ 4 లైన్లు రూ. 220/- ప్రతి అదనపు లైనుకు రూ.50/- 5% GST అదనం

కావలెను

మధుర శ్రీ మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి వర్క్ ఫ్రం హోం, పార్ట్ టైం, ఫుల్ టైం యువతీ యువకులకు ఉద్యోగ అవకాశం. సంప్రదించండి. 8919154522

AJO-0267769

WANTED

Wanted English Faculty in a reputed Private School in Chimakurthi. Contact No. 9849856656, 9440003004.

AJO-505

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసినవారు, పేపరు పంపిణీ విషయంలో సమస్యలు ఉన్నా సంప్రదించండి

సర్క్యులేషన్ మేనేజర్ : 9985411484

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఇప్పుడు మీ ఆత్మీయులకు, ప్రకటనల ద్వారా మరింత చేరువకండి. వివాహ, షష్ఠిపూర్తి, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు ఉద్యోగ, వ్యాపార, లీగల్ ప్రకటనలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి మరియు అన్నిరకాల ప్రకటనలు కొరకు సంప్ర॥

ఒంగోలు : 99854 11071, 95053 05888, 97036 18694, 96525 55752, 99854 11483

చీరాల : 99859 21376
మార్కాపురం : 99859 21358
కందుకూరు : 97036 18697
కనిగిరి : 99854 11071
గిద్దలూరు : 99859 21358



తారు లేచి పోయి గోతులమయంగా మారిన కొప్పోలురోడ్డు





మట్టిగుంట వద్ద రోడ్డుపై పడిన రంధ్రం



ఉప్పుగుండూరు-మట్టిగుంట రోడ్డు మధ్యలో ఉన్న గొయ్యి



కొప్పోలురోడ్డులో నిలిచిన వర్షపునీరు

రహదారులు అధ్వానం!

● ఇబ్బందిపడుతున్న వాహనదారులు

నాగులుప్పలపాడు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): నాగులుప్పలపాడు మండలంలోని పలు రహదారులు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అధ్వానంగా మారాయి. గోతులు, గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మట్టిగుంట గ్రామంలోని బస్‌షెల్టర్ వెనుక ఉన్న రాచపూడి రోడ్డులోని కల్వర్టు దెబ్బతిని రోడ్డుకు రంధ్రం పడింది. మొంథా తుఫాన్ వరద ఉధృతికి రోడ్డు, కల్వర్టు దెబ్బతింది. రోడ్డుకు పెద్ద రంధ్రం పడింది. స్థానికులు ఎలాంటి ప్రమాదం జరగకుండా దానిపై ముళ్లకంప వేశారు. దాంతో అటుగా వెళ్లే ద్విచక్ర వాహనదారులు ఎదురుగా వాహనం ఎదురైనపుడు పక్కకు తప్పుకొనే క్రమంలో ముళ్లకంప తగిలి గాయాలపాలవుతున్నారు. రాత్రివేళల్లో మరింతగా ఇబ్బందిగా ఉందని వాహనదారులు వాపోతున్నారు.

- ఇక ఉప్పుగుండూరు నుంచి ఈదుమూడి వరకు గల 8 కిలోమీటర్ల ఆర్అండ్‌బీ రోడ్డు దెబ్బతింది. 2018-2019 మధ్య కాలంలో నాడు ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న సమయంలో సుమారు రూ.10కోట్లతో 2 బ్రిడ్జిలతో కూడిన డబుల్ రోడ్డు నిర్మించారు. అయితే గత కొంతకాలం నుంచి ఆ రోడ్డు దెబ్బతిని గుంతలు పడింది. ఉప్పుగుండూరు-మట్టిగుంట గ్రామాల మధ్య రోడ్డు అధికశతం దెబ్బతిని వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి రోడ్ల మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కొప్పోలు రోడ్డు గోతులమయం

ఒంగోలు(రూరల్): ఒంగోలు నుంచి కొత్తపట్నం వెళ్లే కొప్పోలు రోడ్డు గోతులమయంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ రోడ్డులో రోజుల తరబడి వర్షపు నీరు నిలిచి పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు గుర్తించలేక ప్రమాదాలబారినపడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డులో ప్రయాణించాలంటే భయంగా ఉంటోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కొప్పోలురోడ్డులో మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మెడికల్ కాలేజీలను ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచాలి

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మెడికల్ కళాశాలలోను ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వ ఆదీనంలోనే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బండి వీరస్వామి డిమాండ్ చేశారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో గురువారం ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రౌంట్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యసేవలు, పేద విద్యార్థులకు వైద్యవిద్యను అందించే విధంగా ఆయా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తడి, పొడిచెత్తపై అవగాహన కల్పించాలి : డీపీవో

సింగరాయకొండ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి క్లాప్ మిత్రలు తడి, పొడి చెత్తలను వేరుచేయడంపై అవగాహన కల్పించాలని డీపీవో ఎం.వెంకటేశ్వరరావు సూచించారు. మండలంలోని సోమరాజుపల్లి పంచాయతీని గురువారం సందర్శించి పారిశుధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయమణి, డిప్యూటీ ఎంపీడీవో రమేష్, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ వేల్పుల సింగయ్య, పంచాయతీ కార్యదర్శి ఎల్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గర్భకోశ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నాగులుప్పలపాడు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పశువుల్లో వచ్చే గర్భకోశ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని ఏడీఏ డాక్టర్ నాగభూషణరావు సూచించారు. రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఒమ్మెవరంలో ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు పశువులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. నట్టల నివారణ మందును తాపించారు. కార్యక్రమంలో పశువైద్యులు సురేఖ, హజరత్, కృష్ణవేణి, సహాయకులు ఎం.రాజు, ఎం.రంగనాథ్, టి.మహేష్, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దామచర్లకు సత్కారం



ఎమ్మెల్యే జనార్దన్‌ను సత్కరిస్తున్న శివారెడ్డి

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌ను రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు సభ్యుడు పీవీ. శివారెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలో దామచర్లను కలిసి శాలువతో సత్కరించారు. తనను రాష్ట్ర లేబర్ బోర్డు సభ్యుడుగా నియమించేందుకు సహకరించినందుకు శివారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ అనంతయ్య

సంతనూతలపాడు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడులోని ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు 69వ ఇండియన్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా అథ్లెటిక్స్ క్రీడాపోటీలలో అండర్-14, అండర్-17 విభాగంలో రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ అనంతయ్య తెలిపారు. గురువారం స్థానిక స్కూలులో జరిగిన కార్యక్రమంలో ప్రతిభ చాటిన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో పీఈటీ ఇసాక్, ఉపాధ్యాయులు అభినందించారు.

టీడీపీ అనుబంధ కమిటీల ప్రమాణస్వీకారం



ప్రమాణస్వీకారం చేస్తున్న నాయకులు

నాగులుప్పలపాడు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ వివిధ అనుబంధ కమిటీల నాయకుల ప్రమాణస్వీకారం అమ్మనబ్రోలులో గురువారం రాత్రి అట్టహాసంగా జరిగింది. పార్టీ మండల అధ్యక్షులు తేళ్ల మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో 10వ క్లస్టర్ పరిధిలోని కమిటీ సభ్యులతో చవటపాలెం ఎంపీటీసీ ముప్పవరపు సుచిత్రచౌదరి ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో నాయకులు ఇంటూరి శ్రీనివాసరావు, లంబు నాగేశ్వరరావు, పీకా భైరాగి, మున్నంగి పున్నారెడ్డి, గంగ్ర రమణారెడ్డి, ఈదర వెంకటకృష్ణారావు, గుడిపూడి రాజారావు, మిరియాల రమణమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రానైట్ రవాణాకు తొలగిన అడ్డంకులు

● ఫ్యాక్టరీ ఓనర్ల ఏకగ్రీవ ఆమోదం

చీమకుర్తి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): గ్రానైట్ సీనరేజి హక్కులు పొందిన సంస్థ, ఫ్యాక్టరీ ఓనర్ల అసోసియేషన్ నాయకులు, క్వారీ ఓనర్లు అందరూ ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ సమక్షంలో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం మేరకు ఇకనుంచి సీనరేజి వసూలు చేయనున్నారు. గురువారం రామతీర్థం వద్ద ఉన్న వీటీసీలో జరిగిన గ్రానైట్ కటింగ్ ఫ్యాక్టరీ ఓనర్ల అత్యవసర సమావేశంలో ఈమేరకు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు యర్రగుంట్ల శ్రీనివాసరావు, కాట్రగడ్డ రమణయ్య చర్చలు జరిగిన తీరును వివరించారు. అయితే సింగిల్ బ్లేడు గల ఫ్యాక్టరీ ఓనర్లు తమ ఆవేదనను వ్యక్తపరిచారు. అదనపు చెల్లింపు బ్లేడుకు రూ.10వేలు కాకుండా రూ.5వేలు ఉండేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో మలినేని వెంకటేశ్వర్లు, లగడపాటి శ్రీనివాసరావు, అహ్మద్‌బాష, భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులు చక్కదిద్దాలి

● ఎమ్మెల్యే దామచర్ల



పీటీసీ పరిసరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జనార్దన్, ప్రిన్సిపాల్ రాధిక, కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు కార్పొరేషన్/ఒంగోలు క్రైం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ కారణంగా ముంపునకు గురైన కాలనీల్లో పరిస్థితులు చక్కదిద్దాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. వర్షం నీరు నిల్వ లేకుండా, వ్యాధులు సంక్రమించకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గురువారం నగరంలోని సుజాతనగర్, లంబాడీడొంకలో ఆయన పర్యటించారు. ఇటీవల కురిసిన తుఫాను కారణంగా పలు డ్రైన్లు దెబ్బతినడంతోపాటు, పలు కాలనీల్లో ఇంకా వర్షం నీరు నిల్వ ఉండటాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. మురుగునీరు నిల్వ లేకుండా, అలాగే ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పోలీసు శిక్షణ కళాశాల పరిశీలన

తుఫాన్ వల్ల వరద ప్రభావానికి గురైన పోలీసు శిక్షణ కళాశాలను ఎమ్మెల్యే దామచర్ల పరిశీలించారు. ఆయా ప్రాంతాలలో వరద నీరు చేరడానికి గల కారణాలు, నివారణ చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా పోలీసు శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ రాధిక, కమిషనర్ వెంకటేశ్వరరావులతో ఎమ్మెల్యే మాట్లాడారు. పీటీసీలో మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రాల్లో విజయస్థూపాలను నిర్మించాలి

రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు నాగేశ్వరరావు



సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

ఒంగోలు(రూరల్), నవంబరు13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో అమరజవానుల విజయస్థూపాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు నెప్పలి నాగేశ్వరరావు కోరారు. గురువారం ఒంగోలులోని మిలటరీ క్యాంటీన్ ఆవరణలో భారత్ మాజీ సైనిక సేవా పరిషత్ వారితో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ అమరజవానుల విజయ స్థూపాల నిర్మాణం కోసం జిల్లా కేంద్రాల్లో స్థలాలను కలెక్టర్ ద్వారా సేకరించి అనుమతులు పొందాలని చెప్పారు. మాజీ సైనికులు తమ సమస్యలను సైనిక సంక్షేమశాఖ నుంచి సమస్యలు పరిష్కరించుకోవాలని చెప్పారు. యువత సైన్యంలో చేరేలా మాజీ సైనికులు చైతన్యం కలిగించాలని కోరారు. విపత్తులు సమయంలో సేవలు అందించటానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సేవా పరిషత్ నాయకులు పాలేటి రాంబాబు, మోటూరి శంకరరావు, కె.పార్వతి నాయుడు, ఎ.అమ్మారావు, మాజీ సైనికులు బ్రహ్మయ్య, టి.వెంకటేశ్వర్లు, ఆలపాటి వెంకటేశ్వర్లు, కె.వెంకటేశ్వర్లు, డీకే.శర్మ, క్యాంటీన్ మేనేజర్ గుమ్మడి వెంకట్రావు పాల్గొన్నారు.

చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌లో భారీ చోరీ

● 50 సవర్లు బంగారం ఆభరణాల అపహరణ

ఒంగోలు క్రైం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైలులో భారీ చోరీ జరిగింది. గురువారం ఈమేరకు బాధితులు రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. హైదరాబాద్ నుంచి నెల్లూరుకు చెందిన భార్యభర్తలు బుధవారం రాత్రి చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌లో టూటైర్ ఏసీ బోగిలో బయలుదేరారు. గురువారం ఉదయం కావలి-ఒంగోలు మధ్యలో వారి వద్ద బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగ్ కనిపించ లేదు. అందులో సుమారు 50 సవర్ల (సుమారు రూ.50లక్షలు) బంగారం ఆభరణాలు అపహరణకు గురైనట్లు గుర్తించి వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అప్రమత్తమైన నెల్లూరు రైల్వే డీఎస్పీ మురళీధర్ ఒంగోలు రైల్వే పోలీస్‌స్టేషన్‌లో మకాం వేసి విచారణ చేపట్టారు. అయితే ఇంకా కేసు నమోదు చేయలేదు. కావలి రైల్వే పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసే అవకాశం ఉందని రైల్వే పోలీసులు చెబుతున్నారు. బాధితులు గురువారం నెల్లూరు వెళ్లి అక్కడ నుంచి తిరిగి హైదరాబాద్‌కు వెళ్లినట్లు తెలిసింది. వారు ఇచ్చే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసే అవకాశం ఉంది.

మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు : డీఎస్పీ

ఒంగోలు క్రైం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరంలో డ్రోన్ కెమెరాలతో ట్రాఫిక్ క్రమద్ధీకరణ చేపట్టారు. ఈమేరకు గురువారం డ్రోన్‌ల ద్వారా ముగ్గురు మైనర్లు వాహన చోదన చేస్తున్నట్లు గుర్తించి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ జగదీష్ తెలిపారు. అదే విధంగా నగరంలో ఓవర్ స్పీడ్, నిబంధనలు ఉల్లంఘించిన30మందిపై కేసులు నమోదు చేసి రూ.36,700 జరిమాన వసూలు చేసినట్లు చెప్పారు. డ్రోన్‌ల సాయంతో ట్రాఫిక్ రద్దీని గుర్తించి తమ సిబ్బందిని అప్రమత్తం చేసి క్రమబద్ధీకరణ చేస్తామన్నారు.

గ్యాస్ సిలిండర్లకు అదనంగా వసూళ్లు చేస్తే చర్యలు

● జేసీ గోపాలకృష్ణ హెచ్చరిక

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): గ్యాస్ సిలిండర్ల డెలివరీ సమయంలో వినియోగదారుల నుంచి అదనంగా వసూళ్లు చేస్తే చర్యలు తప్పవని జేసీ గోపాలకృష్ణ హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్‌లోని మీ కోసం హాలులో గురువారం గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు, పెట్రోలు బంకు యజమానులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల డెలివరీ విషయంలో ప్రభుత్వం సర్వే చేస్తోందని తెలిపారు. గ్యాస్ ఏజెన్సీలు నిబంధనల ప్రకారం రూ.898 మాత్రమే వసూలు చేయాలని, ప్రతిగ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు ఈ విషయాన్ని డెలివరీ బాయ్స్‌కు చెప్పాలన్నారు. పెట్రోబంకులు వద్ద ఫిర్యాదుల బాక్సులను ఏర్పాటు చేయాలని జేసీ తెలిపారు. సమావేశంలో సహాయ పౌరసరఫరాల అధికారి పుల్లయ్య, ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారులు కృష్ణకుమార్, ఆర్.విజయసారధి, కె.రవణారెడ్డి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

రైతులను విస్మరించిన ప్రభుత్వం : వైసీపీ

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం విస్మరించిదని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవీవీఎస్.నాగిరెడ్డి ఆరోపించారు. ఒంగోలులోని వైసీపీ కార్యాలయంలో గురు వారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బత్తుల బ్రహ్మానందరెడ్డి, చుండూరి రవిబాబు, కసుకుర్తి ఆదెన్న, జున్నూరి రామారావు, మారెడ్డి సుబ్బారెడ్డి, వైఎం.ప్రసాద్‌రెడ్డి, మారెళ్ళ బంగారుబాబు, ఆళ్ళ రవీంద్రారెడ్డి, సింహాద్రి రమేష్, వంగల భరత్‌కుమారరెడ్డి, కె.త్రినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి : సీఎండీ

ఒంగోలు క్రైం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు నిరంతరం కృషి చేయాలని ఆ శాఖ సీఎండీ పి.పుల్లారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఒంగోలులోని విద్యుత్‌భవన్‌లో ఆ శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు ఆర్డీఎస్ఎస్, పీఎం సూర్యఘర్, విద్యుత్ బకాయిలపై సమీక్ష నిర్వహిచారు. కార్యక్రమంలో ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్లు టీవీఎస్ఎన్.మూర్తి, ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అందెశ్రీ మరణం సాహిత్యానికి తీరనిలోటు

ఒంగోలు కల్చరల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ప్రముఖ ప్రజాకవి అందెశ్రీ మరణం తెలుగు సామాజిక చైతన్య సాహిత్యానికి తీరనిలోటని ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ఉన్న మంచిపుస్తకం కార్యాలయం వద్ద అందెశ్రీ చిత్రపటానికి వారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఓపీడీఆర్ జిల్లా అధ్యక్షుడు చావలి సుధాకర్ మాట్లాడుతూ అందెశ్రీ పాటలు ఉద్యమస్ఫూర్తిని కలిగిస్తాయన్నారు. కవి ఎజ్రాశాస్త్రి మాట్లాడుతూ అందెశ్రీ సామాజిక దృక్పధం కలిగిన ప్రకృతి కవిగా అభివర్ణించారు. కత్తి కళ్యాణ్ ప్రసంగిస్తూ కవిగా, వాగ్గేయకారుడిగా అందెశ్రీ రాసిన పాట బహుళప్రచారం పొందిందన్నారు. బీఎస్పీ నేత మిరియం అంజిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పేరం సత్యం, కోటి, సుబ్బారావు, పి.పేరయ్య, జార్జి, గుంటూరు మస్తాన్, దర్శకుంట్ల ఆదినారాయణ, కె.పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ



అంకుర్పారణ చేస్తున్న అర్చకులు

సింగరాయకొండ, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): పాతసింగరాయకొండ పంచాయతీ పరిధిలోని అయ్యప్ప దేవస్థానంలో గురువారం రాత్రి స్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేశారు. అనంతరం ధ్వజారోహణం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు భక్తులకు పొడిముద్దలను అందజేశారు. శుక్రవారం ఉదయం ప్రత్యేక హోమాలు, సాయంత్రం 5 గంటలకు విశాలక్ష్మీ సమేత కాశీవిశ్వనాథుడికి, మహాలక్ష్మీ సమేత మహావిష్ణువుకి ఏక కాలంలో కల్యాణం నిర్వహించనున్నారు. సయంత్రం 5 గంటలకు ధ్వజాఅవరోహణం నిర్వహిస్తారు. రాత్రి 12 గంటలకు అగ్నిగుండ ప్రవేశం జరుగుతాయి. ఆలయ నిర్వాహకులు జయరామిరెడ్డి, రామిరెడ్డి, మోహనగజపతిరాజు, హరగోపాల్ పర్యవేక్షించారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

సంతనూతలపాడు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడులోని గ్రంథాలయంలో వారోత్సవాలను ఈనెల 14 నుంచి 21వ తేదీవరకు నిర్వహిస్తున్నట్లు గ్రంథపాలకుడు కె.సత్యనారాయణ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారోత్సవాలకు ఎంపీడీవో సురేష్‌బాబు, ఎంఈవో వెంకారెడ్డి, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనంతయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు మద్దినేని హరిబాబు తదితరులకు ఆయన ఆహ్వానపత్రాలను అందజేశారు. ఈ వారోత్సవాల్లో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, పాటలు, వక్తృత్వపోటీలు, క్విజ్ తదితర పోటీలను నిర్వహిస్తామని తెలిపారు.

ప్రశాంతంగా డిగ్రీ పరీక్షలు

ఒంగోలు విద్య, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రకేసరి యూనివర్శిటీ డిగ్రీ మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఒంగోలు నగరంలోని పలు కేంద్రాలను యూనివర్శిటీ పరీక్షల అదనపు నియంత్రణాధికారి ఎ.భారతీదేవి సందర్శించారు. పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మూడవ సెమిస్టర్ పరీక్షకు 7,851 మంది, ఐదవ సెమిస్టర్ పరీక్షలకు 5,924మంది విద్యార్థులు హాజరైనట్లు యూనివర్శిటీ అధికారులు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఒంగోలు క్రైం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరంలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం పలు ప్రాంతాలలో కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ రంగరావు ఓ ప్రకటనలో తెలిపారు.

- ఉదయం 7 నుంచి 11 గంటల వరకు గాంధీ పార్కు, మాంటిస్సోరి స్కూలు, కొండయ్యబంకు, టెంపుల్ టవర్, సాయిబాబాటెంపుల్ వెనుక, కళానికేతన్, మంగమూరురోడ్డు సిగ్నల్ వరకు కరెటు సరఫరాలో అంతరాయం ఉంటుంది.
- ఉదయం 7.30 నుంచి 11 గంటల వరకు స్థానిక రామ్‌నగర్ 5 లైను నుంచి 13 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

సుస్థిర అభివృద్ధికి పాటుపడాలి

సంతనూతలపాడు, నవంబరు(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి దిశగా ముందుకు కొనసాగాలంటే ప్రణాళికబద్ధంగా పనులు జరగాలని ఎంపీడీవో సురేష్‌బాబు అన్నారు. గురువారం సంతనూతలపాడు మండలపరిషత్ కార్యాలయంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని తెలిపారు. అనంతరం పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ అరుణ పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

నాగులుప్పలపాడు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో తేళ్ల రవికుమార్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాల కనుగుణంగా నివాస గృహాలలోని తడి, పొడిచెత్తను చెత్త సంపద కేంద్రాలకు తరలించాలని తెలిపారు. ప్రతిరోజు వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. క్లాప్‌మిత్రలకు సకాలంలో జీతాలు చెల్లించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శిఖా సునీల్‌బాబు, ఏపీవో రవిబాబు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థినుల సత్తా



పతకాలను సాధించిన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఏఐ) ఆధ్వర్యంలో నటెనపల్లిలో జరిగిన పెన్కక్ సిలాట్ రాష్ట్రస్థాయి లీగ్ పోటీల్లో జిల్లా విద్యార్థినులు సత్తా చాటారు. నగరంలోని ఒంగోలు పబ్లిక్ స్కూలు, హైదరాబాద్ పబ్లిక్ స్కూలు విద్యార్థినులు ఈ పోటీల్లో పలు పతకాలు సాధించారు. మాన్సవి, తీక్షిక, అనిషా, దీప్షిక, రుచిత స్వర్ణపతకాలు, అలాగే హర్షిత, మహ్విష్ రజత పతకాలు పొందారు. జస్విత‌రెడ్డి, గుణశ్రీ, ధన్విశ్రీ కాంస్యపతకాలు సాధించారు. ఈ సందర్భంగా గురువారం పతకాలు సాధించిన విద్యార్థినులను ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రకేసరి యూనివర్శిటీ హెచ్‌వోడీ డాక్టర్ దేవీప్రసాద్, రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ దుర్గాప్రసాద్, భాష్యం స్కూలు ప్రిన్సిపాల్ ఎస్‌కే.షరీఫా, న్యాయవాది జేసీ.బాబు అభినందించారు. ఇలాంటి విజయాలు మరింత మంది బాలికలకు ప్రేరణగా నిలుస్తాయని కొనియాడారు. కాగా పెన్కక్ సిలాట్ అసోసియేషన్ కోచ్‌లు వి.మునిశేఖర్‌రెడ్డి, కె.ప్రేమ్‌కుమార్‌లను అభినందించారు.

26న క్విస్‌లో అంతర్జాతీయ సదస్సు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

ఒంగోలు విద్య, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 26వ తేదీన అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ విద్యాసంస్థల అధినేత నిడమానూరి సూర్యకల్యాణ్‌చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ గాయత్రి తెలిపారు. ఇంటర్నేషనల్ మల్టీకాన్ఫరెన్స్ ఆన్ ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ పేరుతో ఈ సదస్సు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సదస్సుకు సంబంధించిన బ్రోచర్లను గురువారం స్థానిక కళాశాలలో ఆవిష్కరించారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాల, యూనివర్శిటీ ఆఫ్ సర్టిచ్యువల్ హెల్త్ సిస్టమ్ డాల్టా ఫిలిప్పైన్స్ యూనివర్శిటీ, లాగ్యిగ్ సిటీ యూనివర్శిటీ ఫిలిప్పైన్స్ సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మింగ్, సొసైటల్ ప్రోగ్రెస్ టు ఇంటిగ్రేటెడ్ సైన్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అనే అంశంపై వివిధ దేశాల నుంచి రీసెర్చ్ పేపర్లు ఈ సదస్సులో ప్రజంటేషన్ చేయనున్నారు. ఆన్‌లైన్ ద్వారా అంతర్జాతీయ యూనివర్శిటీల ప్రముఖులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ వైవీ.హనుమంతరావు, డీపీఎస్ఆర్ డైరెక్టర్ బీవీ.సుబ్బారావు, డీన్‌లు, కన్వీనర్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

Cell:9490322055, 9059165775
VIJETHA COLLEGE OF EDUCATION
(Approved by N.C.T.E&Govt of AP, Affiliated to Andhra Kesari University)
Managed by : Sree Lakshmi Narasimha Education Society)
Regd. No.515 of 2007
Somarajupalli, Singarayakonda-523101, Prakasam Dist, A.P.
B.Ed ADMISSION NOTIFICATION FOR CATEGORY-A (SPOT) & Category-B (Management) Seats for the academic Year 2025-2026
Applications are invited from eligible candidates of Edcet-2025 qualified rank holders and Non EDCET candidates seeking admissions into two years B.Ed Courses for the academic year 2025-26 Applications can be obtained from the college office in person or by post at working hours.
Filled in applications along with the orginal certificates and Xerox Copies should submit in the college office on before last date Cat-B admissions:15-11-25, Cat-A admissions:17-11-25
Vacancy Position : Category- B (Management Quota) - 25
: Category-A (Spot) - 62, E.W.S - 10
Total Vacancies : 97
Secretary & Correspondent

G.V & A.D.S.L COLLEGE OF EDUCATION
(Recognised by N.C.T.E Affiliated to Andhra Kesari University)
37-1-158(77), Mahendra Nagar, ONGOLE - 523001, Mob: 9985766986
website: www.srigorantlaeds.org, Email: gvadsl_college@yahoo.com
B.Ed Admission Notification For Category - A (Spot) & Category - B (Management) and E.W.S Quota Seats for the Academic Year 2025-2026
Applications are invited from eligible candidates of EDCET- 2025 Qualified and Non EDCET Qualified seeking admissions into B.Ed course for the academic year 2025 - 2026
Applications can be obtained from the college office in person or by post at working hours.
Filled in applications can along with the original certificates and xerox copies should submit in the college office on or before 15-11-2025 at 5PM
Vacancy Position : Category "B" (Management) - 25
: Category "A" (SPOT) - 48
: E.W.S Quota - 10
SECRETARY & CORRESPONDENT

అభివృద్ధికి దూరంగా గ్రంథాలయాలు

- గ్రంథపాలకులు లేక పలుచోట్ల మూత
- సిబ్బంది కొరత.. నెరవేరని లక్ష్యం
- గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కథనం



కంభంలో ఎప్పుడూ తాళం వేసి ఉండే గ్రంథాలయం

కంభం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని పలు గ్రంథాలయాలు సమస్యలతో సతమతమవుతున్నాయి. గత వైసీపీ పాలనలో వాటి బాగోగులను పట్టించుకోలేదు. దాంతో అవి అవసానదశకు చేరుకున్నాయి. పలుచోట్ల గ్రంథపాలకులు లేక ఏళ్లుగా మూతపడి ఉన్నాయి. రెగ్యులర్ గ్రంథపాలకుడు లేకపోవడంతో పాఠకులు రాక వెలవెలబోతున్నాయి. ఆకవీడు గ్రంథపాలకుడు వెంకటేశ్వర్లు, కంభం గ్రంథా లయ ఇన్‌చార్జిగా నియమించడంతో ఆ యన ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి. దాంతో ఎప్పుడూ తాళం వేసి ఉంటోంది. తురిమెళ్లలో గ్రం థపాలకుడు లేకపోవడంతో దానిని మూ సివేశారు. తురిమెళ్ల మేజర్ పంచాయతీలో 500మందికిపైగా వివిధ కోర్సులు చేస్తున్న విద్యార్థులు, నిరుద్యోగులు ఉన్నారు. పత్రికల్లో సమాచారం అవసరమైన వారు కంభం రావాల్సిన పరిస్థితి నెలకొంది. అర్ధవీడులో రెగ్యులర్ గ్రంథపాకుడు లేక రాచర్ల గ్రంథపాలకుడిని ఇన్‌చార్జిగా నియమించడంతో ఆయన ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి. గిద్దలూరులో గ్రంథపాలకుడు కూడా లేకపోవడంతో కొమరోలు ఉద్యోగిని ఇన్‌చార్జిగా వేశారు. తర్లుపాడు గ్రంథాలయం అధికారి సుబ్బారెడ్డిని బేస్తవారపేట గ్రంథాలయం ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించారు. ఇలా నియోజకవర్గంలోని అన్ని గ్రంథాలయాలకు రెగ్యులర్ గ్రంథపాలకుడు లేక అవి ఎప్పుడు తెరుస్తారో, ఎప్పుడు మూస్తారో తెలియదు. ఏడాదికి ఒకసారి గ్రంథాలయ వారోత్సవాల పేరుతో హడావుడి చేసేకన్నా ప్రస్తుత ప్రభుత్వం పాలనేనైనా అన్ని గ్రంథాలయాలలో రెగ్యులర్ గ్రంథపాలకులను నియమించడంతోపాటు గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని పాఠకులు కోరుతున్నారు.

బత్తాయి, మామిడికి మొంథా దెబ్బ

- మంగు తెగుళ్లతో ఎదుగుదల లేని కాయలు
- మామిడి పూత స్థానంలో ఇగుర్లు
- ఆందోళనలో రైతులు


ఇగుర్లు వచ్చిన మామిడి చెట్లు


తెగులు సోకిన బత్తాయి కాయ

బేస్తవారపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : గత రెండు వారాల కిందట కురిసిన మొంథా తుఫాన్ రైతులకు తీవ్ర నష్టాలను చూపింది. పలు పంటల్లో తెగుళ్లు విజృంభించాయి. దీంతో పెట్టిన పెట్టుబడులు కూడా రావని రైతులు ఆందోళన చెందుతున్నారు. తుఫాన్‌కు ముందు నెలలో కూడా కొద్దిపాటి వర్షాలు పడటంతో బత్తాయి తోటలు కొద్దిపాటి కాపుతో ఉన్నప్పటికీ తుఫాన్ రావడం ఆపైన చలి తీవ్రత ఉధృతంగా ఉండడంతో బత్తాయి కాయలు చిన్న సైజులోనే మంగు తెగులు ఏర్పడింది. దీంతో కాయ ఎదుగుదల లేక అక్కడే క్షీణించిపోతోంది. ఎన్ని మందులు చల్లినా మంగు కాయ ఉపయోగంలోకి రాదని, కాకపోతే మిగిలిన కాయలకు ఆ వ్యాధి సోకకుండా రైతులు మందులను పిచికారీ చేస్తున్నారు. అంతేగాక నవంబరులో మామిడి చెట్లకు పూత రావాల్సి ఉండగా తుఫాన్ దెబ్బకు తెగుళ్లు వచ్చాయి. దీంతో రైతులు తుఫాన్ దెబ్బకు తీవ్రంగా నష్టపోయామని వాపోతున్నారు.


అశోక్‌రెడ్డిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీని బలోపేతం చేద్దాం

మార్కాపురం వన్‌టౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): గ్రామ, వార్డు స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేద్దామని బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి తంగిరాల అశోక్‌రెడ్డి అన్నారు. బీజేపీ మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ నూతన ఇన్‌చార్జిగా నియమితులైన అశోక్ రెడ్డిని కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు, ప్రజా అభివృద్ధి కోసం ప్రభుత్వంతో ముందుకు సాగుదామని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆంజనేయులు, సతీష్, కృష్ణారావు, లక్ష్మి పాల్గొన్నారు.

బహిరంగప్రదేశాల్లో మద్యపానాన్ని అరికట్టాలి

ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

పొదిలి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం, సెల్‌ఫోన్ దొంగతనాలను అరికట్టాలని ఎస్పీ హర్షవర్ధన్‌రాజు అన్నారు. గురువారం పొదిలి పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేస్తూ ప్రజలకు, చుట్టుపక్కల ఉన్న వారికి ఇబ్బందులు కలిగిస్తున్న వారిపై కఠినంగా ఉండాలని సూచించారు. మద్యం సేవించి గొడవలు సృష్టించే వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాంటి ప్రదేశాలను గుర్తించి ఆ ప్రదేశాలను వారితోనే పరిశుభ్రం చేయించాలన్నారు. మద్యంబాబుల వల్ల ప్రజల నుంచి ఫిర్యాదు వస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మందు తాగేవారిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, అదేవిధంగా కొత్తకొత్త హైవే రహదారులు ఏర్పాటు అవుతున్న క్రమంలో ప్రతి ఒక్కరు వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అవగాహన లేకుండా డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలబారినపడతారని ఎస్పీ అన్నారు. ప్రాణం చాలా విలువైనదని, మీ కుటుంబ సభ్యుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని ఎస్పీ సూచించారు. దొంగతనాలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కేసులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. సీఐ కార్యాలయం, పోలీస్ క్వార్టర్స్ తదితర ప్రదేశాలను ఎస్పీ పరిశీలించారు. ఆయన వెంట దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ, సీఐ రాజేష్‌కుమార్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ ఎం శ్రీనివాసరావు, ఎస్ఐ వేమన ఉన్నారు. అనంతరం ఆయన కొనకనమిట్ల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు.

వేతనాల విడుదలపై హర్షం

గిద్దలూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలను విడుదల చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు జీవో విడుదల చేయడం పట్ల మసీద్‌లలో పని చేస్తున్న ఇమామ్‌లు, మౌజన్‌లు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక బిలాల్ మసీద్ ఆవరణలో ముస్లిం మైనారిటీ అభివృద్ధి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇమామ్‌లు, మౌజన్‌లు సమావేశమయ్యారు. సంఘ అధ్యక్షుడు గుడిసె మహబూబ్‌బాషా మాట్లాడుతూ ఇమామ్‌లకు, మౌజన్‌లకు రూ.90కోట్ల వేతన బకాయిలను విడుదల చేస్తూ సీఎం చంద్రబాబు జీవో విడుదల చేశారని తెలిపారు. వేతన బకాయి విడుదలకు సహకరించిన మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎమ్‌డీ ఫరూఖ్, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కొత్తగా ఇమామ్‌లు, మౌజన్‌లను నియమించేందుకు దరఖాస్తులు చేసుకుని 8 ఏళ్లయిన క్రమంలో వారిని కూడా అధికారికంగా నియమించుకునేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పఠాన్ జఫ్రుల్లాఖాన్, హుస్సేన్‌ఖాన్, పీరాఖాన్ పాల్గొన్నారు.

కంభంలో చోరీ

బంగారు ఆభరణాలు, రూ.6వేల నగదు అపహరణ

కంభం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : కంభం మండలం కందులాపురం పంచాయతీ పరిధిలోని భాగ్యనగర్‌లో ఓ ఇంట్లో దొంగలుపడి ఒకటిన్నర తులం బంగారు నగలు, రూ.6వేలు నగదు చోరీ చేశారు. వివరాల్లోకి వెళితే.. ఆర్ లక్ష్మీరెడ్డి ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. బుధవారం సాయంత్రం భార్య సత్యవతితో కలిసి ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లారు. దొంగలు అదే రోజు రాత్రి తాళం పగులగొట్టి బీరువాలో దాచిన బంగారు నగలు, నగదును అపహరించినట్లు లక్ష్మీరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రైలు కిందపడి మహిళ ఆత్మహత్యాయత్నం

కంభం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : కుటుంబ కలహాల నేపథ్యంలో అర్ధవీడు మండలం కాకర్ల గ్రామానికి చెందిన ఓ మహిళ గురువారం సాయంత్రం కంభం రైల్వే స్టేషన్‌లో రైలు కింద పడి ఆత్మహత్య ప్రయత్నం చేసింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం కాకర్ల గ్రామానికి చెందిన పద్మకు మూడు నెలల కిందట వివాహం జరిగింది. అయితే కుటుంబంలో వచ్చిన కలహాల నేపథ్యంలో గురువారం సాయంత్రం కంభం రైల్వేస్టేషన్‌కి అప్పుడే వచ్చిన రైలు కింద పడి ఆత్మహత్యాయత్నం చేయగా తీవ్రగాయాలతో బయటపడింది. తీవ్రంగా గాయపడిన ఆమెను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు తరలించినట్లు వారు తెలిపారు.

పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యం

రాచర్ల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : పచ్చదనం, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీవో ఎస్.వెంకటరామిరెడ్డి అన్నారు. 2025-2026 సంవత్సరానికి సంబంధించి పచ్చదనం పరిశుభ్రత (ఎల్ఎస్‌డీజీఎస్ థీమ్-5) కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులు, సర్పంచ్‌లు తదితరులకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మొక్కలు నాటి వాటిని పెంచాలని, పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం అనివార్యమన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అధికారులు, పాలకులు సంయుక్తంగా అభివృద్ధే ధ్యేయంగా కార్యక్రమం నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఐ వెంకటేష్, ఎంఈవో గిరిధరశర్మ, సచివాలయ కార్యదర్శి, సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొన్నారు.

బీఎల్‌వోలకు అవగాహన

రాచర్ల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఓటరు లిస్టులో చేపట్టవలసిన మార్పులు, చేర్పులపై గురువారం తహసీల్దార్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులు బీఎల్‌వోలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 2025 ఓటర్ జాబితాను పరిశీలించి ఎలాంటి తప్పులు లేకుండా ప్రస్తుత ఓటర్ లిస్టులో చేపట్టాల్సిన మార్పులపై రాష్ట్ర ఎన్నికల సీఈవో నియోజకవర్గంలోని ఈఆర్‌వో, ఏఈఆర్‌వో, సూపర్‌వైజర్, బీఎల్‌వోలకు ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. ఓటరు జాబితా ప్రక్షాళనలో భాగంగా ఏపీ ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఇంటెన్సివ్ రివిజన్ 2025లో భాగంగా జరిగింది. కార్యక్రమంలో ఈడీటీ ఇబ్రహీం ఖలీల్, రీసర్వే డీటీ స్వాతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయండి

రాచర్ల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నేటి నుంచి ప్రారంభమయ్యే గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీడీవో ఎస్ వెంకటరామిరెడ్డి, ఎంఈవో గిరిధర్ శర్మ, డిప్యూటీ ఎంపీడీవో ఐ వెంకటేష్ కోరారు. ఈనెల 14 నుంచి జరిగే వారోత్సవాలకు సంబంధించి పోస్టర్లను గురువారం వారు ఎంపీడీవో కార్యాలయంలో ఆవిష్కరించారు. 14 నుంచి 20వ తేదీ వరకు కార్యక్రమాలు ఉన్నందున తగిన ఏర్పాట్లు చేసుకోవాలని గ్రంథ పాలకుడు శ్రీధర్‌రెడ్డికి సూచించారు. విద్యార్థులకు వ్యాసరచన, చదరంగం, చిత్రలేఖనం, పాటలు, నృత్యం, రంగవల్లికలు, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్, స్కిప్పింగ్ తదితర పోటీలను నిర్వహించి ప్రతిభ చూపిన వారికి ప్రోత్సహించాలన్నారు. 20వ తేదీ ముగింపు రోజున బహుమతులను అందజేయాలని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ స్వామి, జూనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్, గ్రంథాలయ ఇన్‌చార్జి పాండు పాల్గొన్నారు.

25న నెల్లూరులో బీజేపీ శిక్షణ

కంభం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు పట్టణంలో ఈనెల 25వ తేదీన బీజేపీ మండల అధ్యక్షులు పదాధికారుల శిక్షణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు శెగ్గం శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం ఆయన కంభం శ్రీనివాస కల్యాణమండపంలో బీజేపీ మండల అధ్యక్షులు బాదం కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాసులు మాట్లాడుతూ కంభం, అర్ధవీడు, బేస్తవారపేట మండలాల్లోని నాయకులందరూ ఈనెల 25న జరిగే శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. అనంతరం ఆయనను కంభం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా మాజీ కోశాధికారి బాదం మనోహర్ రావు, మంచాల బ్రహ్మేశ్వర ప్రసాద్, సాయిరెడ్డి, గురవయ్య, గుండెపూడి శ్రీనివాస శర్మ, మురారి, బాదం కల్యాణ్ పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలి

మార్కాపురం రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మహిళల ఆర్థికాభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలని డీఆర్‌డీఏ వెలుగు పీడీ నారాయణ కోరారు. స్థానిక సూర్య కన్వెన్షన్ హాలులో గురువారం జేఎంఎల్‌బీసీ (జాయింట్ మండల లెవల్ బ్యాంకర్ కమిటీ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ జిల్లాలో 20వేల స్వయం సహాయక సంఘాలకు రూ.1600కోట్ల రుణాలు మంజూరు చేయడమే లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. ఆయా యూనిటర్లకు బ్యాంకులు రుణాలు అందజేయాలన్నారు. ప్రభుత్వం నుంచి రాయితీ త్వరగా లబ్ధిదారుల ఖాతాలకు జమ అవుతుందని తెలిపారు. బ్యాంకు మేనేజర్ రమేష్ మాట్లాడుతూ ఎస్‌హెచ్‌జీ మహిళలకు ప్రభుత్వం నిర్దేశించిన రుణ లక్ష్యాలను బ్యాంకర్లు పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ బాలక్‌రామ్, ఏపీజీబీ రీజనల్ మేనేజర్ వెంకటేశ్వర్లు, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ ఎన్ హరి, రూడ్‌సెట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, బ్యాంకు లింకేజీ డీపీఎం అంబేడ్కర్, వెలుగు ఏపీఎం పిచ్చయ్య, సీసీలు, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

పార్టీ కమిటీలను పూర్తి చేయాలి

గిద్దలూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పోలింగ్ కేంద్రం స్థాయిలో, మండల స్థాయిలో పార్టీ కమిటీలను వెంటనే పూర్తి చేసి త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని బీజేపీ జిల్లాశాఖ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసులు పార్టీ శ్రేణులను కోరారు. గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాల ముఖ్య నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. పార్టీ బలంగా ఉన్న చోట పోటీకి సిద్ధంగా ఉండాలని, ఈలోగా బూత్ స్థాయిలో కమిటీలను, మండల స్థాయిలో కమిటీలను పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు రాజేష్‌వర్మ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నారాయణ, మండలశాఖ అధ్యక్షుడు ఉదయ్‌శంకర్, బీజేపీ నాయకులు రామాంజనేయులు, రమేష్‌రెడ్డి, సుబ్బరాయుడు, పుల్లయ్య పాల్గొన్నారు.


బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులును సన్మానిస్తున్న నాయకులు

స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి

- నూతన అధ్యక్షుల ప్రమాణస్వీకార సభలో టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు
- పార్టీ కోసం కష్టపడే వారికి గుర్తింపు


టీడీపీ నూతన మండల అధ్యక్షులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎరిక్షన్‌బాబు

ఎర్రగొండపాలెం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని ఐదు మండలాల టీడీపీ అధ్యక్షులు స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. రాష్ట్ర టీడీపీ ఆదేశాల మేరకు ఐదు మండలాల టీడీపీ కొత్త అధ్యక్షులతో గురువారం టీడీపీ కార్యాలయంలో టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు ప్రమాణస్వీకారం చే యించారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను క్రమశిక్షణతో పని చేసి, పార్టీ కార్యకర్తలను కలుపుకొని నీతి నిజాయతీగా పార్టీ కోసం పని చేస్తామని అన్నారు. ఎర్రగొండపాలెం టీడీపీ మండల అధ్యక్షులుగా చిట్యాల వెంగళరెడ్డి, పుల్లలచెరువు మండల అధ్యక్షుడిగా పోట్ల గోవింద్, త్రిపురాంతకం మండల అధ్యక్షుడిగా మేకల వళరాజు, దోర్నాల అధ్యక్షులుగా షేక్ మాబు, టీడీపీ పెద్దారవీడు మండల అధ్యక్షుడిగా మెట్టు శ్రీనివాసరెడ్డి సభా వేదికపై ప్రమాణస్వీకారం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయడంకా మోగిస్తామని అన్నారు. పార్టీ కోసం కష్టపడితే పదవులు ఎప్పుడైనా వరిస్తాయని అందుకు ఉదహరణ తామేనన్నారు. పార్టీ కోసం కష్టపడివారికి న్యాయం చేస్తానని టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు అన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో వైసీపీ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. టీడీపీ అధికారం చేపట్టిన 17 నెలలకే అనేక అభివృద్ధి పనులు కోట్ల రూపాయలతో చేశామని, సంక్షేమ పథకాలు పేదలకు టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో టీడీపీకి ప్రజల మద్దతు బలంగా ఉందని స్థానిక సంస్థల ఎన్నికల్లో మనం వినియోగించుకోవాలని అన్నారు. ప్రమాణ స్వీకార సభకు తెలుగు యువత నాయకులు వేగినాటి శ్రీను అధ్యక్షత వహించారు. ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, ఐదుమండలాల టీడీపీ మాజీ అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జిలు, మండల పార్టీ కార్యదర్శులు, గ్రామ సర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. సభకు ముందుగా ప్రధాన సెంటరులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సోలార్ సిస్టమ్ ఆఫీస్ ప్రారంభం

ఎర్రగొండపాలెంలో ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకం అమలుకు సోలార్ సిస్టమ్ ఆఫీస్‌ను గురువారం టీడీపీ ఇన్‌చార్జి రిక్షన్‌బాబు ప్రారంభించారు. నివాస గృహాలకు పీఎం సూర్యఘర్ యోజన పథకంతో సోలార్ ప్యానల్ సిస్టమ్ నివాస గృహాలపై ఏర్పాటు చేసుకుంటే 25 నుంచి 30 సంవత్సరాల వరకు రిపేర్లు రావని, విద్యుత్ సరఫరాలో ఆదా అవుతుందని, విద్యుత్ బిల్లు ఆదా అవుతుందని అన్నారు. రూఫ్‌టాప్‌కు అయ్యే ఖర్చులో రూ.2,22,222కు ప్రభుత్వ సబ్సిడీ 78 వేలు, మార్జిన్‌మనీ రూ.22,222, సోలార్ ప్యానెల్ రూఫ్‌టాప్‌కు మొత్తంగా ఖర్చు రూ.1,44,222 అవుతుందని తెలిపారు. సోలార్ ప్యానెల్ సిస్టమ్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, టీడీపీ నాయకులు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పీఎం సూర్యఘర్ యోజన పథకం పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఎన్ఎస్ విద్యా సంస్థల చైర్మన్ సుబ్రహ్మణ్యం కన్నుమూత


సుబ్రహ్మణ్యం

మార్కాపురం వన్‌టౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మార్కాపురం పట్టణానికి చెందిన ప్రముఖులు ఎన్ఎస్ విద్యాసంస్థల వ్యవస్థాపక అధినేత వ్యాపారవేత్త నాదేళ్ల సుబ్రహ్మణ్యం 75 అనారోగ్యంతో గురువారం ఉదయం కన్నుమూశారు. దీంతో పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నాదేళ్ల సుబ్రహ్మణ్యం కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సికింద్రాబాద్‌లోని యాశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతిచెందారు. మార్కాపురంలో కిరోసిన్ డీలర్ కమ్ ఇండియన్ ఆయిల్ డీలర్‌గా స్వయంకృషితో ఎదిగి వ్యాపారవేత్తగా, విద్యావేత్తగా ఉన్నత స్థాయికి చేరకున్న ఈయన వెనుకబడిన పశ్చిమ ప్రాంతంలో విద్యారంగ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఎన్ఎస్ అగ్రికల్చర్, హార్టికల్చర్, లా, ఫార్మసీ కళాశాలలను స్థాపించారు. ఎంతో మంది విద్యార్థులకు విద్యను అందించడంతో పాటు ఎంతో మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించారు. ఎన్ఎస్ చారిటబుల్‌ను స్థాపించి బోర్లు ఏర్పాటు చేసి పట్టణంలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాను చేశారు. పట్టణాలు, గ్రామాలు నల్లమల్ల చెంచు గూడేలైన తుమ్మలబైలు, చింతల, పాలుట్ల, భైలూటి తదితర ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి మందులు అందించేవారు. ఎంతోమంది పేద విద్యార్థులకు చదువు నిమిత్తం ప్రతి నెలా నగదును పంపే ప్రక్రియ నేటికీ కొనసాగుతోంది. గుప్తదానాలు. విద్య సామాజిక సేవతో పాటు ఆధ్యాత్మిక విషయాలలో ఎన్ఎస్ ముందుండేవారు. బాపూజీ కాలనీలో సొంత నిధులతో రామాలయాన్ని నిర్మించారు. ఎన్ఎస్ నగర్‌లోని పుట్టపర్తి సత్యసాయి బాబా, బ్రమ్మకుమారీల నిలయానికి ఉచితంగా స్థలాలను ఇచ్చారు. సుబ్రహ్మణ్యంకు భార్య నాగవేణి, ఏకైక కుమారుడు చంద్రమౌళి, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

నేడు మార్కాపురానికి పార్థివదేహం

అనారోగ్యంతో సికంద్రాబాద్‌లోని మరణించిన సుబ్రహ్మణ్యం పార్థివదేహాన్ని శుక్రవారం మార్కాపురంలోని ఆయన నివాసానికి రానున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

తెగుళ్ల నివారణకు జాగ్రత్తలు తీసుకోండి

రాచర్ల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : బత్తాయి, మిరప పంటల సాగులో తెగులు నివారణకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యాన శాఖ అధికారి డీ సాయిశ్వేత అన్నారు. మండలంలోని ఆకవీడు, జేపీ చెరువు గ్రామంలో సాగులో ఉన్న బత్తాయి, మిరప తోటలను గురువారం ఆమె పరిశీలించారు. మిరప పంటను లద్దె పురుగు ఆశిస్తుందని దాని నివారణకు క్లోరంట్రానిలిపోల్, లంబడా అనే మందు 80లేదా 100ఎం.ఎల్ లీటర్ నీటిలో పిచికారీ చేస్తే నివారణ అవుతుందన్నారు. బత్తాయిలో మంగు ఉధృతి ఎక్కువగా ఉందని, ఇది నల్లి వలన వ్యాప్తి చెందుతుందని దీని నివారణకు డికోఫాల్ 2 ఎం.ఎల్ లీటర్ నీటికి కలిపి కాయ గోలికాయ దశలో ఒకసారి 20రోజుల తర్వాత రెండోసారి పిచికారీ చేసుకోవాలన్నారు. రైతులు, అధికారుల సలహాలతో పంటల సాగులో మెలకువలు పాటించాలని తెలిపారు.

రూ.10వేల ఆర్థిక సాయం అందజేత

గిద్దలూరు టౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తమీమ్ అనే వ్యక్తికి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందించారు. గురువారం టీడీపీ కార్యాలయంలో అర్ధవీడు గ్రామానికి చెందిన షేక్ తమీమ్‌కు రూ.10వేలు అందించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని బసవతారక క్యాన్సర్ ఆసుపత్రికి సిఫార్సు చేశారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

కొమరోలు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని కస్తూర్బా గాంధీ విద్యాలయ ప్రిన్సిపాల్ మందరోజ్ సులోచన అన్నారు. మండలంలోని రాజుపాలెం కసూర్బా గాంధీ విద్యాలయంలో గురువారం ప్రపంచ బాలికల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రోజ్ సులోచన మాట్లాడుతూ సమాజంలో మహిళలు పురుషులకు ఏమాత్రం తీసిపోరని, అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు

మార్కాపురం రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల అభివృద్ధి పనులకు పంచాయతీ సెక్రటరీలు ప్రణాళికలు చేయాలని ఎంపీడీవో బాలచెన్నయ్య అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం యాన్యువల్ యాక్షన్ ప్లాన్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో, ఈవోఆర్డీ స్వర్ణలత, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

PRAVEEN COLLEGE OF EDUCATION
Recognised by N.C.T.E and Affiliated to Andhrakesari University, Ongole.
Bestavaripeta-523334. Prakasam Dist, Andrapradesh.

Admission Notification for B.Ed "A" & "B" Category Seats Applications are invited from Eligible Candidates for Management Quota (Cat-B) and Cat-A/ left over seats (Spot Admissions) for the Academic Year 2025-26.

Category A Seats 75	Total Vacancies
Category B Seats 25	100 + 10 (E.W.S)

Apply along with relevant certificates copies should submit in the college office on any working day by online in college website/post/mail on or before **15-11-2025** for selection of Candidates.
Note: Preference will be given to the A.P. State Candidates and left over seats will be allotted to the other State Candidates.
Cell: 9542309876 Secretary & Correspondent



దర్శి విద్యార్థిని ప్రతిభ



వేమా అలేఖ్య

దర్శి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : దర్శి నియోజకవర్గంలోని బోదనంపాడు గ్రామానికి చెందిన వేమా అలేఖ్య ఎండీ జనరల్ మెడిసిన్ పరీక్ష ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రథమ ర్యాంక్ సాధించింది. ఇటీవల పరీక్ష ఫలితాలు విడుదల కాగా, గురువారం విడుదలైన మెరిట్ జాబితాలో ఆమె తెలంగాణ రాష్ట్ర ఫస్ట్ ర్యాంక్ సాధించినట్లు కాలేబూ నారాయణరావు యూనివర్సిటీ ప్రతినిధులు ప్రకటించారు. అలేఖ్య గుంటూరు మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చదివి కళాశాల డిస్టెన్షన్ సాధించింది. ప్రస్తుతం ఎండీ జనరల్ మెడిసిన్ కోర్సును హైదరాబాద్ గాంధీ మెడికల్ కాలేజీలో చేస్తుంది. ఆమె తండ్రి వేమా సుబ్బారావు 1999 అసెంబ్లీ ఎన్నికల్లో దర్శి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. అనంతరం ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటూ వ్యాపారం చేసుకుంటున్నారు. మెడిసిన్‌లో ప్రథమ ర్యాంక్ సాధించిన అలేఖ్యను కుటుంబ సభ్యులు, సన్నిహితులు అభినందించారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

కురిచేడు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): స్థానిక గ్రంథాలయంలో శుక్రవారం నుంచి వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథపాలకురాలు ఎల్.సుమతి తెలిపారు. వారోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవోలు వస్రాం నాయక్, సుబ్బారావు ఆవిష్కరించారు. ఈసందర్భంగా సుమతి మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 20 వరకు వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు.

వృద్ధులకు అన్నదానం

దర్శి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మాజీ ఎంపీపీ పూసల సంజీవయ్య సతీమణి తిరుపతమ్మ వర్ధంతి సందర్భంగా స్థానిక వెంకటరమణ ఆశ్రమంలో గురువారం వృద్ధులకు అన్నదానం చేశారు. పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుటుంబసభ్యులు పూసల చిన్నయ్య, పవన్, కొండలు, అంజమ్మ, వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కలశ ప్రతిష్ఠ

ముండ్లమూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పసుపుగల్లు గ్రామంలో వేంచేసి ఉన్న షిరిడి సాయిబాబా మందిరంలో కలశ స్థాపన గురువారం వైభవంగా జరిగింది. ఉదయం శాంతి హోమం, కాగడ హారతి, సుప్రభాతం, అభిషేకాలు, సాయి సత్యవ్రతాలు నిర్వహించారు. అనంతరం కలశ స్థాపన నిర్వహించారు. కార్యక్రమంలో పరిసర గ్రామాలనుంచి భక్తులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

సీఎస్‌పురం(పామూరు), నవంబరు 13(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సయ్యద్ హనీఫ్ అన్నారు. సీఎస్‌పురం మండలం నల్లమడుగుల గ్రామంలో గురువారం సీపీఎం కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలోని కాలనీల్లో వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమావేశంలో ఊసా వెంకటేశ్వర్లు, ఏసుదాసు, అజీజ్ బాషా, నారయ్య పాల్గొన్నారు.

17న ఆత్మగౌరవ ప్రదర్శన

సీఎస్‌పురం(పామూరు), నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణమాదిగ పిలుపుమేరకు ఈనెల 17న ఢిల్లీలో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆసంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జేపీ రాజు పిలుపునిచ్చారు. గురువారం సీఎస్‌పురం మండలంలోని అరివేముల, ముండ్లపాడు, పెద్ద చెర్లోపల్లి, కొండబోయినపల్లి, డీజీపేట, రెడ్డిగారి కొత్తపల్లి, నల్లమడుగుల పలుగ్రామాల్లో విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మేక చిన్న ప్రసాద్, గంధం దేవదానం, చల్లగాలి మార్కు, మేక యాకోబు, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు చర్యలు

» కలెక్టర్ రాజాబాబు



దిరిశవంచ హైస్కూల్‌లో విద్యార్థులు తాగుతున్న నీటిని పరిక్షించి వివరిస్తున్న కలెక్టర్



కమ్మవారిపల్లిలో ఫ్లోరైడ్ బాధితుడని పరామర్శిస్తున్న కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ప్రజల తాగునీటి అవసరాలకు అనుగుణంగా మంచినీటిని సరఫరా చేయించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. కనిగిరి మండల పరిధిలోని ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామమైన కమ్మవారిపల్లిలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డితో కలిసి పర్యటించారు. గ్రామంలో ఫ్లోరైడ్ శాతం అధికంగా ఉండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఫ్లోరైడ్‌తో అనారోగ్యం పాలైన వారితో కలెక్టర్ మాట్లాడారు. ఆర్వో ప్లాంట్ ద్వారా వచ్చే నీటిని తాగుతున్నట్లు వారు వివరించారు. అయితే, అన్నం వండుకోవటానికి బోరునీటిని వినియోగిస్తున్నట్లు చెప్పారు. దీంతో కలెక్టర్ స్పందిస్తూ పూర్తిస్థాయిలో తాగునీటి అవసరానికి అనుగుణంగా కావాల్సిన మంచినీటి సరఫరా చేయిస్తామన్నారు. ఆదిశంగా తక్షణమే చర్యలు చేపట్టి శుక్రవారం నుంచి నీటి ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. రామతీర్థం నుంచి కూడా నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ 2012లో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రధాన రోడ్డుకు దగ్గరగా వీరందరికి నివేశ స్థలాలు ఇచ్చి ఇళ్ళు నిర్మించి ఇస్తానని చెప్పినా ఎవరూ ముందుకు రాలేదని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ పుష్కరకాలంలో మరో తరం ఫ్లోరైడ్ పీడితులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లోరైడ్ తీవ్రతపై నివేదిక ఇవ్వాలని డీఎంహెచ్వో వెంకటేశ్వర్లును కలెక్టర్ ఆదేశించటంతో పాటు గ్రామంలో మెరుగైన పారిశుధ్య చర్యలు తీసుకోవాలన్నారు.

దిరిశవంచ హైస్కూల్‌ను సందర్శించిన కలెక్టర్

కమ్మవారిపల్లి గ్రామానికి వెళ్ళే మార్గమధ్యంలో ఉన్న దిరిశవంచ హైస్కూల్‌ను కలెక్టర్ రాజాబాబు సందర్శించారు. హైస్కూల్ ప్రాంగణంలోని బోరునీటిని పరిశీలించారు. అవి మంచినీరు కాదని, ఇలాంటి నీటిని విద్యార్థులకు ఇస్తున్నారా అంటూ హెచ్ఎంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాంగణంలో ఉన్న బోరు నీటితో ప్లేట్లు శుభ్రం చేసుకోవటానికి మాత్రమే వినియోగించేలా విద్యార్థులకు అవగాహన కల్పించటంతో పాటు కుళాయిల వద్ద ఇది తాగునీరు కాదు అని బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు సేవిస్తున్న నీటిని మిషన్ ద్వారా పరిక్షించి వాటి ప్రమాదకర పరిస్థితిని తరగతిలోనే ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి ఇంటి నుంచి మంచినీటి బాటిళ్ళను తెచ్చుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డీపీవో వెంకటేశ్వరరావు, డీఈవో కిరణ్ కుమార్, ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విశ్వనాధరెడ్డి, ప్రజాప్రతనిధులు పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి ప్రాణం

» ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి



ప్రమాణస్వీకారం చేస్తున్న పామూరు టీడీపీ నాయకులు

కనిగిరి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి ప్రాణమని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఇటీవల పార్టీలో వివిధ హోదాల్లో పదవులు పొందిన నాయకులతో గురువారం స్థానిక అమరావతి ప్రాంగణంలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసేవారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. ఇటీవల పదవులు పొందిన వారు గ్రామస్థాయి నుంచి ప్రజల మన్ననలను పొందాలన్నారు. పార్టీ పటిష్ఠత కోసం నూతనంగా నియమించిన మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. పార్టీ నిబంధలు, సిద్ధాంతాలకు అనుగుణంగా నడుచుకునే వారికి ఉన్నతస్థాయి పదవులకు అవకాశం కల్పిస్తానన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, బాలు ఓబులరెడ్డి, ఆరు మండలాల టీడీపీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నియోజకవర్గం లోని హెచ్‌ఎంపాడు మండలపార్టీ అధ్యక్షుడిగా సానికొమ్ము తిరుపతిరెడ్డి (ఎస్టీఆర్)ను ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి రెండవసారి నియమించారు.

మండలంలోని చినఅలవల పాడు పంచాయతీ పరిధిలో నూతనంగా పదవులు పొందిన వారిని సింగిల్‌విండో ఛైర్మన్ కమతం వెంకటేశ్వర్లు ఘనంగా సత్కరించారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయానికి అహర్నిశలు కృషి చేస్తూ పదవులు ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రకు మంచి పేరు తెచ్చేలా పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

» ఎస్పీ హర్షవర్ధన్‌రాజు



ముండ్లమూరు పోలీసుస్టేషన్‌ను సందర్శించి సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

దొనకొండ, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్పీ హర్షవర్ధన్‌రాజు హెచ్చరించారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. బ్రిటీష్ కాలంనాటి పాత పోలీస్‌స్టేషన్ భవనం, ప్రస్తుత భవనాన్ని పరిశీలించారు. అనంతరం ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది ప్రజలకు జవాబు దారీతనంగా వ్యవహరించాలన్నారు. ఇందుకోసం ప్రజలను పూర్తిస్థాయిలో సంతృప్తి పర్చుతున్నారా అనే అంశాలను పరిశీలించేందుకు పోలీస్‌స్టేషన్లను తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించటంవల్ల ప్రజలకు శాంతి భద్రతల పట్ల నమ్మకం పోతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపటం, చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వటం ప్రమాదకరమన్నారు. ఎన్నిగ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు, వాటి పనితీరు ఎలా ఉందనే విషయాన్ని ఎస్ఐ త్యాగరాజును ప్రశ్నించగా దాదాపు 80 వరకు ఏర్పాటుచేసినట్లు చెప్పారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కనాటారు. మొక్కలను సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో దర్శి డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ, త్రిపురాంతకం, పొదిలి సీఐలు జి.అస్సాన్, రాజేష్‌కుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ టి.త్యాగరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

ముండ్లమూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ హర్షవర్ధన్‌రాజు అన్నారు. గురువారం స్థానిక పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. పెండింగ్ కేసుల రికార్డులను పరిశీలించారు. స్టేషన్‌లో నమోదవుతున్న కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో దర్శి డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ, సీఐ వై.రామారావు, ఎస్ఐ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల విషయంలో రాజీలేదు

కురిచేడు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): శాంతి భద్రతల విషయంలో రాజీలేదని ఎస్పీ హర్షవర్ధన్ రాజు అన్నారు. కురిచేడు పోలీస్ స్టేషన్‌ను గురువారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. స్టేషన్‌లోని ప్రతి గదిని పరిశీలించారు. రికార్డు గది, ఎస్ఐ గదులను పరిశీలించారు. మండలంలో పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని ఎస్ఐ శివకు సూచించారు. ఆయన వెంట డీఎస్పీ లక్ష్మీనారాయణ, సీఐ అనస్ ఉన్నారు.

తాళ్లూరు: తాళ్లూరు పోలీస్‌స్టేషన్‌ను గురువారం ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పరిశీలించారు. ఈసందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణ, స్టేషన్‌లోని గదులను, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో దర్శి డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ, సీఐరామారావు, ఎస్ఐ మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ గ్రంథపాలకులే దిక్కు



శిథిలావస్థలో పామూరు గ్రంథాలయం

పామూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాల మనుగడ కష్టతరంగా మారింది. శుక్రవారం నుంచి ఈనెల 20వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతున్నాయి. ఏటేటా వారోత్సవాలు జరుగుతున్నా, వసతులు మాత్రం సమకూరడంలేదు. పామూరులో గత 50 సంవత్సరాల నుంచి అద్దె భవనంలో గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్నారు. ఇది శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు కూలుతుందోనని పాఠకులు రావడానికి జంకుతున్నారు. దీనికితోడు సిబ్బంది కొరత వేధిస్తోంది. వెలిగండ్ల గ్రంథపాలకుడు ఆళ్ల భాస్కరరావు పామూరు గ్రంథాలయానికి సోమ, గురువారాలు, సీఎస్‌పురం గ్రంథాలయానికి మంగళ, శనివారాలు ఇన్‌చార్జ్‌గా పనిచేస్తూ గ్రంథాలయాన్ని తెరుస్తున్నారు. పామూరు గ్రంథాలయానికి స్వాతంత్ర్య సమరయోధునికి చెందిన మూడు సెంట్ల స్థలం కేటాయిస్తూ పంచాయతీ తీర్మానంచేసి స్వాధీనపరిచిన నిధులు కొరత వేధిస్తున్నది. సీఎస్‌పురంలో గ్రామ పంచాయతీ అద్దె చెల్లిస్తున్న తలుపులుతీసే నాథుడే లేడు. గత వైసీపీ పాలకులు గ్రంథాలయాలను పూర్తిగా విస్మరించారు. ప్రతి గ్రామ పంచాయతీకి డిజిటల్ గ్రంథాలయాలు మంజూరు చేస్తున్నట్టు ప్రకటనలు చేశారు. ఆచరణలో మాత్రం అమలుకాలేదు. ప్రస్తుత ప్రజాప్రభుత్వం గ్రంథాలయాలకు పూర్వవైభవం తీసుకురావాలని పాఠకులు కోరుతున్నారు.

పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలి



తాళ్లూరులో మాట్లాడుతున్న జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి

పామూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పరిశుభ్రమైన పచ్చని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలని ఎంపీడీవో ఎల్.బ్రహ్మయ్య అన్నారు. గురువారం నుంచి మూడు రోజుల పాటు స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు సర్పంచ్‌లకు శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతిరోజు సేకరించిన చెత్తను సంపద కేంద్రాలకు తరలించి ఆదాయం సృష్టించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుందరరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో స్థానిక ప్రజాప్రతినిధులు కీలకపాత్ర వహించాలని ఎంపీడీవో జీవీ కృష్ణారావు అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బందికి జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో మండలపరిషత్ పరిపాలనాధికారి ఓరుగంటి ప్రభాకరశర్మ, సీనియర్ సహాయకుడు రహమత్, తదితరులు పాల్గొన్నారు.

ముండ్లమూరు: పంచాయతీ కార్యదర్శులు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేవిధంగా పని చేయాలని ఎంపీడీవో ఎం.శ్రీదేవి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి పంచాయతీలో వీధులన్నీ పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఆర్.జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరు: సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశం హాల్‌లో ప్రారంభమైన శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామాల్లో చెత్తసంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఎంపీడీవో పి.అజిత మాట్లాడుతూ మండలంలో 15 చెత్తసంపద తయారీ కేంద్రాలున్నా ఏ ఒక్కటి వినియోగంలో లేదన్నారు. మండలంలో మూడు చెత్తసంపద తయారీ కేంద్రాలను నెలాఖరులోపు వినియోగంలోకి తీసురావాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నాగమల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

పామూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని కందుకూరు జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న శేఖర్ (22) అనే అయ్యప్ప భక్తుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పామూరు నుంచి బొట్లగూడూరు వైపు వెళుతున్న కారు ఇనిమెర్ల ఎస్సీ కాలనీవద్ద అదుపుతప్పి బొట్లగూడూరు నుంచి పామూరుకు ప్రయాణికులతో వస్తున్న ఆటోను ఢీకొట్టింది. ఈప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న పామూరులోని ఆకులవీధికి చెందిన దుర్గం చంద్రశేఖర్ అనే యువకుడు అక్కడికక్కడే మృతిచెందగా, ఐదుగురికి గాయాలయ్యాయి. 108 వాహనం సిబ్బంది క్షతగాత్రులను పామూరు, వరికుంటపాడు వైద్యశాలలకు తరలించారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రయాణికుడు పవన్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో గంధ మహోత్సవం

పామూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పామూరు మేజర్ పంచాయతి పరిధిలోని డీవీపాలెంలో వెలసిఉన్న శ్రీహజరత్ మహబూబ్‌సుభాని దర్గా గంధమహోత్సవ వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా దర్గాను విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

13 ఆటోలు సీజ్

పామూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పామూరులో సీఐ ఎం.శ్రీనివాసరావు గురువారం సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భంగా పత్రాలు సరిగా లేని 13 ఆటోలను సీజ్ చేశారు. మరికొన్ని ఆటోలకు జరిమానా విధించినట్టు సీఐ తెలిపారు.

ఖోఖో క్రీడాకారిణులకు సత్కారం



కప్‌తో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి, క్రీడాకారిణులు

కనిగిరి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఖోఖోలో కనిగిరి ప్రాంతానికి చెందిన విద్యార్థినులు ప్రపంచస్థాయి గుర్తింపు పొందేలా ఆడాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. 69వ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ప్రకాశం జిల్లా విజేతగా నిలిచింది. ఈజట్టులో పాల్గొన్న ఎమ్మెస్సార్ విద్యార్థినులు గురువారం ఎమ్మెల్యే ఉగ్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 8నుంచి 10వతేది వరకు విజయనగరం విజ్జీ స్టేడియంలో జరిగిన 69వ రాష్ట్రస్థాయి ఖోఖో అండర్ - 19 విభాగంలో ఉమ్మడి ప్రకాశంజిల్లా బాలికల జట్టు విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశంజిల్లా ఖోఖో సంఘం చీఫ్ ప్యాట్రన్ డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఖోఖో క్రీడాకారిణులను ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో కోచ్ పీడీ కాశివిశ్వనాథరెడ్డి, ఎమ్మెస్సార్ కాలేజి ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, నాయకుడు గంగవరపు నాగిరెడ్డి పాల్గొన్నారు.

PRAVEEN COLLEGE OF EDUCATION
Recognised by N.C.T.E and Affiliated to Andhrakesari University, Ongole.
Bestavaripeta-523334. Prakasam Dist, Andrapradesh.

Admission Notification for B.Ed "A" & "B" Category Seats Applications are invited from Eligible Candidates for Management Quota (Cat-B) and Cat-A/ left over seats (Spot Admissions) for the Academic Year 2025-26.

Category A Seats 75	Total Vacancies
Category B Seats 25	100 + 10 (E.W.S)

Apply along with relevant certificates copies should submit in the college office on any working day by online in college website/post/mail on or before **15-11-2025** for selection of Candidates.
Note: Preference will be given to the A.P. State Candidates and left over seats will be allotted to the other State Candidates.
Cell: 9542309876 Secretary & Correspondent

టీడీపీ పటిష్టతకు కృషిచేయాలి

» పదవులను బాధ్యతగా భావించాలి

» నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



డాక్టర్ లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులను గజమాలతో సత్కరిస్తున్న టీడీపీ తీర్థం పుచ్చుకున్న తాళ్లూరు వైస్‌ఎంపీపీ వెంకటేశ్వరరెడ్డి, రమాదేవి దంపతులు

దర్శి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): టీడీపీ పదవులు పొందిన నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా భావించి పార్టీ మరింత పటిష్ఠతకు కృషి చేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సూచించారు. స్థానిక పీటీఎస్ కల్యాణ మండపంలో గురువారం మండల, గ్రామ, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీలకు నియమితులైన నాయకులతో ఆమె ప్రమాణం చేయించారు. ఈసందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి చైతన్యవంతులను చేయాలన్నారు. నిబద్ధతతో పనిచేస్తే ప్రజలు తప్పక గుర్తించి అండగా నిలుస్తారని చెప్పారు. ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందేవిధంగా కృషి చేయాలని ఆమె కోరారు. వైసీపీ ఉనికి కోసం చేస్తున్న ఉద్యమాలను తిప్పికొట్టాలని సూచించారు. వైసీపీ కుట్రలను ప్రజలకు వివరించి చైతన్యవంతులను చేయాలన్నారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, టీడీపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ లలిత్‌సాగర్, ఏఎంసీ ఛైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, తాళ్లూరు ఎంపీపీ శ్రీనివాసరావు, దర్శి, కురిచేడు, దొనకొండ, తాళ్లూరు, ముండ్లమూరు మండలాల అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, పి.నెమలయ్య, మోడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అంజనేయులు, మేడగం వెంకటేశ్వరరెడ్డి, కూరపాటి శ్రీనివాసరావు, దర్శి పట్టణ అధ్యక్షుడు పుల్లచెరువు చిన్నా, తెలుగు మహిళ నాయకురాలు ఎం.శోభారాణి, టీడీపీ క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి టీడీపీలోకి వలసలు

దర్శి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ప్రజాప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరటం ఆనందదాయకమని నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. స్థానిక పీటీఎస్ కల్యాణ మండపంలో గురువారం తాళ్లూరు వైస్ ఎంపీపీ ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డి, ఆయన సతీమణి మాజీ వైస్‌ఎంపీపీ రమాదేవి, పలువురు ముఖ్య నాయకులు టీడీపీలో చేరారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తాళ్లూరు మండలానికి చెందిన ముఖ్యనాయకులు టీడీపీలో చేరటం సంతోషంగా ఉందన్నారు. పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఇచ్చి గౌరవిస్తామన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులకు కూడా సముచిత గుర్తింపు ఇచ్చి గౌరవిస్తామన్నారు. అందరూ సంయుక్తంగా కలిసి పార్టీ అభ్యున్నతికి కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాపారావు, టీడీపీ నియోజకవర్గ నియకుడు డాక్టర్ లలిత్‌సాగర్, ఏఎంసీ ఛైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, తాళ్లూరు ఎంపీపీ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, మానం రమేష్, రాచకొండ వెంకటరావు, మోడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో విలువలేదు!

తాళ్లూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి) : పార్టీ కోసం కష్టపడి పని చేసినా వైసీపీలో విలువలేదని వైస్ ఎంపీపీ యిడమకంటి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. దీంతో వైసీపీని వీడి టీడీపీలో చేరినట్టు చెప్పారు. గురువారం దర్శిలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో వారి అనుచరులు 30 కుటుంబాలు టీడీపీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కుటుంబం 60 ఏళ్లుగా కాంగ్రెస్, వైసీపీ అభ్యున్నతికి కృషిచేసినట్టు చెప్పారు. కష్టపడి పనిచేసినా వైసీపీలో విలువ లేకుండా పోయిందన్నారు. కొంతకాలంగా దూరంగా ఉన్నామని, మావిలువను గుర్తించిన టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్‌సాగర్ దంపతులు పార్టీలోకి ఆహ్వానించినట్టు చెప్పారు. వైస్‌ఎంపీపీ వెంకటేశ్వరెడ్డి, రమాదేవి, కోట సుబ్బారెడ్డి, యిడమకంటి వెంకటరెడ్డి, మారం నాగిరెడ్డి, యామర్తి అంజయ్య, పులి జనార్దన్, అనపర్తి ఇమ్మానియేల్‌లతో పాటు 30 కుటుంబాలు వైసీపీ వీడి టీడీపీలో చేరారు.









సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ ఉమామహేశ్వర్

గంజాయి కట్టడికి నిఘా

● ప్రమాదాల నియంత్రణకు చర్యలు ● ఎస్పీ ఉమామహేశ్వర్

బాపట్ల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు జరగకుండా పటిష్ఠంగా నిఘా ఉంచాలని ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో గురువారం జరిగిన నేరసమీక్షలో ఆయన అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. రౌడీషీటర్లు, చెడు నడత కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో నేరాలకు పాల్పడి ప్రస్తుతం కూడా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్న వారిపై అవసరమైతే పీడీయాక్ట్ అమలు చేయాలని ఆదేశించారు. మహిళలకు సంబంధించిన చట్టాలు గురించి, యాప్ పనితీరు గురించి శక్తిబృందాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రోడ్డుప్రమాదాల కట్టడికి ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డీఎస్పీలు జి.రామాంజనేయులు, ఎండీ మోయిన్, ఎ.శ్రీనివాసరావు, పి.జగదీష్‌నాయక్, పి.బాలమురళికృష్ణ, సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

కష్టపడిన వారికి సముచిత స్థానం

● రాష్ట్రాభివృద్ధి, పార్టీ బలోపేతమే అందరి లక్ష్యం
● టీడీపీ కమిటీల ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు/మార్టూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కష్టపడే ప్రతీ కార్యకర్తకు సముచితమైన స్థానం, గౌరవం ఉంటుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పర్చూరు నియోజకవర్గ మండల క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం టీడీపీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కేక్ కట్‌చేసి నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ పార్టీ విజయం కోసం ప్రతీ కార్యకర్త కృషి చేశారన్నారు. కార్యకర్తలకు భవిష్యత్‌లో తప్పకుండా గౌరవం లభిస్తుందన్నారు. రాష్ట్రాభివృద్ధి, పార్టీ బలోపేతమే అందరి లక్ష్యం కావాలన్నారు.

వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి..

వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు.

రూ.కోట్లతో అభివృద్ధి పనులు

నియోజకవర్గంలో రూ.80 కోట్లతో సీసీ రోడ్లు, రూ.8 కోట్లతో గోకులాలు, రూ.60 కోట్లతో ఆర్‌అండ్‌బీ రోడ్లు, రూ.16 కోట్లతో పీఐయూ రోడ్లు, 1170 మందికి రూ.10 కోట్లతో సీఎంసహాయనిధి, రూ.3 కోట్లతో కేడబ్ల్యుడీ అభివృద్ధి, కోటిన్నరతో ఎన్ఎస్పీ కాల్వలు, రూ.3.50 కోట్లతో డ్రెయినేజ్ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు తిరుమలశెట్టి శ్రీహరి, షేక్.షంషుద్దీన్, కారుమంచి వెంకటకృష్ణ(కృష్ణ), కోడూరి శేషబ్రహ్మచారి, హుస్సేన్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పర్చూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుంజి వెంకట్రావు, పార్టీ మండల అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, నాయుడు హనుమంతురావు, నల్లపునేని రంగయ్య చౌదరి, షంషుద్దీన్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్య ధోరణిపై కన్నెర్ర

● అధికారులకు కలెక్టర్ మెమోలు



భక్త కనకదాసు జయంతి వేడుకల్లో కలెక్టర్ వినోద్‌కుమార్ (ఫైల్ ఫొటో)

(బాపట్ల, ఆంధ్రజ్యోతి) సమావేశం.. అధికారిక కార్యక్రమాలు ఏవైనా కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. చివరకు కలెక్టర్ పాల్గొనే కార్యక్రమంలోనూ అదే తీరుగా కొందరు ఉన్నారు. దీంతో నిర్లక్ష్య అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు వారాల వ్యవధిలో రెండు సార్లు ఆయా విభాగాల అధికారులు కలెక్టర్ పాల్గొనే కార్యక్రమాల్లోనూ నిర్లక్ష్యం ప్రదర్శించారు. కలెక్టర్ వినోద్‌కుమార్ సమయపాలన కచ్చితంగా పాటిస్తున్నా కొందరు తమ పాత ధోరణి వీడటంలేదు. ఈ క్రమంలో సమయపాలన పాటించని అధికారులపై కలెక్టర్ మెమోలతో కొరడా ఝళిపిస్తున్నారు. రెండు వారాల వ్యవధిలో పదుల సంఖ్యలో అధికారుల కు మెమోలు జారీ చేశారు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల పీజీఆర్ఎస్‌కి కలెక్టర్ వినోద్‌కుమార్ హాజరైన అరగంట తర్వాత సంబంధిత విభాగాలు హాజరుకావడంతో వారి వివరణ కోరుతూ మెమోలను గతంలో జారీ చేశారు. ఇది జరిగిన రెండు వారాల వ్యవధిలోనే, తాజాగా ఈ నెల 8న కలెక్టరేట్ వేదికగా అధికారికంగా జరిపిన శ్రీభక్త కనకదాసు జయంతి వేడుకల్లోనూ అదే నిర్లక్ష్యం పునరావృతమైంది. ఈ సారి ఏకంగా దాదాపు పది మంది జిల్లా అధికారులను వివరణ కోరాలని కలెక్టర్ ఆదేశించినట్లు సమాచారం.



ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రారంభించనున్న డైనింగ్‌హాల్

బర్లీ బకాయిలు రూ.38 కోట్లు

◆ నగదు కోసం రైతుల ఎదురుచూపులు
◆ కొనుగోళ్లు నిలుపుదల చేసిన మార్క్‌ఫెడ్
◆ నాలుగు నెలలుగా పలువురు రైతులు నిరీక్షణ
◆ మొంథా నష్టం.. అదనపు కొనుగోళ్లపై రాని స్పష్టత



కలెక్టర్ వినోద్‌కుమార్‌కు తమ గోడు వెళ్లబోసుకుంటున్న బర్లీ రైతులు (పాత చిత్రం)

ఆందోళనలో ఉన్న బర్లీ పొగాకు రైతులను గట్టెక్కించేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేసింది. నిధులకు ఇబ్బంది లేకుండా రూ.250 కోట్లు కూడా కేటాయించింది. ఆత్మహత్యలే శరణ్యమనే భావనలో ఉన్న బర్లీ సాగుదారులు ప్రభుత్వ చర్యలపై ఆనందం వ్యక్తం చేశారు. అయితే నాలుగు నెలలు అవుతున్నా పలువురు రైతుల ఖాతాల్లో బర్లీ నగదు జమ కాలేదు. మార్క్‌ఫెడ్ కొనుగోళ్లను కూడా నిలిపేసింది. అయినా ఇంకా బాపట్ల, పల్నాడు, గుంటూరు జిల్లాతో పాటు ప్రకాశం జిల్లాకు సంబంధించి ఇంకా రూ.38 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయని సమాచారం. కొనుగోళ్ల ప్రారంభంలో పొగాకును మార్క్‌ఫెడ్ కేంద్రాల్లో విక్రయించినా తమకు ఇంకా నగదు జమ కాలేదని కొందరు రైతులు వాపోతున్నారు. కాగా ప్రభుత్వం రైతుల నుంచి పూర్తిగా బర్లీ పొగాకు నిల్వలను కొనుగోలు చేస్తామని ప్రకటించింది. కానీ పలువురు రైతుల వద్ద ఇంకా పొగాకు నిల్వలు ఉన్నా కొనుగోళ్లను మార్క్‌ఫెడ్ నిలిపేసింది. ఈ పరిస్థితుల్లో కొనుగోళ్లను కొనసాగించాలని ఒకవైపు రైతులు అభ్యర్థిస్తుండగా ప్రభుత్వం ఎటూ తేల్చలేదు. పైగా ఇటీవల వర్షాలతో బర్లీ రైతులు నష్టపోగా పరిహారంపై స్పష్టత లేకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు.

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

మూడు వారాల క్రితం బర్లీ పొగాకు కొనుగోళ్లను మార్క్‌ఫెడ్ నిలుపుదల చేసింది. అయితే బకాయిల జమ విషయం, రైతుల వద్ద ఇంకా నిల్వ ఉన్న పొగాకు విషయంపై అటు ప్రభుత్వం, ఇటు మార్క్‌ఫెడ్ ఎటూ తేల్చడంలేదు. కొనుగోళ్ల ప్రారంభం నుంచి కూడా పలువురు రైతులకు నగదు జమ కాలేదని సమాచారం. మొత్తంగా చూస్తే బాపట్ల, పల్నాడు, గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలో రూ.38 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. కాగా ఇందులో ఒక్క బాపట్ల జిల్లాకు సంబంధించే రూ.30 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయి. అయితే రూ.100 కోట్ల వరకు రైతుల (మిగతా 8వ పేజీలో)

తాజాగా కలెక్టర్ దృష్టికి...

బర్లీ పొగాకు కొనుగోళ్లకు సంబంధించి డబ్బులు ఇంకా తమ ఖాతాల్లో జమ అవలేదని పర్చూరు పర్యటనలో భాగంగా పలువురు బాపట్ల కలెక్టర్ వినోద్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. తుఫాన్ తమను మరింతగా కుంగదీసిందని బర్లీకి జరిగిన నష్టంపై కూడా పరిహారం అందించాలని రైతులు కలెక్టర్‌ను అభ్యర్థించారు. పంట నష్టం జాబితాలో బర్లీకి చోటు కల్పించడానికి కొన్ని సాంకేతిక పరమైన చిక్కులు అవరోధంగా ఉన్నాయని, బకాయిల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా న్యాయం జరిగేలా చూస్తానని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు.



షాక్ నుంచి ఊరట

● యూనిట్‌కు 13 పైసలు తగ్గింపు
● ఈ నెల నుంచే అమల్లోకి ట్రూడౌన్
● విద్యుత్ వినియోగదారులకు రూ.32 కోట్లు లబ్ధి

గుంటూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): గతంలో ట్రూ అప్ చార్జీలతో కరెంటు బిల్లులు షాక్ కొట్టాయి. వినియోగించిన విద్యుత్‌కు వచ్చే బిల్లుకు పొంతన లేక వినియోగదారులు అల్లాడిపోయారు. ఎప్పుడో.. ఎవరో వినియోగించిన విద్యుత్‌కు తమపై ఈ భారం ఏమిటంటూ అద్దె ఇళ్లలోని వారు ఆగ్రహం కూడా వ్యక్తం చేశారు. అయితే ఇలాంటి వారికి కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. గత ఎన్నికల ప్రచారంలో విద్యుత్ బిల్లుల భారం నుంచి ఉపశమనం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లుగా కొంత ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఈ నెలలోనే ట్రూ డౌన్ చేస్తూ బిల్లుల్లో ఆ మేరకు నగదు మినహాయించారు. గతంలో షాక్ కొట్టేలా ఉన్న కరెంటు బిల్లులకు ఇప్పుడు కొంత మేరు ఉపశమనం కల్పిస్తూ ఉన్న బిల్లులను చూసి వినియోగదారులు కొంత ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎఫ్‌పీపీసీఏ చార్జీలలో ట్రూ డౌన్ పేరుతో యూనిట్‌కు 13 పైసలు తగ్గింపు ప్రక్రియ ఈ నెల నుంచే అమల్లోకి వచ్చింది. ఇంధన, విద్యుత్ కొనుగోలు ఖర్చు సర్దుబాటు (ఎఫ్‌పీపీసీఏ) ట్రూ డౌన్ రీఫండ్ అమలు కోసం 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు వినియోగించిన యూనిట్లకు 13 పైసలను తిరిగి బిల్లుల్లో జమ చేయనున్నారు. వచ్చే ఏడాది అక్టోబరు వరకు ఈ ప్రక్రియ జరగనున్నట్లు ఇంధన సంస్థలు ప్రకటించాయి. గత ఏడాది ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు వినియోగించిన యూనిట్లకు 13 పైసలు తగ్గించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని సీఆర్‌డీఏ, గుంటూరు, పల్నాడు, బాపట్ల సర్కిల్స్ పరిధిలోని డివిజన్‌లలో గణాంకాలు లెక్కించగా రూ.32 కోట్లు వరకు వినియోగదారులకు లబ్ధి జరగనున్నట్లు పేర్కొన్నారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి నెలనెలా వినియోగించిన యూనిట్లను లెక్కించనున్నారు. 2024 ఏప్రిల్ నుంచి నెల నెల లెక్కించి ప్రస్తుత బిల్లుల్లో జమ చేస్తారు. అయితే ఏప్రిల్ 2024 బిల్లులో వినియోగించిన యూనిట్లకు 13 పైసలు చొప్పున కలిపి నవంబరు బిల్లులో జమ చేసి బిల్లులో మైనస్ చేసి బిల్లులు అందజేస్తున్నారు.



ట్రూ డౌన్ పేరుతో బిల్లుల్లో జమ చేసిన మొత్తం

అద్దెకు ఉండే వారికి మరింత మేలు..

ఎఫ్‌పీపీసీఏ చార్జీల బాదుడుతో అద్దెలకు ఉండే వారు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చేది. అయితే ఇది గతంలో పరిస్థితి. ప్రస్తుత ట్రూ డౌన్ ఛార్జీతో ఇప్పుడు అద్దెలకు ఉండే వారికి మేలు జరగనున్నది. గతంలో అద్దెకు ఉన్న వారు విద్యుత్ వినియోగం అత్యధికంగా చేసి ఉంటే అదే ఇంట్లో ప్రస్తుతం అద్దెకు ఉండే వారికి బిల్లులో ఊరట కలగనున్నది.

విజన్ యాక్షన్‌ప్లాన్ కార్యాలయాలు సిద్ధం



విజన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, ఎమ్మెల్యే నరేంద్రవర్మ తదితరులు

బాపట్ల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయాలు సిద్ధమవుతున్నట్లు కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. గురువారం బాపట్లలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బాపట్ల నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గాల అభివృద్ధి అంశాలపై సమీక్షకు ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై సమీక్షకు ఈ కార్యాలయాలు ఎంతోగానో ఉపయోగపడతాయన్నారు. ప్రజలను కలుసుకుని వారితో మాట్లాడుకునేందుకు ఎమ్మెల్యేలకు ఇవి వేదికలుగా ఉంటాయన్నారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలకు ఎమ్మెల్యేలు అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి యూనిట్ కార్యాలయాన్ని ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారన్నారు. ప్రతి మంగళ, బుధ, శుక్రవారాలలో విజన్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలో కలెక్టర్, ఎమ్మెల్యే మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, జనసేన సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ, కార్పొరేషన్ డైరెక్టర్లు మందపాటి ఆంద్రేయ, చాపా సోమయ్య, చివుకుల దుర్గా ప్రసాద్, పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజని, కమిషనర్ జి.రఘునాథరెడ్డి, డీఈ కృష్ణారెడ్డి, టీడీపీ పట్టణ, మండల అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, ముక్కామల సాంబశివరావు, కూచిపూడి శ్యామ్‌సుందర్, పట్టణ మాజీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, శీలం శ్రీనివాసరావు, గిరిజారాణి పాల్గొన్నారు.

కొనలేం.. తినలేం

● భగ్గుమంటున్న కూరగాయల ధరలు
● మొంథా తుపానుతో దెబ్బతిన్న తోటలు



బల్లికురవ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మొంథా తుపాను దెబ్బకు కూరగాయల ధరలకు రెక్కలు వచ్చాయి. పలు గ్రామాలలో కూరగాయల తోటలు వర్షాలకు దెబ్బతిన్నాయి. దీంతో మార్కెట్‌లో అన్ని రకాల కూరగాయలు ధరలు అమాంతం పెరిగాయి. వాటి ధరలు చూసి వినియోగదారులు బెంబేలెత్తిపోతున్నారు. ధరలు ఈ విధంగా మండిపోతే కొనేదెలా తినేదెలా అని వాపోతున్నారు. వారం రోజుల నుంచి ధరలు భగ్గుమంటున్నాయంటున్నారు. రైతుల వద్ద కూరగాయాలు లేని సమయంలో ధరలు పెరుగుతున్నాయి. మార్కెట్‌లో ప్రస్తుతం బెండకాయలు కేజీ రూ.80, గోరుచిక్కుడు కేజీ రూ.100, వంకాయలు కేజీ రూ.80, దోసకాయలు రూ.50, పెద్ద చిక్కుడు రూ.100, బీరకాయ రూ.110, పొట్లకాయలు రూ.60, టమోటా రూ.50, మిర్చి రూ.50 చొప్పున అమ్మకాలు చేస్తున్నారు. గత నెలలో ధరలు చాలా తక్కువగా ఉండగా తుపాను అనంతరం ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఈ ధరలు చూసి పలువురు కూరగాయలు జోలికి పోకుండా పచ్చళ్లను వాడుతున్నారరు. రోజువారీ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే వారు తమ సంపాదన కూరగాయలకే సరిపోతుందంటున్నారు. రైతు బజార్లు, వ్యవసాయ మార్కెట్ల ద్వారా కూరగాయలను తక్కువ ధరకు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ధరలపై నియంత్రణ చేపట్టి అందరికీ అందుబాటులో ఉండి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రారంభోత్సవాలకు అభివృద్ధి పనులు సిద్ధం

● అద్దంకిలో 17న మంత్రులు నారాయణ,రవికుమార్ పర్యటన

అద్దంకి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): అద్దంకి పట్టణంలో రూ.కోట్లతో నిర్మించిన పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలకు సిద్ధమయ్యాయి. ఈ క్రమంలో ఈ నెల 17న అద్దంకిలో పర్యటించనున్న మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్ ఆయా పనులను ప్రారంభించనున్నారు. రూ.3 కోట్ల బీపీఎస్ నిధులతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.3 కోట్లతో, ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ నిధులు రూ.1.25 కోట్లతో పలు అభివృద్ధి పనులు జరిగాయి. ద్వారకానగర్ వద్ద రూ.4.5 కోట్లతో 33 కేవీ సబ్‌స్టేషన్, పసుమర్తిపాలెంలో కమ్యూనిటీహాల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డైనింగ్ హాల్ నిర్మాణం పూర్తి అయింది. వీటిని మంత్రులచే ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు చేస్తున్నారు. అదే రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేయనున్నారు. అద్దంకి మేజర్ కాల్వ పరిధిలోని సుమారు 60 కుటుంబాలకు శింగరకొండ సమీపంలోని అద్దంకి కొండ వద్ద స్థలాలు కేటాయించగా వారికి పట్టాలను అందజేయనున్నారు.



వస్తువులతో చిన్నారులు

ఆటలతో పాఠాలు

బోధనకు నూతన ఒరవడి ● స్కూళ్లకు చేరిన 62 కిట్లు
● జిల్లాలో 1192 ప్రాథమిక పాఠశాలలకు పంపిణీ

చీరాల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక స్థాయిలో నూతన ఒరవడితో విద్యా బోధనకు విద్యాశాఖ రంగం సిద్ధం చేసింది. ఆటలతో చిన్నారుల్లో విద్యపై శ్రద్ధ పెరిగేలా చేస్తోంది. పాఠశాలలకు వచ్చేందుకు మొండికేసే చిన్నారులు కూడా బడిపై మక్కువ పెంచుకునేలా బోధనాంశాలు ప్రవేశపెట్టారు. విద్యాశాఖ కార్యక్రమాలతో పాఠశాలల్లో కొంతవరకు పండుగ వాతావరణం ఏర్పడనున్నది. ఈక్రమంలోనే 62 ఆట వస్తువులతో జాదూయి పిటారా (మాయా పెట్టె) కిట్లను అధికారులు రూపొందించారు. వీటిని జిల్లా వ్యాప్తంగా ఉన్న 1192 ప్రాథమిక పాఠశాలలకు ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి పంపిణీ చేసింది. అలాగే అంగన్వాడీలో 1, 2 తరగతుల చిన్నారులకు కూడా వీటిని అందజేసింది. వీటితో సృజనాత్మక ఆలోచన శక్తి, అభ్యసన నైపుణ్యాలను పెంపొందించే దిశగా ఇకపై పాఠశాలల్లో అడుగులు పడనున్నాయి. బాక్సుల్లో వివిధ రకాల బొమ్మలు, కథలు, పజిల్స్, తోలు బొమ్మలు, అంకెలు, రంగులు, ఫ్లాష్ కార్డులు, పెన్సిళ్ల బోధనోపకరణాలు ఉన్నాయి. వీటిని ఇప్పటికే ఆయా స్కూళ్లకు పంపిణీ చేయడంతో వీటితో ఆడేందుకు చిన్నారులు పోటీ పడుతున్నారు. వీటి ద్వారా బోధన అందించి వివిధ రకాల ప్రాజెక్టులు స్వయంగా తయారుచేసేలా ఉపాధ్యాయులు బోధన అందిస్తున్నారు.

మానసిక ధైర్యం

పిల్లల్లో మానసిక ధైర్యాన్ని నింపేందుకు జాదూయి పిటారా(మాయాపెట్టె) ప్రయోజనకరంగా ఉంటుంది. ఇప్పటికే జిల్లాలో కిట్లను అన్ని పాఠశాలలకు పంపిణీ జరిగింది. కిట్ల వినియోగం చక్కటి ప్రయోజనాన్ని అందిస్తోంది. చిన్నారులు వీటి ద్వారా ఉత్సాహంగా ఉంటున్నారు.

- బిళ్లా మోజెస్, సమగ్ర అకడమిక్ మానిటర్ అధికారి



ఆటలతో బోధన చేస్తున్న ఉపాధ్యాయులు

ముక్తేశ్వరం మేజర్‌కు మోక్షం

మంత్రి చొరవతో నాచు తొలగింపు ● విడుదలైన సాగునీరు..

బల్లికురవ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): నాచుతో నిండిపోయిన ముక్తేశ్వరం మేజర్‌కు మోక్షం లభించింది. సాగునీటి పారుదల కాక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతుండటం తెలిసి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక శ్రద్ధతో శుభ్రం చేయించారు. ముక్తేశ్వరం మేజర్ కాల్వలో నాచు పేరుకుపోయి ముక్తేశ్వరం, చెన్నుపల్లి, రామాంజనేయపురం గ్రామాలలో వరి పొలాలకు నీరు అందడం లేదు. దీంతో పంటలు నెర్రెలు ఇచ్చి ఎండు ముఖం పట్టాయి. ఈ విషయాన్ని రైతులు మంత్రి దృష్టికి రెండు రోజుల క్రితం తీసుకువెళ్లారు. కాల్వను అభివృద్ధి చేసి సాగునీరు సకాలంలో చేరేలా చర్యలు చేపట్టాలని మంత్రి స్థానిక టీడీపీ నేతలు, అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో రెండు రోజుల నుంచి జరుగుతున్న పనులు గురువారంతో పూర్తి అయ్యాయి. వెంటనే సాగుకు నీటిని అధికారులు విడుదల చేశారు. మేజరులో సాగునీరు సాఫీగా పారుదలతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



మేజర్ కాలువలో నాచును తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న చిట్టీవాద రైతులు

మురుగు సమస్యను పరిష్కరించండి

● ఆర్డీవోకు పేరాల చిట్టీవాద రైతుల వినతి

పేరాల(చీరాల), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మొంథా తుఫాన్ కారణంగా పేరాల చిట్టీవాద పరిధిలో సుమారు 4 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నదాతలు ఆవేదన చెందారు. తుఫాన్ కారణంగా సమీపంలోని మురుగు కాలువ నీటితో నిండి చేలల్లోకి మురుగు చేరినట్లు వివరించారు. ఈక్రమంలోనే మురుగు పారుదలకు చర్యలు చేపట్టి కనీసం రెండవ పంటకయినా సహకరించాలని కోరారు. ఈనేపథ్యంలోనే ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో చిట్టీవాద రైతులు అంకారావు, రమణయ్య, రాఘవరెడ్డి, కొండయ్య, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, లాజర్, రమేష్‌బాబు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో వేగంపెంచండి


డివిజన్ పరిధిలోని ఓటర్ల సమస్యల పరిష్కారంలో వేగం పెంచాలని ఎన్నికల శాఖ అధికారులు స్పష్టం చేశారు. గురువారం ఆ శాఖ అధికారులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో చీరాల మున్సిపల్ కార్యాలయం నుంచి ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, చీరాల, వేటపాలెం మండల తహసీల్దార్‌లు గోపీకృష్ణ, గీతారాణి, పలు ప్రభుత్వ విభాగాలకు చెందిన సిబ్బంది హాజరయ్యారు. ఈసందర్భంగా ఫారం 6,7,8లపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులు సూచించారు.

గ్రామాల్లో పచ్చదనం నిండేలా అధికారులు పనిచేయాలి

వేటపాలెం(చీరాల), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పచ్చదనం నిండేలా పని చేయాలని వేటపాలెం ఎంపీడీవో రాజేష్‌బాబు చెప్పారు. గురువారం పంచాయతీ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులకు 2025-26 వార్షిక కార్యాచరణలో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

రేపు కల్యాణ మండపానికి శంకుస్థాపన

మార్టూరు, నవంబరు13 (ఆంధ్రజ్యోతి):మండలపరిధిలో అ మరావతి నూలుమిల్లు ఎదురుగా నాగార్పమ్మ దేవస్థానంలో శనివారం ఉదయం కల్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు కమిటీ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.



పరీక్ష రాస్తున్న విద్యార్థులు (ఫైల్)

'పది' పరీక్షల్లో విప్లవాత్మక మార్పులు

● నియామకాలన్నీ డీజీఈ కార్యాలయం నుంచే
● విద్యార్థుల హాల్‌టిక్కెట్లలో లొకేషన్ క్యూఆర్ కోడ్
● పరీక్షల నిర్వహణ కార్యాచరణ ప్రకటించిన డీజీఈ

ఒంగోలు విద్య, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకోనున్నాయి. పరీక్షల నిర్వహణకు సంబంధించిన నియామకాలన్నింటిని కేంద్రీకృతం చేస్తున్నారు. అన్ని నియామకాలు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కార్యాలయం నుంచే జరగనున్నాయి. విద్యార్థులకు తమ పరీక్షా కేంద్రాలను సులువుగా తెలుసుకునేందుకు వారి హాల్‌టిక్కెట్లపైనే లొకేషన్ క్యూఆర్ కోడ్‌ను ముద్రించనున్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన కార్యాచరణను ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కే వీశ్రీనివాసులురెడ్డి ప్రకటించారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి ఈసారి కేంద్రాల ఏర్పాటు నుంచే అన్ని ముందుజాగ్రత్తలు చేపడుతున్నారు. గతంలో ఆయా విద్యా డివిజన్లకు సంబంధించి ఉప విద్యాశాఖాధికారులు సిఫార్సు చేసిన పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా నిర్ణయించేవారు. ప్రస్తుతం ఆ విధానాన్ని మార్చి ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్, ఉప విద్యాధికారి, జిల్లా విద్యాధికారి ఈ ముగ్గురు అధికారులు పాఠశాలలను, అక్కడి వసతులను పరిశీలించి ఒకే చేసిన పాఠశాలలనే కేంద్రాలుగా ఏర్పాటు చేయనున్నారు. ఆ పరీక్షా కేంద్రాల్లో పరీక్ష రాసే విద్యార్థులకు హాల్‌టిక్కెట్లపై లొకేషన్ క్యూఆర్ కోడ్ ముద్రించనున్నారు.

నియామకాలన్నీ అక్కడి నుంచే..

పరీక్షల నిర్వహణకు సంబంధించిన నియామకాలన్నింటిని కేంద్రీకృతం చేశారు. పరీక్షా కేంద్రాలకు చీఫ్ సూపరిటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, ఇన్విజిలేటర్ల నియామకాలన్నింటిని డీజీఈ కార్యాలయం నుంచే నియమించనున్నారు. గ్రేడ్-2 హెచ్‌ఎంలు, స్కూలు అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్లు, ఇతరుల వివరాలన్నింటిని ఆన్‌లైన్‌లో తీసుకొని నియమించి జాబితాలను జిల్లాలకు పంపనున్నారు. ఈ విధానంతో పరీక్షల సిబ్బంది నియామకంలో పైరవీలకు కూడా ఫుల్‌స్టాప్ పడనుంది. జూనియర్ కళాశాలల్లో పదవ తరగతి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయవద్దని డీజీఈ ఆదేశించారు. ఇంటర్ విద్యా సంస్కరణల ఫలితంగా ఇంటర్ పరీక్షలు ఈ ఏడాది నెలరోజులకుపైగా జరగనున్నాయి. ఫిబ్రవరి చివరి వారం నుంచి మార్చి 24 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో పరీక్షల నిర్వహణకు ఆటంకం కలగకుండా జూనియర్ కళాశాలల్లో పదవ తరగతి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయవద్దన్నారు. జిల్లాలో 10వ తరగతికి 180 పరీక్షా కేంద్రాలుండగా వాటిలో 14 కేంద్రాలు జూనియర్ కళాశాలల్లో ఉండటంతో వాటిని తప్పించి కేవలం పాఠశాలల్లో మాత్రమే కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.

యూడైస్ నుంచే వివరాలు

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఇప్పటి వరకు ఆచరణలో ఉన్న మాన్యువల్ నామినల్ రోల్(ఎంఎన్ఆర్)కు స్వస్తి పలికారు. ప్రతి పాఠశాలల్లో విద్యార్థుల పరీక్ష ఫీజు వివరాలతో పాటు మాన్యువల్ నామినల్ రోల్‌ను డీఈవో కార్యాలయంలో సమర్పించాల్సి ఉంది. అయితే ప్రస్తుతం ఆ పద్ధతికి స్వస్తి పలికారు. ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల వివరాలను చేతితో రాసి సమర్పించే అవసరం లేకుండా సాంకేతికతను వినియోగించి విద్యార్థుల వివరాలను యూడైస్ నుంచి తీసుకొని డీజీఈ కార్యాలయమే నామినల్ రోల్‌ను తయారు చేస్తోంది. అందుకు సంబంధించి యుడైస్‌లోని విద్యార్థుల వివరాలను అప్‌లోడ్ చేయాలన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల పేర్లు, వయస్సు, సబ్జెక్టు తదితర వివరాలను సరిచేసి పరీక్ష ఫీజు చెల్లించమన్నారు.

తల్లిని వేధించిన కుమారునిపై కేసు నమోదు

మార్టూరు,నవంబరు13(ఆంధ్రజ్యోతి):తనను అకారణంగా దూషిస్తూ,అసభ్యకరమైన మాటలు మాట్లాడుతూ భౌతికంగా దాడిచేశాడని పెద్దకుమారుడు నిదానం పోతురాజుపై తల్లి సుబ్బులు గురువారం స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ సైదా కథనం మేరకు మండలంలోని జొన్నతాళి గ్రామానికి చెందిన సుబ్బులు అనే వృద్ధురాలికి గతంలోనే భర్త చనిపోగా,గ్రామంలో ఉన్న చిన్న కుమారుని దగ్గర ఉంటోంది. అదే గ్రామంలో ఉంటున్న పెద్ద కుమారుడు పోతురాజు తరచుగా తల్లి వద్దకు వచ్చి వివిధ రకాలుగా వేధిస్తున్నాడు.అందులో భాగంగా ఈ నెల 11 వతేదీ తల్లిని మాటలతో వేధించి, భౌతికంగా గాయపరచాడు.ఈ నేపథ్యంలో సుబ్బులు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా,పోతురాజుపై కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదా తెలిపారు.

ఇదే చివరి చాన్స్..!

అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణకు మరో అవకాశం
బీపీఎస్ పునరుద్ధరిస్తూ ప్రభుత్వం జీవో జారీ
దరఖాస్తుకు 120 రోజుల గడువు
బిల్డర్లకు, భవన యజమానులకు ఊరట

భవన యజమానులకు శుభవార్త. బీపీఎస్ మళ్లీ వచ్చేసింది. అయితే ఇప్పటివరకు అనేక సార్లు గడువు పొడిగించిన ప్రభుత్వం ఈసారి మాత్రం ఇదే చివరి అవకాశం అని ప్రకటించింది. పట్టణ ప్రాంతాల్లో అక్రమ కట్టడాలను రెగ్యులరైజ్ చేయడం ద్వారా పురపాలికలు ఆర్థికంగా మరింత బలోపేతం అవుతాయని భావించిన టీడీపీ ప్రభుత్వం 2014-19లో ఈ పథకాన్ని అమలులోకి తీసుకొచ్చింది. పలుమార్లు గడువు పెంచుతూ అవకాశాన్ని కల్పించినా తక్కువమంది మాత్రమే వినియోగించుకున్నారు. 2019 తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ స్కీమ్‌ను నిలిపివేయడంతో మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లకు ఆదాయ వనరులు లేకుండాపోయాయి. అయితే ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరోసారి బీపీఎస్‌ను పునరుద్ధరించింది. దీంతో ఇటు భవన యజమానులకు, అటు పురపాలక సంఘాలకు మరింత ప్రయోజనం చేకూరనుంది. పథకాన్ని సద్వినియోగం చేసుకుని క్రమబద్ధీకరణ చేసుకోవాలని, లేనిపక్షంలో ఆయా నిర్మాణాలను తొలగించనున్నట్లు పురపాలక శాఖ తెలిపింది.

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరించుకునేందుకు రాష్ట్రప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బీపీఎస్)ను పునరుద్ధరిస్తూ జీవో ఎంఎస్. నెం.225ను బుధవారం జారీ చేసింది. జిల్లాలో వెయ్యికిపైగా అనధికార నిర్మాణాలు ఉన్నట్లు అంచనా. అయితే ఒక ఒంగోలులోనే 700లకు పైగా కార్పొరేషన్ అనుమతి లేకుండా, ప్లాన్ కూడా లేని నిర్మాణాలు ఉన్నాయి. మరోవైపు అత్యధికశాతం అపార్ట్‌మెంట్లకు ప్లానులు ఉన్నప్పటికీ అదనంగా నిర్మించే ఫ్లోర్లకు అనుమతులు లేవని అధికారులు గుర్తించారు. మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, పొదిలి, దర్శి, చీమకుర్తిలలో కలిపి మొత్తం మరో 300లకుపైగానే అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు అంచనా. అయితే వాటిన్నింటినీ పూర్తిస్థాయిలో బీపీఎస్‌కు కిందకు తీసుకొచ్చి క్రమబద్ధీకరించడం ద్వారా ఒక్క ఒంగోలులోనే రూ.100కోట్లు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఇతర మున్సిపాలిటీలలో మరో రూ.50కోట్లు వరకు ఆదాయం రానుంది. అయితే గతంలో బీపీఎస్‌ను వినియోగించుకోకపోగా, మరోవైపు అనుమతి లేని నిర్మాణాలను కూల్చివేసేందుకు టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు చేపట్టారు. దీంతో యజమానులు తమ భవనాలను క్రమబద్ధీకరించుకునేందుకు ఎదురుచూపులు చూస్తున్నారు.

దరఖాస్తు చేసుకోవడం ఇలా..

2025 ఆగస్టు 31లోపు నిర్మించిన ఇళ్లు, భవనాలు బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బీపీఎస్)లో క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది. అందులో ప్రకటన వెలువడిన తేదీ 12 నవంబరు 2025 నుంచి 120 రోజుల్లోగా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. బీపీఎస్.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. లైసెన్స్ కలిగిన టెక్నికల్ పర్సన్‌లు (ఎల్‌టీపీ) ద్వారా ప్రాసెస్ చేయించాలి. దరఖాస్తుతోపాటు యాజమాన్య హక్కు పత్రాలు (రిజిస్టర్ దస్తావేజులు), సబ్‌రిజిస్ట్రార్ జారీచేసిన ఎన్‌కంబరెన్స్, మార్కెట్ విలువ సర్టిఫికెట్‌లు, బిల్డింగ్ ప్లాను, తేదీ కనిపించేలా, భవనం మొత్తం కనిపించేలా 2 లేటెస్ట్ ఫొటోలు పొందుపరచాలి. వాటితోపాటు నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన ప్రాంతం, అనుమతించిన ప్రాంతంలో చేపట్టిన నిర్మాణాల డ్రాయింగ్‌లు, అనుమతులు లేకుండా మొత్తం భవనం నిర్మిస్తే బిల్డింగ్ నిర్మించిన ఏరియా, సైట్‌ప్లాన్, ఇండెమ్నిటీ బాండ్, రోడ్డు విస్తరణకు సమ్మతి పత్రం, లైసెన్సు కలిగిన స్ట్రక్చరల్ ఇంజనీర్‌తో నిర్మాణ స్థిరత్వ ధ్రువీకరణ పత్రం (స్ట్రక్చర్ స్టెబిలిటీ సర్టిఫికెట్) పొందుపరచాలి.

క్రమబద్ధీకరణకు రుసుము ఎలా చెల్లించాలి?

విస్తీర్ణం ఆధారంగా చదరపు అడుగుకు రూ.40 నుంచి రూ.400 వరకు పీనలైజేషన్ ఫీజులు విధిస్తారు. నిర్మాణంలో ఉల్లంఘలనపై రూ.20 వేల నుంచి రూ.80 వేల వరకు అపరాధ రుసుము ప్రాథమికంగా చెల్లించాలి. అనధికార అంతస్తులకు చదరపు అడుగుకు రూ.120 నుంచి రూ.200 వరకు చెల్లించాలి. అయితే 60 గజాల్లోపు ఇంటి నిర్మాణాలకు (జీ+1)కు బీపీఎస్ స్కీమ్ అవసరం లేదు. అలాగే 1997 డిసెంబరు 31 నాటికి ముందు చేపట్టిన నిర్మాణాలపై మొత్తం పీనలైజేషన్ రుసుములో 25% రాయితీ ఉంటుంది. నోటిఫైడ్ మురికివాడల్లో నివాస భవనాలపై 50% రాయితీ ఉంటుంది. ఈ స్కీమ్ కార్పొరేషన్‌లు, మునిసిపాలిటీలు, నగరపంచాయతీలతోపాటు, ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోని గ్రామపంచాయతీలలో వర్తిస్తుంది.

బీపీఎస్ వీటికి వర్తించదు

ప్రభుత్వ భూముల్లో చేపట్టిన నిర్మాణాలకు, అలాగే వివాదాస్పద, యాజమాన్య హక్కు లేని భూముల్లో నిర్మించిన నిర్మాణాలకు, అర్బన్ ల్యాండింగ్ సీలింగ్, చెరువులు, వాగులు, కాలువలు ఆక్రమించి కట్టినవి, తీరప్రాంత నియంత్రణ మండలి నిబంధనలకు విరుద్ధంగా చేపట్టినవి, అనుమతి పొందిన లేఅవుట్‌లలోని పార్కింగ్, ఓపెన్ స్పేస్, వినోద ప్రదేశాలలో చేపట్టిన నిర్మాణాలకు, 2025 ఆగస్టు 13 తర్వాత నిర్మించిన భవనాలకు ఈ బీపీఎస్ వర్తించదు.

బీపీఎస్ నిధులు స్థానిక సంస్థలకే..

అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణ ద్వారా వచ్చే నగదు మొత్తాలను ఆయా స్థానిక సంస్థలకే ఖర్చుచేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. అన్న క్యాంటీన్‌లు, సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, లెగసీ వ్యర్థాలు, స్ట్రోమ్ వాటర్ డ్రెయిన్‌లు, రోడ్లు, ఇతర ప్రాధాన్యత పనులకు వాడుకోవాలని సూచించింది. కొత్త మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్లు, లింక్ రోడ్‌లు, చెరువులు, రిక్రియేషన్ క్లబ్‌లు, ఓపెన్ లేఅవుట్‌ల పరిరక్షణకు వాడుకోవాలని పురపాలక శాఖ ఆదేశించింది.



ఒంగోలు నగరం వ్యూ

ప్రకాశంలో జ్వరాల విజృంభణ

ఇటీవల వర్షాల తర్వాత
జ్వరం, ఒళ్లునొప్పులు ప్రారంభం
అధికారికంగా పదిరోజుల్లో 6,998 మంది పీడితులు
అనధికారికంగా రెట్టింపు స్థాయిలోనే బాధితులు

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): జిల్లాలో సీజనల్ వ్యాధులు చాపకింద నీరులా వ్యాపిస్తున్నాయి. ఇటీవల కురిసిన భారీవర్షాలకు గ్రామాలు చుట్టుముట్టడంతో బురదమయంగా మారి దోమల ఉత్పత్తి పెరిగి ప్రజానీకం వ్యాధుల బారినపడుతున్నారు. జిల్లాలో 38 మండలాలు ఉండగా అన్నిచోట్ల ఏదో ఒకస్థాయిలో జ్వరపీడితులు ఉంటున్నారు. ఒంగోలు, మార్కాపురం, చీమకుర్తి, కనిగిరి, పామూరు, గిద్దలూరు, దర్శి, పొదిలిలో జ్వరపీడితులు మరింత ఎక్కువగా ఉన్నారు. అనేక ప్రాంతాల్లో తాగునీరు కూడా కలుషితం కావడం, ఇళ్ల చుట్టూ మురుగునీరు చేరడంతో ప్రజలు ఎక్కువగా కాళ్లనొప్పులు, ఒళ్లునొప్పుల బారిన పడుతున్నారు. జిల్లాలో అధికారికంగా ఈనెల 3వతేదీ నుంచి ఇప్పటివరకు 6,898 జ్వరపీడిత కేసులు నమోదు కాగా అనధికారికంగా రెండు, మూడు రెట్లు అధికంగా ఉంటుందని తెలుస్తోంది. ఈ పరిస్థితి ఒంగోలులో మరింత అధికంగా ఉంది. ఇటీవల కురిసిన భారీవర్షాలకు సుమారు 30 కాలనీలకుపైగా నీటమునగ్గా అనేక ప్రాంతాల్లో ఇప్పటికి నీరు నిల్వ ఉంది. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆ నీటిని బయటకు పంపినా ఇంకా ఖాళీస్థలాల్లో ఆ నీరు నిల్వ ఉండి దుర్వాసన రావడంతోపాటు దోమల ఉత్పత్తి కూడా గణనీయంగా పెరిగింది. దీంతో ప్రజలు దోమకాటుతో కొద్దిపాటి జ్వరాలతో ఆర్ఎంపీలు, పీఎంల వద్ద ప్రథమచికిత్స పొందిన అనంతరం ప్రభుత్వ వైద్యశాలలకు పరుగులు తీస్తున్నారు.



పోతవరంలో పిల్లలకు జ్వరపరీక్షలు చేస్తున్న డాక్టర్

పీహెచ్‌సీలలో భారీగా రోగులు

సాధారణ వ్యాధులతోపాటు చికున్‌గున్యా, మలేరియా, డెంగ్యూ వంటి కేసులు కూడా అక్కడక్కడ నమోదవుతున్నా వెలుగులోకి రావడం లేదు. ప్రతి పీహెచ్‌సీకి ప్రతిరోజు పది నుంచి 20 మంది వరకు జ్వరపీడితులు వస్తున్నట్లు సమాచారం. సీజనల్ వ్యాధుల పట్ల క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన లేకపోవడం, ప్రస్తుత సీజన్‌లో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం లేకపోవడంతో ప్రజలు ఈ వ్యాధుల బారిన పడుతున్నారు. గత నాలుగైదు రోజుల నుంచి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గిపోవడంతో చలి వాతావరణం నెలకొనడంతో ప్రజలు దగ్గు, దుమ్ములు, జలుబు వంటి వ్యాధుల బారిన కూడా పడుతున్నారు. ఆ పరిస్థితి జిల్లావ్యాప్తంగా ఉంది. ఒంగోలులో ప్రభుత్వ వైద్యశాలల్లో ఈ పదిరోజుల వ్యవధిలోనే 693 జ్వరం కేసులు నమోదయ్యాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మార్కాపురం 395, చీమకుర్తి 375, కనిగిరి 374, పామూరు 248, గిద్దలూరు 239, దర్శి 233, పొదిలి 223, త్రిపురాంతకం 223, నాగులుప్పలపాడు 202 జ్వరపీడిత కేసులు నమోదయ్యాయి. జరుగుమల్లి మండలంలో 58 కేసులు నమోదు కాగా మిగిలిన మండలాల్లో వంద నుంచి 200లోపు కేసులు నమోదయ్యాయి.

'బర్లీ' బకాయిలు.. రూ.38 కోట్లు

(5వ పేజీ తరువాయి)

ఖాతాల్లో జమ చేశామని మార్క్‌ఫెడ్ అధికారులు చెప్తున్నారు. అయితే క్షేత్రస్థాయిలో పలు గ్రామాల్లోని రైతులు మాత్రం ఇంకా తమ ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని చెప్తున్నారు. బర్లీ పొగాకు కొనుగోళ్లు ప్రారంభమైన మొదటి వారంలోనే తమ ఉత్పత్తులను అమ్ముకున్న రైతులకు సైతం ఇంకా డబ్బులు జమ కాలేదని తెలుస్తోంది. దాదాపు నాలుగు నెలలుగా బకాయిలు జమ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. బర్లీ బకాయిల డబ్బుల వ్యథ ఇలా ఉంటే మొంథా తుఫాన్ రూపంలో నిల్వ ఉంచిన బేళ్లను మరింత దెబ్బతీసింది. మొంథా మిగిల్చిన నష్టాలకు సంబంధించి అన్ని పంటల గణన జరిగినప్పటికీ సాంకేతిక అంశాలతో ఆ జాబితాలో బర్లీ పొగాకు పేరు లేదు. దీంతో సాగుదారులు నీరుగారిపోయారు. ఇదే విషయాన్ని రైతులు తాజాగా కారంచేడులో పర్యటించిన కేంద్ర బృందం దృష్టికి కూడా తీసుకెళ్లారు.

రైతుల వద్ద ఇంకా 50 వేల క్వింటాళ్లు

క్షేత్రస్థాయిలో నాలుగు జిల్లాల పరిధిలోని రైతుల వద్ద ఇంకా 50,000 క్వింటాళ్ల బర్లీ నిల్వలు ఉంటాయనేది అంచనా. కాగా మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా రైతులు కలిసి పొగాకు కొనుగోళ్లపై అభ్యర్థించారు. ఈ క్రమంలో 20,000 క్వింటాళ్ల అదనపు బర్లీ కొనుగోళ్లపై జిల్లా అధికారులు మార్క్‌ఫెడ్‌కు పంపిన ప్రతిపాదనలపై ఇప్పటికీ కదలిక లేదు. రోజులు గడుస్తున్నాయే కానీ అదనపు కొనుగోళ్లపై మార్క్‌ఫెడ్ నుంచి స్పందన లేకపోవడంతో ఆశలు వదులుకోవడమే మేలనే అభిప్రాయానికి దాదాపు రైతులు వచ్చారు. ఇందులో దాదాపు 10,000 క్వింటాళ్ల వరకు మొంథా తుఫాన్ దెబ్బకి పూర్తిగా నాణ్యత దెబ్బతిని లోగ్రేడ్ రకంలో చేరిపోయింది. అటు అదనపు కొనుగోళ్లు లేక, ఇటు మొంథా నష్ట పరిహార జాబితాలో తమకు చోటు దక్కక, బకాయిలకు నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి బర్లీ రైతాంగానిది.

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులు చక్కదిద్దాలి

● ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు కార్పొరేషన్/ఒంగోలు క్రైం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ కారణంగా ముంపునకు గురైన కాలనీల్లో పరిస్థితులు చక్కదిద్దాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. వర్షం నీరు నిల్వ లేకుండా, వ్యాధులు సంక్రమించకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గురువారం నగరంలోని సుజాతనగర్, లంబాడీడొంకలో ఆయన పర్యటించారు. ఇటీవల కురిసిన తుఫాను కారణంగా పలు డ్రైన్‌లు దెబ్బతినడంతోపాటు, పలు కాలనీల్లో ఇంకా వర్షం నీరు నిల్వ ఉండటాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. మురుగునీరు నిల్వ లేకుండా, అలాగే ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



పీటీసీ పరిసరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జనార్దన్, ప్రిన్సిపాల్ రాధిక, కమిషనర్ వెంకటేశ్వరరావు

పోలీసు శిక్షణ కళాశాల పరిశీలన

తుఫాన్ వల్ల వరద ప్రభావానికి గురైన పోలీసు శిక్షణ కళాశాలను ఎమ్మెల్యే దామచర్ల పరిశీలించారు. ఆయా ప్రాంతాలలో వరద నీరు చేరడానికి గల కారణాలు, నివారణ చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా పోలీసు శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ రాధిక, కమిషనర్ వెంకటేశ్వరరావులతో ఎమ్మెల్యే మాట్లాడారు. పీటీసీలో మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌లో భారీ చోరీ

● 50 సవర్ల బంగారు ఆభరణాల అపహరణ

ఒంగోలు క్రైం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైలులో భారీ చోరీ జరిగింది. గురువారం ఈమేరకు బాధితులు రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. హైదరాబాద్ నుంచి నెల్లూరుకు చెందిన భార్యభర్తలు బుధవారం రాత్రి చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌లో టూటైర్ ఏసీ బోగిలో బయలుదేరారు. గురువారం ఉదయం కావలి-ఒంగోలు మధ్యలో వారి వద్ద బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగ్ కనిపించ లేదు. అందులో సుమారు 50 సవర్లు (సుమారు రూ.50లక్షలు) బంగారం ఆభరణాలు అపహరణకు గురైనట్లు గుర్తించి వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అప్రమత్తమైన నెల్లూరు రైల్వే డీఎస్పీ మురళీధర్ ఒంగోలు రైల్వే పోలీస్‌స్టేషన్‌లో మకాం వేసి విచారణ చేపట్టారు. అయితే ఇంకా కేసు నమోదు చేయలేదు. కావలి రైల్వే పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసే అవకాశం ఉందని రైల్వే పోలీసులు చెబుతున్నారు. బాధితులు గురువారం నెల్లూరు వెళ్ళి అక్కడ నుంచి తిరిగి హైదరాబాద్‌కు వెళ్ళినట్లు తెలిసింది. వారు ఇచ్చే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసే అవకాశం ఉంది.



దర్శి నేతలతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి

కోలాహలంగా ప్రమాణ స్వీకారాలు

ఒకేసారి వందలాది మంది,
వివిధ స్థాయిల్లో నూతన నాయకత్వం
నియోజకవర్గం యూనిట్‌గా ఇప్పటికే పలుచోట్ల పూర్తి
నేడు ఒంగోలు, రేపు మార్కాపురంలో..
సంస్థాగతంపై అధిష్ఠానం దృష్టి

ఒంగోలు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పార్టీ సంస్థాగత నిర్మాణంపై అధిష్ఠానం ప్రత్యేక దృష్టిసారించడంతో జిల్లాలో పార్టీ ఆదేశాలతో టీడీపీ వివిధ స్థాయిల్లోని బాధ్యులు ప్రమాణ స్వీకారోత్సవాలు జరుగుతున్నాయి. నియోజకవర్గం యూనిట్‌గా ఒకే విడత వందలాది మంది నూతన నాయకులు పదవుల బాధ్యతలు స్వీకరిస్తున్నారు. రెండు రోజులుగా జిల్లా అంతటా కోలాహలంగా ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. కడప మహానాడు నుంచి టీడీ పీ అధిష్ఠానం గ్రామ, బూత్ స్థాయి నుంచి పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక దృష్టిసారించిన విషయం విదితమే. క్షేత్రస్థాయిలోని బూత్, యూనిట్, క్లస్టర్ కన్వీనర్‌ల వ్యవస్థను పటిష్ఠం చేయడంతోపాటు మండల, గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాలకు కమిటీల నియామకంలో మార్పులు చేశారు. గతంలో వరుసగా మూడుసార్లు ఆ బాధ్యతలతో పనిచేసిన వారిని తప్పించి కొత్తవారికి అవకాశంతోపాటు సామాజికవర్గాల సమతుల్యంను పాటిస్తూ నూతన కమిటీలను పొందుపర్చారు. తద్వారా వివిధ స్థాయిల్లో చాలాచోట్ల అత్యధికులు కొత్త వారు బాధ్యతల్లోకి రాగా పదవీ స్వీకరణ కూడా అధిష్ఠానం నిర్ధిష్ట నమూనాలో నిర్వహించాలని ఆదేశించింది.

సామూహికంగా.. పండగలా..

నియోజకవర్గం యూనిట్‌గా ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే లేదా ఇన్‌చార్జీ పర్యవేక్షణలో ఆ పరిధిలోని బూత్ స్థాయి నుంచి మండల లేదా పట్టణ అధ్యక్షుల వరకు ఒకేసారి, ఒకేచోట సామూహికంగా ప్రమాణ స్వీకారం చేసేలా ఏర్పాటు చేశారు. తదనుగుణంగా రెండురోజుల నుంచి నియోజకవర్గాల వారీ కార్యక్రమాలు జరుగుతుండగా అవి వందలాది మంది పార్టీ శ్రేణులతో కోలాహలంగా సాగుతున్నాయి. జిల్లాలో తొలుత ఈనెల 11న ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ కార్యక్రమం ఎమ్మెల్యే బీఎన్.విజయకుమార్ నేతృత్వంలో ఒంగోలులో జరగ్గా 12న కొండపిలో మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య నేతృత్వంలో జరిగింది. అలాగే గురువారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నేతృత్వంలో కనిగిరి, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి నేతృత్వంలో గిద్దలూరు, టీడీపీ ఇన్‌చార్జీ ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో వైపాలెం నియోజకవర్గంలో, టీడీపీ దర్శి ఇన్‌చార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో దర్శి నియోజకవర్గ ప్రమాణస్వీకారోత్సవాలు జరిగాయి. ఇక మిగిలిన వాటిలో చూస్తే ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నేతృత్వంలో 14వతేదీన ఒంగోలులో, అలాగే ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నేతృత్వంలో మార్కాపురం నియోజకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం 15వతేదీన జరగనుంది.



మేదరమెట్లలో ప్రమాణస్వీకారం చేస్తున్న కొరిశపాడు మండల టీడీపీ కమిటీ నేతలు

టీడీపీ కొరిశపాడు మండల కమిటీ ప్రమాణ స్వీకారం

మేదరమెట్ల, నవంబరు13(ఆంధ్రజ్యోతి): ఇటీవల నూతనంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ కమిటీల ప్రమాణ స్వీకారం మేదరమెట్లలోని ఓ ప్రైవేట్ కల్యాణమండపంలో జరిగింది. గురువారం పార్టీ తరఫున పరిశీలకునిగా హాజరైన జి.తారకరామారావు ఆధ్వర్యంలో మండల, గ్రామ, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల ప్రమాణస్వీకారాన్ని జరిపించారు. మండల పార్టీ అధ్యక్షుడిగా సింబోతు సత్యనారాయణ, ఉపాధ్యక్షునిగా మోపర్తి లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా గండే హెస్కేల్‌తో పాటు చెన్నుపాటి హరిబాబు, మేదరమెట్ల శ్రీనివాసరావు, జాగర్లమూడి వీరాంజనేయులు, పిన్నక శ్రీధర్, మొరవనేని రాంబాబు, చింతం సుబ్బారావు, కరిచేటి రాంబాబు, విజయ్ తదితరులు ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్నారు. టీడీపీ అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషిచేయాలని తారకరామారావు కోరారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నేతృత్వంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు.

అవీ.. ఇవీ



పారిశుధ్య కార్మికురాలితో మాట్లాడుతున్న ప్రకాశం జడ్పీ సీఈవో చిరంజీవి

జడ్పీ సీఈవో విస్తృత పర్యటన

● ఎస్‌డబ్ల్యూపీసీ, పారిశుధ్య నిర్వహణ పరిశీలన

వేటపాలెం(చీరాల), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : వేటపాలెం మండల పరిధిలో గురువారం జడ్పీ సీఈవో బి. చిరంజీవి విస్తృత పర్యటన చేశారు. ఈసందర్భంగా ఎంపీడీవో రాజేష్‌బాబుతో కలిసి కొత్తపేట పంచాయతీలో డీఎల్‌డీవో కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులపై ఆరా తీశారు. అలాగే అక్కయ్యపాలెం ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పారిశుధ్య కార్మికులతో మాట్లాడి చెత్తసేకరణపై వివరాలు సేకరించారు. మండల కార్యనిర్వహణకు సంబంధించి వివరాలను కమిషనరేట్‌కు అందించనున్నట్లు తెలిపారు. అలాగే ప్రజాభిప్రాయం కోసం ఐవీఆర్ఎస్ కాల్స్ వంటివి ఉంటాయని చెప్పారు. వారి వెంట సెక్రటరీలు వెంకటేశ్వర్లు, కట్టా రాణి తదితరులు ఉన్నారు.



బల్లికురవలో మూతపడిన గ్రంథాలయం

మూతపడిన బల్లికురవ గ్రంథాలయం

● కొంతకాలంగా గ్రంథపాలకుడు కరువు

● వారోత్సవాలు లేనట్లే

బల్లికురవ, నవంబరు13(ఆంధ్రజ్యోతి): బల్లికురవలో 1986 నుంచి ఉన్న గ్రంథాలయం నేడు గ్రంథపాలకుడు లేకపోవడంతో మూతపడింది. ప్రజలకు విజ్ఞానాన్ని అందించేందుకు గతంలో ఏర్పాటు చేసిన ఈ గ్రంథాలయం నెలల తరబడి మూత పడి ఉండటంతో పాఠకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. శుక్రవారం నుంచి ప్రభుత్వం అన్ని గ్రంథాలయాలలో వారోత్సవాలు నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చింది. బల్లికురవ గ్రంథాలయంలో మాత్రం వారోత్సవాలు ఈ ఏడాది లేనట్లే అని పాఠకులు అంటున్నారు. రెండేళ్ల క్రితం ఇక్కడ పనిచేస్తున్న గ్రంథపాలకుడు ఉద్యోగవిరమణ చేయటంతో అప్పటి నుంచి కష్టాలు మొదలయ్యాయి. గ్రంథలయానికి సొంత భవనం ఉన్నందున వెంటనే గ్రంథపాలకుడిని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పడమే లక్ష్యం



వివరాలు వెల్లడిస్తున్న దామా నాగేశ్వరరావు

పర్చూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని దేవదాయశాఖ అధికారి దామా నాగేశ్వరరావు అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో నూతన ఆలయాల నిర్మాణాలకు దరఖాస్తు ఆహ్వానంపై ఆయన గురువారం స్థానిక కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. గ్రామాల్లోని ప్రతి కాలనీలో నూతన ఆలయాలు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ఒక్కో ఆలయానికి రూ.10 నుంచి 20 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. అలాగే శాసన సభ్యుడు ఏలూరి సాంబశివరావు ప్రత్యేక దృష్టితో పెద్ద ఎత్తున ఆయా కాలనీల్లో ఆలయాలు నిర్మించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తమకు ఆదేశాలు జారీచేశారన్నారు.

మంత్రి రవికుమార్ ఆదేశాలతో యుద్ధప్రాతిపదికన రహదారి పనులు

తాత్కాలిక మరమ్మతులతో రాకపోకలు పునరుద్ధరణ

అద్దంకి,నవంబరు13(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ ప్రభావంతో అద్దంకి మండలంలో రెండు వాగులు ఉధృతంగా ప్రవహించి తిమ్మాయపాలెం-ఇలపావులూరు ఆర్ అండ్‌బీ రోడ్డులో బ్రిడ్జి, రోడ్డు కొట్టుకుపోయాయి. దీంతో అద్దంకితో మూడు గ్రామాలకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరిశీలన చేసి వెంటనే తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రాకపోకలు పునరుద్ధరించాలని ఆర్ అండ్‌బీ అధికారులను ఆదేశించారు. యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి గురువారానికి రాకపోకలు పూర్తిస్థాయిలో పునరుద్ధరించారు. ప్రధానంగా పేరాయపాలెం సమీపంలో దోర్నపువాగుపై బ్రిడ్జితో పాటు రోడ్డు కూడా కోసుకుపోయింది. అదే సమయంలో మోదేపల్లి వద్ద చిలకలేరు వాగుపై రోడ్డు కోసుకుపోయింది. తొలుత మోదేపల్లి వద్ద రోడ్డుకు పడ్డ గండికి పైప్‌కల్వర్టులు ఏర్పాటు చేసి రోడ్డు పోశారు. పేరాయపాలెం వద్ద దోర్నపువాగుపై బ్రిడ్జి కొట్టుకుపోగా, పాత బ్రిడ్జికి తాత్కాలిక మరమ్మతులు, రోడ్డుకు పడ్డ భారీ గండిని కూడా పూడ్చారు. గురువారం నాటికి పనులు పూర్తి కావటంతో రాకపోకలు పునరుద్ధరణ జరిగాయని మోదేపల్లి టీడీపీ నేత నర్రా వీరయ్య తెలిపారు. దీంతో మండలంలోని పేరాయపాలెం, ఉమ్మనేనివారిపాలెం, ధేనువకొండ గ్రామాలకు అద్దంకి వచ్చేందుకు రాకపోకలు ప్రారంభం అయ్యాయి. అద్దంకి నుంచి తాళ్లూరు, గంగవరం నడిచే బస్ సర్వీసులు పునరుద్ధరణకు అవకాశం ఏర్పడింది.



మోదేపల్లి వద్ద చిలకలేరుపై పూర్తయిన పైప్‌కల్వర్టు పనులు



పేరాయపాలెం వద్ద మరమ్మతులు పూర్తయిన తరువాత దోర్నపువాగు వద్ద రోడ్డు

పేదవాడి చెమట నుంచి పుట్టిందే టీడీపీ

నియోజకవర్గ పరిశీలకుడు పఠాన్ సమీమ్‌ఖాన్

అద్దంకి,నవంబరు13(ఆంధ్రజ్యోతి):పేద వాడి చెమట నుంచి పుట్టిన పార్టీ తెలుగుదేశం అని నియోజకవర్గ పరిశీలకుడు పఠాన్ సమీమ్‌ఖాన్ అన్నారు. గురువారం అద్దంకి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో అద్దంకి మండల, పట్టణ కమిటీలతో పఠాన్ సమీమ్‌ఖాన్ ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీకి వెన్నుముక లాంటి వారన్నారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ఖచ్చితంగా గుర్తింపు దక్కుతుందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడిగా మానం మురళీమోహన్‌దాస్, ఉపాధ్యక్షుడిగా గాలం శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శిగా గోగులమూడి రాజశేఖర్, అద్దంకి పట్టణ అధ్యక్షుడుగా అరిగల నాగరాజు,ఉపాధ్యక్షుడిగా దొప్పలపూడి ప్రసాద్, ప్రధానకార్యదర్శిగా యనగండ్ల శ్రీనివాసరావులతో పాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు నాగినేని రామకృష్ణ, చిన్ని శ్రీనివాసరావు, కుందారపు రామారావు, కాకాని అశోక్,ముండూరి మురళీసుధాకర్, కఠారి నాగేశ్వరరావు, బండారుపల్లి శ్రీనివాసరావు, లహరి,పెంట్యాల రామాంజనేయులు, వడ్డవల్లి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



అద్దంకి మండల టీడీపీ కమిటీ చేత ప్రమాణం చేయిస్తున్న నియోజకవర్గ పరిశీలకులు పఠాన్ షమీమ్ ఖాన్



మండల కమిటీతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న టీడీపీ పరిశీలకుడు ప్రసాద్

బల్లికురువలో టీడీపీ మండల, గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారం

బల్లికురవ, : మండల తెలుగుదేశం పార్టీ నూతన కమిటీలతో పాటు గ్రామ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం బల్లికురవలో అంగరంగ వైభవంగా జరిగింది. పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన మండల పరిశీలకులు మన్నం ప్రసాద్ నూతన కమిటీలతో ప్రమాణం చేయించారు. ముందుగా నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా పార్టీ కార్యాలయానికి నేతలు చేరారు. అనంతరం నూతన మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులుగా దూళిపాళ్ల హనుమంతురావు, కత్తి ఆశోకబాబు, ఉపాధ్యక్షుడు యోహోన్‌లతో పాటు అన్ని గ్రామాల కమిటీలు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేవినేని నరేంద్ర, సొసైటీ అధ్యక్షుడు గొట్టిపాటి లక్ష్మయ్య, మాలపాటి వెంకటసుబ్బయ్య, మామిళ్లపల్లి ప్రవీణ్‌కుమార్, డీసీ వైస్ చైర్మన్ కోయ పేరయ్య, నేతలు పాల్గొన్నారు.

గోదాములను పరిశీలించిన ఐసీడీఎస్ పీడీ

● పాడైన సరుకులే పారబోసినట్లు నిర్ధారణ



గోడౌన్లను పరిశీలిస్తున్న ఐసీడీఎస్ పీడీ రాధామాధవి

ఇంకొల్లు, నవంబరు 13,(ఆంధ్రజ్యోతి): ఇంకొల్లు సమీపంలో బుధవారం రోడ్డు పక్కన పడవేసిన చిక్కీప్యాకెట్లు,కోడిగుడ్లపై ప్రచురించిన కథనానికి జిల్లా మహిళా శిశుసంక్షేమ ప్రాజెక్టు డైరెక్టరు రాధామాధవి స్పందించారు. గురువారం ఇంకొల్లులో విచారణ చేపట్టారు.మండలంలోని తాటిపర్తివారిపాలెం గ్రామంలో ఉన్న ఐసీడీఎస్ స్టాక్ గోడౌనును ఆమె పరిశీలించారు.అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన రికార్డులను ఆమె పరిశీలించారు.కేంద్రాలకు సరఫరా సక్రమంగానే సరిగిందని నిర్ధారించారు. ఇంకొల్లు, చినగంజాం, కారంచేడు మండలాలలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే కాంట్రాక్టరు తాటిపర్తివారిపాలెంకు చెందిన బత్తుల శివారెడ్డిని విచారించారు. సరుకులు గడువు అయిపోయిన వాటిని పడవేసినట్లు తేల్చారు. ఈ తనిఖీలలో తహసీల్దారు శ్రీనివాస్,విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు,ఐసీడీఎస్ సీడీపీవో సులోచనారాణి,సూపర్‌వైజర్లు లీలావతి,వాణి పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల పరిశీలన

పంగులూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని పదోతరగతి పరీక్షా కేంద్రాలను పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ శివకుమార్ గురువారం పరిశీలించారు. పంగులూరు, ముప్పవరం పరీక్షా కేంద్రాలను సందర్శించిన శివకుమార్ పరీక్షలనిర్వహణకు పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలు, మౌలిక వసతులు పరిశీలించారు. వీరివెంట ఎంఈవో వీరాంజనేయులు, హెచ్‌ఎంలు సోమేపల్లి శ్రీనివాసరావు, పుచ్చకాయల ప్రసాద్ పాల్గొన్నారు.

మార్టూరులో..

మార్టూరు :మండలంలోని వలపర్ల జడ్పీ హైస్కూల్‌ను గురువారం బాపట్ల పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ కె. శివకుమార్ పరిశీలించారు. 10 వతరగతి పరీక్షలకు సంబంధించి స్కూల్‌లోని వసతులు, ఇన్విజిలేటర్లు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నేడు టీడీపీ మండల, గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారం

పంగులూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి):జె.పంగులూరు మండల, గ్రామ టీడీపీ కమిటీలు, క్లస్టర్ యూనిట్ల ప్రతినిధుల ప్రమాణస్వీకారం శుక్రవారం ఉదయం 9గంటలకు ముప్పవరం పార్టీ కార్యాలయంలో జరుగుతుందని టీడీపీ మండల అధ్యక్షుడు రావూరి రమేష్ తెలిపారు

పురుగు మందు తాగి మహిళ ఆత్మహత్యాయత్నం

బల్లికురవ, నవంబరు13(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంబడిపూడి గ్రామానికి చెందిన వివాహిత కోవూరి సునీత కుటుంబ కలహాల నేపథ్యంలో గురువారం ఎలుకల మందు తాగి అత్మహత్యాయత్నంకు పాల్పడింది. కుటుంబ సభ్యులు ఈవిషయాన్ని గమనించి వెంటనే 108లో వైద్య కోసం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ మహిళ ఆరోగ్యం విషమంగా ఉండటంతో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

వీఆర్ఏ కోటేశ్వరరావు మృతి

పంగులూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని చినమల్లవరం గ్రామ వీఆర్ఏ కొప్పోలు కోటేశ్వరరావు(60) బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ సింగారావు గురువారం కోటేశ్వరరావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించిన తహసీల్దార్ సింగారావు కోటేశ్వరరావు మట్టిఖర్చులకు రూ. 10వేల నగదును అందజేశారు. వీరివెంట వీఆర్‌వో బుల్లియ్య పాల్గొన్నారు.

రోడ్ల వెంబడి వ్యర్థాలు వేయకుండా ప్రజలకు అవగాహన

బల్లికురవ, నవంబరు13(ఆంధ్రజ్యోతి): గ్రామాలలో రోడ్ల వెంబడి వ్యర్థాలు వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో కుసుమకుమారి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గురువారం బల్లికురవ - చెన్నుపల్లి రోడ్డులో చెరువు వద్ద రోడ్డు వెంబడి ఉన్న వ్యర్థాల తొలగింపు పనులను ఎంపీడీవో పరిశీలించారు. చెత్త సంపద కేంద్రాలు ఉన్న గ్రామాలలో రిక్షాల ద్వారా చెత్తను ప్రతి ఇంటి నుంచి సేకరించి అక్కడ పడవేయాలన్నారు. ఈ పరిశీలనలో పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం, టీడీపీ నాయకులు గొట్టిపాటి కిషోర్, గంగవరపు కాశీరావు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించాలి

చినగంజాం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించాలని, గ్రామాల్లోని ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలని ఎంపీడీవో కె.ధనలక్ష్మి గ్రామ కార్యదర్శులకు సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశపు హాల్‌లో పచ్చదనం, పరిశుభ్రత, ఆర్‌జీఎస్‌ఏ వార్షిక యాక్షన్ ప్లాన్ 2025-2026పై మండల పరిధిలోని గ్రామ సర్పంచ్‌లకు, కార్యదర్శులకు గురువారం జరిగిన శిక్షణలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించు విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో అన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారి సీ.హెచ్.పూర్ణచంద్రరావు, పంచాయతీ రాజ్ ఏఈ డి.దాసు, ఇన్‌చార్జ్ డిప్యూటీ ఎంపీడీవో కే.అంజయ్య, చినగంజాం గ్రామ సర్పంచ్ రాయని ఆత్మారావు, సంతరావూరు ఉపసర్పంచ్ మేడ నరసింహారావు,కడవకుదురు కార్యదర్శి పి.శ్రీనివాసరావు, మండల పరిధిలోని గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.



శిక్షణలో మాట్లాడుతున్న ఎంపీడీవో ధనలక్ష్మి

గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలి

అద్దంకి,నవంబరు13(ఆంధ్రజ్యోతి):గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆశాఖ అధికారిణి వసుంధరాదేవి అన్నారు. స్థానిక బంగ్లా రోడ్డులో ఉన్న గ్రంథాలయం లో గురువారం వారోత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అద్దంకిలో 70 సంవత్సరాలుగా గ్రంథాలయం అద్దె భవనంలో నడుస్తుందని, ప్రస్తుతం మంత్రి రవికుమార్ ప్రత్యేక చొరవ తో భవన నిర్మాణం ప్రారంభమైనందున వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పురావస్తు పరిశోధకుడు జ్యోతి చంద్రమౌళి, మన్నం త్రిమూర్తులు, సుగుణరావు, అలహరి హరిబాబు, తాళ్లూరి బాబురావు తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయ వారోత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సాహితీ సంస్థల ప్రతినిధులు

కరపత్రాల ఆవిష్కరణ

అద్దంకి,నవంబరు13(ఆంధ్రజ్యోతి):ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర 15 వ మహాసభలు ఈనెల 15,16 తేదీలలో ఒంగోలులో జరగనున్న నేపథ్యంలో విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆదాం, ఉసురుపాటి శామ్యూల్,దాసరి వీరయ్య, మున్నంగి కోటేశ్వరరావు,ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

మార్టూరు,నవంబరు13(ఆంధ్రజ్యోతి): మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వై. శ్రీనివాసరావు గురువారం ఓప్రకటనలో తెలిపారు.

ఐదుగంటల పాటు నిలిచిన విద్యుత్ సరఫరా

● అర్ధరాతి శ్రమించిన విద్యుత్ సిబ్బంది

● డీఈఈ పర్యవేక్షణలో సాగిన పనులు



అర్ధరాత్రి సమయంలో క్రేన్ సహాయంతో విద్యుత్ తీగలను కలుపుతున్న విద్యుత్ సిబ్బంది

మార్టూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మార్టూరు పట్టణంతో పాటు మండలంలోని రాజుపాలెం, డేగరమూడి, బల్లికురవమండలంలోని కె రాజుపాలెం గ్రామాలకు బుధవారం రాత్రి 7 గంటల సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అరగంట లేదా గంట తర్వాత విద్యుత్ వస్తుందని ప్రజలందరూ బావించారు. కానీ రెండు గంటలైనా విద్యుత్ రాలేదు. ఎట్టకేలకు రాత్రి 12 గంటల సమయంలో మార్టూరు పట్టణంతో పాటు మిగిలిన గ్రామాలకు విద్యుత్ సరఫరా జరిగింది. అందుకు ఐదు గంటలు సమయం పట్టింది. మార్టూరు సబ్ డివిజన్ పరిధిలో 132 కెవి సబ్ స్టేషన్,రాజుగారిపాలెం రోడ్‌లో ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద, హర్షనర్సరీ వద్ద,మరో చోట 33 కేవీ విద్యుత్ లైన్ కండక్టర్‌లు తెగిపోయాయి. ఒకే సారి 4 చోట్ల విద్యుత్ లైన్‌లు తెగిపోవడంతో సడన్‌గా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించే చర్యలను సబ్ డివిజన్ డీఈఈ ఎం. సురేంద్రబాబు చేపట్టారు. ఆయన స్వయంగా ఏఈ బి.వీరాంజనేయులు,లైన్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య,లైన్ మెన్ గుంటూరు సుబ్బారావు,11 మంది సబ్ స్టేషన్ సిబ్బందితో ప్రత్యేకంగా క్రేన్‌ను,ట్రాక్టరును తెప్పించి తెగిపడిన లైన్లను పునరుద్ధరించి విద్యుత్‌ను సరఫరా చేశారు.



గ్రానైట్ పరిశ్రమల యజమానులతో మాట్లాడుతున్న కెనరా బ్యాంకు ఏజీఎం వరప్రసాద్

పరిశ్రమలకు పెద్ద ఎత్తున రుణాలు

● కెనరా బ్యాంకు ఏజీఎం వరప్రసాద్

బల్లికురవ, నవంబరు13(ఆంధ్రజ్యోతి): పరిశ్రమల ఏర్పాటుకు పెద్ద ఎత్తున రుణాలను అందించేందుకు కెనరా బ్యాంకు సిద్ధంగా ఉందని ఆ శాఖ విజయవాడ సర్కిల్ కార్యాలయ ఏజీఎం వరప్రసాద్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని వేమవరం గ్రామం వద్ద ఉన్న లలిత ఇండస్ట్రీస్‌లో గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానులతో కెనరా బ్యాంకు అధికారులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఫ్యాక్టరీల యజమానుల సంఘం తరపున అధ్యక్షుడు చిట్టిపోతు మస్తానయ్య వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏజీఎం మాట్లాడుతూ వేమవరం పరిధిలో ఉన్న నూతన ఫ్యాక్టరీలకు రూ. 20 కోట్ల రుణాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సులభ్ ఇన్‌చార్జి శ్యామలా, డీఎం జానీ, ఫ్యాక్టరీల యజమానులు పాల్గొన్నారు.



పాలిథిన్ కవర్లతో తయారు చేసిన ప్రత్యేక గౌనులో బాలిక



న్యూస్ పేపర్లతో తయారు చేసిన ప్రత్యేక గౌనులో బాలిక

ఫ్యాన్సీడ్రస్ పోటీలలో అలరించిన బాలికలు

మార్టూరు,నవంబరు13(ఆంధ్రజ్యోతి): బాలలదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మార్టూరులోని రాయల్‌స్కూల్‌లో బాల బాలికలకు ఫ్యాన్సీడ్రస్ పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు బాల బాలికలు ప్రత్యేక అలంకరణలతో,వివిధ వేషధారణలతో అందరినీ అలరించారు.అయితే వారిలో 3 వతరగతి ఇంగ్లీషు మీడియం చదువుతున్న బాలిక ఎస్‌కె నఫీసా మాహిన్ పాలిథిన్ కవర్లతో ప్రత్యేకంగా తయారుచేసిన గౌనును, 5 వతరగతి ఇంగ్లీషు మీడియం చదువుతున్న బాలిక ఎస్‌కె సనాఫర్హత్ న్యూస్ పేపర్లతో ప్రత్యేకంగా తయారుచేసిన గౌనును ధరించి పోటీలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ పేరం రవీంద్రబాబు మాట్లాడుతూ విభిన్నమైన ఆలోచనలతో,మనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా ఫ్యాన్సీడ్రస్ పోటీలలో చిన్నారుల వేషధారణలు వారి మనస్సుల్లో జీవితాంతం మెదులుతూనే ఉంటాయన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పర్చూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మద్యం మత్తులో ఎలుకల మందుతిన్న వ్యక్తి గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. పర్చూరు శ్రీ సాయిబాబా ఆలయ సమీపంలో నివాసం ఉంటున్న మాచినేని నారాయణ(60) ఈనెల 9న తన నివాసంలో ఎలుకల పేస్టు తిని 108కు ఫోన్‌చేశాడు. వెంటనే అతన్ని పర్చూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉంటంతో ప్రాథమిక చికిత్స అనంతరం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

వేటపాలెం రైల్వేస్టేషన్‌లో కేబుల్ వైర్లు దగ్ధం



కాలిపోతున్న కేబుల్ వైర్లు

వేటపాలెం(చీరాల), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : వేటపాలెం రైల్వే స్టేషన్‌కు సంబంధించి పాడయిన కేబుల్ వైర్లకు గురువారం రాత్రి మంటలు అలుముకుని వ్యాపించాయి. ఈక్రమంలో పెద్ద ఎత్తున పొగలు, మంటలు చెలరేగడంతో స్థానికులు, రైల్వే సిబ్బంది కలిసి వాటిని అదుపు చేశారు. అయితే మంటలు ఎలా జరిగాయన్నది తెలియరాలేదు. అయితే దీనిపై రైల్వే, జీఆర్పీ పోలీసులను వివరణ కోరగా, ఘటన రైల్వే పరిధి కాదని స్పష్టం చేశారు


నేడే బ్రహ్మాండమైన విడుదల




కీర్తన	- గుంటూరు
హరిహర మహల్	- గుంటూరు
మైత్రి ఫోనెక్స్ మాల్	- గుంటూరు
గోరంట్ల సినిమాస్	- గుంటూరు
ఆశ	- తెనాలి
సురేష్ మహల్	- చీరాల

గుంటూరు	: నాజ్‌థియేటర్	రేపల్లె	: రాజ్యలక్ష్మీ
గుంటూరు	: హరిహరమహల్	బాపట్ల	: విజయకృష్ణ
గుంటూరు	: సినీప్రైమ్	పొన్నూరు	: శ్రీలక్ష్మీ
గుంటూరు	: సినీస్క్వేర్	వినుకొండ	: కీర్తి
గుంటూరు	: ఫోనిక్స్‌మాల్ (మైత్రి)	పిడుగురాళ్ళ	: అశ్విని
గుంటూరు	: వి.ప్లాటినో	సత్తెనపల్లి	: లక్ష్మీథియేటర్
గుంటూరు	: జె.ఎల్.ఈ.సినిమాస్	అద్దంకి	: వి.ఎస్.ఎస్.థియేటర్
ఒంగోలు	: గోరంట్లసినిమాస్	టంగుటూరు	: వెంకటేశ్వర
ఒంగోలు	: రవిప్రియామాల్	చీమకుర్తి	: కె3కెసినిమాస్
తెనాలి	: సంగమేశ్వర థియేటర్		
నరసరావుపేట	: లక్ష్మీనరసింహాడీలక్స్		
నరసరావుపేట	: గీతామల్టీప్లెక్స్		
చీరాల	: సురేష్‌మహల్		
మంగళగిరి	: ఊర్వశిథియేటర్		
మాచర్ల	: వెంకటేశ్వరథియేటర్		

రాణా దగ్గుపాటి, దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ నటించిన రియల్ స్టోరీ



SPIRIT MEDIA AND WAYFARER FILMS PRESENT
DULQUER SALMAAN IN
కాంత నేడే విడుదల
WRITTEN & DIRECTED BY SELVAMANI SELVARAJ



'సోమశిల'కు తగ్గిన వరద

అనంతసాగరం నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయానికి ఇన్‌ఫ్లో తగ్గింది. బుధవారం 9012 క్యూసెక్కుల నీరు వస్తుండగా, గురువారానికి 7,844 క్యూసెక్కులకు పడిపోయింది. ఇక డ్యాంలో 72.541 టీఎంసీల నీరు నిల్వ ఉంది. దిగువ ఉత్తర కాలువకు 50, కండలేరుకు 560 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.

● **రాపూరు :** కండలేరు డ్యాం సామర్థ్యం 68 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 58.28 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఏఈ అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమశిల నుంచి 600 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 800 క్యూసెక్కుల నీరు బయటకు వదులుతున్నట్లు పేర్కొన్నారు.



నెల్లూరులోని 35/1 సచివాలయంలో రికార్డులు తనిఖీ చేస్తున్న కమిషనర్ నందన్



సంగం -1 సచివాలయంలో హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేస్తున్న ఎమ్పీడీవో షాలెట్

ఎవరు.. ఎక్కడున్నారు!?

- సచివాలయాలపై కార్యాచరణకు కదిలిన అధికార యంత్రాంగం
- సిబ్బంది గైర్హాజరుపై కలెక్టర్ హిమాన్షు శుక్లా సీరియస్
- ఉదయాన్నే జిల్లా, మండల అధికారులతో టెలీకాన్ఫరెన్స్
- ప్రత్యేక బృందాలతో జిల్లావ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు
- 260 సచివాలయాల్లో 84 మంది గైర్హాజరు.. షోకాజ్ నోటీసుల జారీ

నెల్లూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రజ్యోతి కథనాలు అధికార యంత్రాంగాన్ని కదిలించింది. పాలనా వ్యవస్థను ప్రజలకు మరింత దగ్గరగా తీసుకురావాలనే ఉద్దేశంతో నెలకొల్పిన సచివాలయాల వ్యవస్థ, సేవలపరంగా గాడితప్పుతోందన్న విషయాన్ని ఆధారాలతో సహా గురువారం ప్రచురించింది. జిల్లావ్యాప్తంగా సచివాలయాల పనితీరును పాలకులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావడానికి క్షేత్రస్థాయిలో ఆంధ్రజ్యోతి బృందం సచివాలయాలను సందర్శించింది. సచివాలయాల పనితీరులో ఉన్న లోపాలను, సిబ్బందిలో లోపించిన జవాబుదారీతనాన్ని సున్నితంగా అధికారులు, ప్రజల ముందుకు తీసుకొచ్చింది. 'ఆరుగురికి ఇద్దరు' అనే శీర్షికన జిల్లా సంచికలోనూ, 'సచివాలయ పాలన పట్టాలెక్కించాలి' శీర్షికన ప్రధాన సంచికలోనూ కథనాలు ప్రచురితం కావడంతో జిల్లా పాలనా యంత్రాంగంలో పెద్ద కదలిక తీసుకొచ్చింది. ఈ కథనాలపై కలెక్టర్ హిమాన్షు శుక్ల తీవ్రంగా స్పందించారు.



సీతారామపురంలో..

● **రంగంలోకి 70 బృందాలు**

గురువారం ఉదయం 7 గంటలకే టెలీకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా, మండల స్థాయి అధికారులతో మాట్లాడారు. సచివాలయాల వారీగా (మిగతా 8లో..)

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కిడ్నీ వ్యాధుల గుర్తింపునకు
కదిలిన యంత్రాంగం

నెల్లూరురూరల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి) : కిడ్నీ వ్యాధులు ఎందుకు వస్తున్నాయి? వాటి మూలాలు ఎక్కడున్నాయి? తెలుసుకునేందుకు ప్రభుత్వ యంత్రాంగం కదిలింది. నెల్లూరురూరల్‌లోని కొమ్మరపూడి, కొత్తవెల్లంటి గ్రామాలలో మంచినీటి నమూనాలను గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం అధికారులు బుధ, గురువారాల్లో సేకరించారు. ఈ నెల 10వ తేదీన ఈ గ్రామాలపై ఆంధ్రజ్యోతి ప్రచురించిన 'ఆ.. ఊళ్లకు కిడ్నీ జబ్బు' శీర్షికతో అధికారుల్లో కదలిక వచ్చింది. ఈ మేరకు నివాసాల్లోని పంచాయతీ కొళాయిలు, తాగునీటి ట్యాంకులు, మినరల్ వాటర్ ప్లాంట్ల వద్ద నీటి నమూనాలను సేకరించారు. వాటిని పరీక్షలకు పంపి నీటిలో కిడ్నీ వ్యాధులకు దోహదపడే అంశాలేమైన ఉన్నాయోనన్న కోణంలో విశ్లేషణ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అటు వైద్య, ఆరోగ్య శాఖ కూడా కిడ్నీ వ్యాధుల వ్యాప్తిపై క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేస్తోంది.



కొమ్మరపూడిలో నీటి నమూనాలు సేకరిస్తున్న అధికారి

పీఎంశ్రీ పాఠశాలల అభివృద్ధికి
రూ.1.91 కోట్లు విడుదల

నెల్లూరు (విద్య), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : విద్యారంగం ఉన్నతిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పీఎంశ్రీ పాఠశాలల్లో అభివృద్ధి పనులకు రూ.1.91 కోట్ల విడుదల చేసిందని సమగ్రశిక్ష ఏపీసీ వెంకట సుబ్బయ్య తెలిపారు. నగరంలోని జిల్లా విద్యాశాఖలోని సమగ్రశిక్ష కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. జిల్లాలో 46 స్కూల్స్ పీఎంశ్రీ పథకం కింద ఉన్నాయని, వీటిలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులన్నీ పూర్తి చేసి సిద్ధం చేయగా ఈ ఏడాది ఆరు అంశాలకు సంబంధించి జరుగుతున్న పనులకు నిధులను విడుదల చేశారన్నారు. తాజాగా 7వ విడతగా మరో 4 పాఠశాలల్లో 29 పనులకు సంబంధించి రూ.1.91 కోట్లు విడుదలయ్యాయన్నారు. ఈ నిధులతో అల్లూరు మండలంలోని అల్లూరుపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బయాలజీ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ గది, లైబ్రరీ, ప్లేఫీల్డ్‌లు, టీపీగూడూరు మండలం కోడూరులోని ఏపీడబ్ల్యూఆర్ఎస్ పాఠశాలలో కంప్యూటర్ గది, లైబ్రరీ, ప్లేఫీల్డ్‌లను నిర్మిస్తామన్నారు. అలాగే సంగంలోని ఏపీడబ్ల్యూఆర్ఎస్ పాఠశాలలో కెమిస్ట్రీల్యాబ్, ప్లేఫీల్డ్‌లను, ఉలవపాడులోని వీరేపల్లి ఏపీ మోడల్ స్కూల్‌లో అదనపు తరగతిగదులు, ప్లేఫీల్డ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ పనులన్నీ వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.



నగరంలోని గిరిజన సంక్షేమ హాస్టల్‌లో భోజనం రుచి చూస్తున్న కాంతారావు

హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కాంతారావు
- ప్రజలకు ఇబ్బందులు రానీయొద్దంటూ ఆదేశాలు

8

సామాజిక మాధ్యమాలు, సమాజంలో చోటు చేసుకుంటున్న పలు సంఘటనలు, ఆకతాయిల వేధింపులతో మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇవన్నీ ఎవరికీ చెప్పుకోలేక వారిలో వారే మానసికంగా కుమిలి పోతున్నారు. కొందరు మహిళలు గృహ హింసకు గురవుతున్నారు. మహిళలు ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారం చూపే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఇబ్బందులకు గురవుతున్న మహిళల కోసం జెండర్ రిసోర్స్ సెంటర్ (జీఆర్‌సీ)లను ఏర్పాటు చేయిస్తోంది.

- నెల్లూరు (హరనాథపురం, ఆంధ్రజ్యోతి)



అతివకు అండగా..

- జిల్లాలో జెండర్ రిసోర్స్ సెంటర్లు
- మహిళా సమస్యలకు పరిష్కార కేంద్రాలివి
- తొలిగా 8 మండలాల్లో ఏర్పాటు.. త్వరలో జిల్లావ్యాప్తంగా

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా ప్రతినిధులే జెండర్ రిసోర్స్ సెంటర్లను నిర్వహిస్తారు. కోవూరు, గుడ్లూరు, వెంకటాచలం, పొదలకూరు, కావలి, కలిగిరి, ఆత్మకూరు, రాపూరులలో ఈ నెల 20వ తేదీలోగా వీటిని ఏర్పాటు చేయనున్నారు. త్వరలో జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ ఏర్పాటు చేయనున్నారు. ఈ సెంటర్ల ద్వారా ఇబ్బందులు పడుతున్న, ఇబ్బందులకు గురైన మహిళలను గుర్తించి, వారికి తామున్నామంటూ భరోసా కల్పిస్తారు. తగిన న్యాయం చేస్తారు. ఇబ్బందులకు గురిచేస్తున్న వారికి శిక్ష పడేలా అన్నీ చర్యలు తీసుకుంటారు. అంతేగాక బాధిత మహిళలకు జీఆర్‌సీలలో ఒకటి రెండు రోజుల పాటు వసతి కల్పిస్తారు.

● **ఒక్కో కేంద్రానికి రూ.5 లక్షలు**

ఒక్కో జీఆర్‌సీ నిర్వహణ కోసం రూ.5లక్షల వంతున మంజూరు చేసింది. ఈ నిధులతో మూడేళ్లపాటు సెంటర్‌ను నిర్వహిస్తారు. అంతేగాక ఒక్కో పొదుపు సంఘంలోని ఒక్కో మహిళ నుంచి సంవత్సరానికి రూ.12 వసూలు చేసి, ఓ నిధిలా ఏర్పాటు చేస్తారు. ఆ సొమ్ముతో మూడేళ్ల తర్వాత జీఆర్సీ నిర్వహణకు ఖర్చు చేస్తారు.



అందే సేవలు ఇలా..

- జీఆర్‌సీలకు వచ్చే మహిళలకు లైంగిక, వరకట్న వేధింపులు, ఇతర సమస్యలపై కౌన్సెలింగ్ ఇస్తారు.
- వేధింపులకు అడ్డుకట్ట వేయటం, వేదిస్తున్న వారికి శిక్ష పడేలా చేయటం
- బాల్య వివాహాలను అరికట్టడం
- మహిళలలో నాయకత్వ లక్షణాలపై అవగాహన, నిర్ణయాధికారం కల్పించడం
- హింసలేని జీవితాన్ని అందించడం
- మహిళలకు సమాన పనికి సమాన వేతనం అందేలా చూడటం
- ఆస్తి హక్కులో వాటా వచ్చేలా చూడటం
- పోషకాహారం అందేలా చూడటం
- బాలికలను ఉన్నత విద్యను అభ్యసించేలా చేసి, వారు మంచి ఉద్యోగాలు సాధించేలా ప్రోత్సహించటం

● **జీఆర్సీలలో సీఆర్పీలు**

మండల స్థాయి జెండర్ రిసోర్సు సెంటర్లలో ఇద్దరు క్లస్టర్ రిసోర్సు పర్సన్స్ ఉంటారు. గ్రామస్థాయిలో సోషల్ యాక్టివ్ కమిటీలు ఉంటాయి. ఈ కమిటీ సభ్యులతో మండల స్థాయి కమిటీని ఎన్నుకుంటారు. మండల స్థాయి కమిటీలో చైర్మన్, కార్యదర్శి, కోశాధికారి ఉంటారు. పొదుపు సంఘాల్లో బాగా చదువుకున్న, సమాజిక సేవా భావమున్న వారిని ఈ కమిటీలకు ఎంపిక చేస్తారు.

జీఆర్సీలలో సాయం పొందొచ్చు



ఏదైనా సమస్య ఉంటే మహిళలు జెండర్ రిసోర్సు సెంటర్లలో సంప్రదించవచ్చు. పొదుపు సంఘాల మహిళలే కాదు, ఎవరైనా ఈ కేంద్రాలను ఆశ్రయించి సాయం పొందవచ్చు. ప్రస్తుతం జిల్లాలో మూడు ప్రాంతాలలో ఈ సెంటర్లు ఏర్పాటు అయ్యాయి. మిగిలిన చోట్ల కూడా ఏర్పాటు చేయిస్తాం. బాధిత మహిళకు తక్షణ పరిష్కారం అందేలా ఈ సెంటర్ల ద్వారా చర్యలు తీసుకుంటారు.

- వి. నాగరాజ కుమారి,
ప్రాజెక్టు డైరెక్టర్, డీఆర్‌డీఏ

భయోబెటిస్

- ఆందోళన కలిగిస్తున్న మధుమేహం
- జిల్లాలో 5 లక్షల మందికిపైగా వ్యాధిగ్రస్థులు
- వారిలో చిన్నారులు 30వేల మంది
- అందుబాటులో ఎన్నో ఆధునిక మందులు
- ప్రతి నెల రూ.5 కోట్లకుపైగా ఖర్చు
- నేడు ప్రపంచ మధుమేహ నివారణ దినం

చక్కెర వ్యాధి... తియ్యగా జనాలను చంపేస్తోంది. అతిగా తిన్నా అసలు తినకపోయినా ఒంట్లో విజృంభిస్తుంది. ఏదిపడితే అది ఆరగిస్తే అమాంతం పెరిగి అలజడి రేపుతుంది. మేల్కొని ముందుగానే జాగ్రత్త పడకపోతే మెల్లమెల్లగా జడలువిప్పుతూ శరీరంలోని మిగిలిన అవయవాలను నిర్వీర్యం చేసేస్తుంది.



ఈ మధుమేహం జిల్లా వాసులను కలవర పెడుతోంది. మారుతున్న ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవటం వంటి కారణాల వల్ల డయాబెటీస్ ప్రబలుతోందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అవగాహన లోపం, నిర్లక్ష్యంతో ఎంతో మంది మధుమేహులు చివరకు అవయవాలు దెబ్బతిని ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. జిల్లాలో రమారమి 27 లక్షల మంది జనాభా ఉండగా వారిలో 5 లక్షల మందికిపైగా మధుమేహ రోగులు ఉన్నారంటే దీని తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు వీరిలో 30 వేల మంది చిన్న పిల్లలు ఉండటం గమనార్హం. మరో లక్ష మంది వరకు వ్యాధికి చేరువలో ఉన్నట్లు వైద్యుల అంచనా. జిల్లాలో 12 ఏళ్ల క్రితం వేల సంఖ్యలో ఉన్న వ్యాధిగ్రస్తులు ప్రస్తుతం లక్షలకు చేరటం ఆందోళనకరం.

- సమగ్ర కథనం 8లో..



అళ్వార్.. అదుర్స్!

- వలేటివారిపాలెంలో కొత్త రకం పంట సాగు
- 80 ఎకరాలలో సాగు చేపట్టిన రైతు రెడ్డయ్య

సింగపూర్ టూర్‌కు ముగ్గురు టీచర్ల ఎంపిక

- అధునాతన విద్యపై అధ్యయనం
- 27 నుంచి పర్యటన

వామ్మో చలి.. వాన

- వాతావరణంలో అనూహ్య మార్పు
- నెల్లూరు నగరంలో అక్కడక్కడా వర్షం



8 లో..

సాగునీటిని పొదుపుగా వాడండి. ప్రాజెక్టుల్లో నీరు ఉంది కదా అని ఇష్టానుసారం విడుదల చేయవద్దు. ఒక టీఎంసీతో కనీసం 10 వేల ఎకరాలు పండించేలా చర్యలు తీసుకోవాలి. గత ప్రభుత్వంలో నీటిని దుర్వినియోగం చేసినట్లుగా ఇప్పుడు అధికారుల పనితీరు ఉంటే చర్యలు తప్పవు. చివరి ఎకరా వరకూ రైతులకు ఇబ్బందులు కలగకుండా నీరు అందించాలి.

- ఇటీవల జరిగిన ఐఏబీ సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేల మాటలివి

ప్రాజెక్టులు, కాలువల మీద నీటి యాజమాన్యం చేసేందుకు సిబ్బంది లేరు. కీలకమైన లస్కర్లను ఇప్పటికీ నియమించలేదు. ఏ కాలువ కింద ఎప్పుడు గేట్లు ఎత్తాలి? ఎప్పుడు దించాలి? అన్న విషయాలను రైతులు ఎవరికి చెప్పుకోవాలో తెలియదు. నీటి లెవల్స్ చూసుకునే వారు లేకపోవడంతో నెల్లూరు బ్యారేజీ నుంచి నీరు వృథాగా సముద్రంలోకి వెళుతుండగా, సర్వేపల్లి కాలువకు మట్టం పడిపోయింది.

- ఇదీ క్షేత్రస్థాయి పరిస్థితి



నీటి యాజమాన్యం ఎలా!?

- ఈ ఏడాదీ లస్కర్ల నియామకం లేనట్టే!
- అనుమతులు మంజూరు చేయని ప్రభుత్వం
- పెండింగ్ వేతనాలతో అనధికార విధులకూ అనాసక్తి
- బ్యారేజీల వద్ద పడిపోతున్న కాలువల లెవల్స్

నెల్లూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : సాగునీటి యాజమాన్యంలో కీలకమైన లస్కర్ల వ్యవస్థకు పట్టిన గ్రహణం వీడటం లేదు. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన పొరపాటు ఇంకా కొనసాగుతూనే ఉంది. గడిచిన మూడేళ్లుగా లస్కర్లు లేకుండానే సాగు జరుగుతోంది. ఈ ప్రభావం రైతాంగంపై తీవ్రంగా పడుతోంది. ముఖ్యంగా చివరి ఆయకట్టు రైతులు నీటి కోసం కాలువలపై కాపలా కాయాల్సిన దుస్థితి నెలకొంటోంది. ప్రతీ సీజన్‌లోనూ అనధికారికంగా ఇరిగేషన్ అధికారులు కొంతమంది లస్కర్లను నియమించుకొని నెట్టుకొస్తున్నారు. వీరికి వేతనాలు కూడా ఇవ్వకపోతుండటంతో వారు కూడా కాలువలపైకి అలా వచ్చి ఇలా వెళ్లిపోతున్నారు. కొన్ని కాలువలపై రైతులే షట్టర్లు ఎత్తి, దించుకోవాల్సి వస్తోంది. ప్రస్తుతం రబీ సీజన్ ప్రారంభం కాగా పూర్తి ఆయకట్టులో సాగుకు నీటి కేటాయింపులు జరిపారు. కానీ ఇంతవరకూ లస్కర్ల నియామకానికి అనుమతులు మంజూరు చేయలేదు.

● **అనుమతి రావడం లేదు**

ప్రకృతి సహకరించడం, ప్రాజెక్టుల్లోకి పుష్కలంగా నీరు చేరడంతో ఈ ఏడాది పూర్తి ఆయకట్టుకు నీటి కేటాయింపులు జరిపారు. సోమశిల, కండలేరు జలాశయాల కింద 7.30 లక్షల ఎకరాల ఆయకట్టు సాగు జరగనుంది. ఈ సమయంలో లస్కర్ల అవసరం చాలా ఉంది. కానీ వైసీపీ ప్రభుత్వంలో జరిగిన తప్పే ఇప్పుడూ జరుగుతోంది. 2022 నుంచి జిల్లాలో ఉన్న 223 మంది లస్కర్లను తొలగించారు. అప్పటి నుంచి రైతాంగం, ఇరిగేషన్ అధికారులు ప్రతీ సీజన్‌లోనూ తంటాలు పడుతూ నీటి యాజమాన్యం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గతేడాది లస్కర్ల నియామకానికి ప్రతిపాదనలు పంపినా అనుమతులు లభించలేదు. అనుమతులు లేకపోవడంతో గడిచిన మూడు సీజన్లకు సంబంధించిన సుమారు రూ.3 కోట్ల వేతనాలు లస్కర్లకు బకాయిలు ఉన్నాయి. అయితే ఈ ఏడాది కూడా లస్కర్ల నియామకానికి అనుమతులు రాలేదు. ప్రతీ జిల్లాస్థాయి సమావేశంలో ఈ లస్కర్ల అంశాన్ని ఎమ్మెల్యేలు ప్రస్తావిస్తూ వస్తున్నారు. కానీ ఫలితం మాత్రం ఉండడం లేదు.

ప్రతిపాదనలు పంపాం

లస్కర్ల నియామకానికి సంబంధించి ప్రతిపాదనలు పంపాం. ఇటీవల కొంత వేతనాలు చెల్లించాం. పెండింగ్ వేతనాలు కూడా చెల్లించేందుకు ప్రయత్నిస్తున్నాం. రైతుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని ఓఅండ్ఎం వర్కుల కిందనే లస్కర్లను నియమించుకునేలా సాగునీటి సంఘాలు తీర్మానం చేసుకుంటున్నాయి.

- దేశా నాయక్, ఇరిగేషన్ ఎస్ఈ

● **కడతామన్నా కట్టించుకోరే!**

సాధారణంగా లస్కర్లకు వేతనాలను రైతుల నుంచి వసూలు చేసే శిస్తు ద్వారా చెల్లిస్తుంటారు. అయితే

- మిగతా 7లో..

విలువైన అటవీ సంపదపై
డేగ కన్ను వేయాలి

సీతారామపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): బేస్ క్యాంప్ స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బందితోపాటు అటవీ సిబ్బంది నిత్యం అటవీ ప్రాంతాల్లో పర్యవేక్షిస్తూ విలువైన అటవీ సంపదపై డేగ కన్ను వేయాలని జిల్లా అటవీ శాఖ అధికారి మహబూబ్ బాషా సూచించారు. సీతారామపురం మండలంలోని పండ్రంగి, దేవమ్మచెరువు బీట్‌ల పరిధిలో గల అటవీ ప్రాంతాన్ని ఆయన గురువారం పరిశీలించారు. ఎర్రచందనం వృక్షాల పెరుగుదలతోపాటు స్మగ్లింగ్ కార్యకలాపాలు, ఎర్రచందనం డంప్‌లపై ఆరా తీశారు. అనంతరం దేవమ్మ చెరువు, నారాయణపేట గ్రామాల వద్ద గల ఫారెస్ట్ చెక్‌పోస్టులను తనిఖీ చేసి ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలించిన తర్వాతే పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డీఎఫ్ఓ శ్రీకాంత్‌రెడ్డి, ఎఫ్ఆర్ఓ కుమార్‌రాజా, డీఆర్వో కెవి ప్రసాదు, ఎఫ్‌బీఓలు గౌతమ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



అటవీ ప్రాంతంలో వృక్షాలను పరిశీలిస్తున్న జిల్లా అటవీ శాఖ అధికారి మహబూబ్ బాషా

చికెన్ ధరలు
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	132
స్కిన్ చికెన్	238
స్కిన్‌లెస్	262

కోడిగుడ్ల ధర (100): 600

పోకూరు పశువైద్యశాల భవన నిర్మాణానికి నిధుల మంజూరు

వలేటివారిపాలెం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోకూరు పశువైద్యశాల భవనం పునఃనిర్మాణానికి రూ. 50 లక్షల నిధులు మంజూరయినట్లు పశువైద్యాధికారి సుధాకర్ తెలిపారు. పోకూరులోని పశువైద్యశాల భవనం స్లాబు పెచ్చులూడి వర్షంనీరు భవనంలోకి చేరి మందులు తడిచిపోయి ఇబ్బందులు పడుతున్నారు. గత 40 ఏళ్ల క్రితం నిర్మించిన భవనం శిథిలావస్థకు చేరింది. అంతేగాకుండా వైద్యశాలలో మరుగుదొడ్లు లేక సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వెద్యాధికారి, సిబ్బంది స్థానిక శాసనసభ్యులు నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. వసతులు లేక డాక్టర్, సిబ్బంది పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇంజనీరింగ్ అధికారులచే ప్రతిపాదనలు సిద్ధంచేసి నిధులు మంజూరుకు కృషి చేశారని వెద్యాధికారి సుధాకర్ తెలిపారు.

ఇప్పుడే ఇలా.. డివైడర్లు ఏర్పాటైతే ఎలా..?

● రోడ్ల విస్తరణ, సెంట్రల్ డివైడర్, లైటింగ్ పనులపై భిన్నాభిప్రాయాలు

కందుకూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కందుకూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరి ష్కారం, ప్రధాన రహదారుల సుందరీకరణ లక్ష్యంగా చేపట్టిన రోడ్ల విస్తరణ, సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులపై భిన్నాభి ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ట్రాఫిక్ సమ స్య పరిష్కారం కోసం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రోడ్ల విస్తరణ చేపట్టడం వరకు ఓకే కానీ సుందరీకరణ కోసం సెంట్రల్ డివె డర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుమాత్రం కొత్త సమస్యలను తీసుకురావటం ఖాయమన్న అభి ప్రాయం వ్యక్తమవుతోంది. ఎన్టీఆర్ సర్కిల్ నుం చి పామూరురోడ్డు సర్కిల్ వరకు ఇరువైపులా రోడ్డు విస్తరణ పనులు దాదాపు పూర్తవటంతో గురువారం నుంచి సెంట్రల్ డివైడర్ ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా డివైడర్ మార్కింగ్ ఇచ్చి నమూనాలో ఇనుప చువ్వలు పాతి రెడ్‌రిబ్బన్లు ఏర్పాటుచేశారు. దీంతో గురువారం ట్రాఫిక్ విషయంలో వన్‌వే అమల్లోకి రావటంతో భవిష్యత్తు కళ్లముందు సాక్షాత్కారమైంది. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి రిలయన్స్ మార్ట్ వరకు ఎలాంటి సమస్య లేదు కానీ అక్కడినుంచి అడుగడుగునా ట్రాఫిక్ జామ్ అయింది. లారీలు, బస్సులు లాంటి వాహనాలు వెళ్లే సమయంలో కనీసం మోటారుసైకిల్ కూడా వాటిని క్రాస్ చేసే పరిస్థితి లేకపోగా ఏదైనా కారణంతో అవి ఆగితే పది, పదిహేను నిమి షాలు మొత్తం వాహనాలు నిలిచిపోతున్న పరి స్థితులు కనిపించాయి. ముఖ్యంగా ఆంధ్రా బ్యాంకు, కెనరా బ్యాంకు సెంటర్, ఎరువుల దుకాణాల వద్ద పెద్ద ఎత్తున రోడ్డుకు ఇరు వైపులా మోటారుసైకిళ్లు పెట్టి ఉండటంతో బస్సు కూడా వెళ్లలేని స్థితిలో ట్రాఫిక్ జామ్ అయింది. ఈ స్థితిలో డివైడర్ ఏర్పాటుకన్నా రోడ్డు మధ్యలో మోటారుసైకిల్ పార్కింగ్‌కు అవకాశం కల్పిస్తే సమస్య చాలా వరకు పరిష్కారం అవుతుందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. ఇక ఓవీ రోడ్డులోను కోటారెడ్డి హాస్పటల్ సెంటర్ నుంచి సింగరాయకొండ వైపు ఇబ్బందిలేదు కానీ అక్కడి నుంచి అంబే ద్కర్ విగ్రహం సెంటర్ వరకు డివైడర్ ఏర్పా టైతే ట్రాఫిక్ కష్టాలను కొనితెచ్చుకున్నట్లేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా పాల కులు, అధికారులు ముందుచూపుతో తగు చర్య లు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.


పామూరు రోడ్డులో వన్‌వే అమల్లోకి రావటంతో స్తంభించిన ట్రాఫిక్

ప్రమాదకరంగా ఆర్‌అండ్‌బీ రహదారి


దెబ్బతిన్న ఆర్‌అండ్‌బీ రోడ్డు

చీట్రగుంట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): బోగోలు మండలం ఏనుగులబావి, జువ్వలదిన్నె పంచాయతీల మధ్య రొయ్యల గుంట ల వద్ద ఆర్‌అండ్‌బీ రోడ్డు దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఒకవైపు రోడ్డు దెబ్బ తినింది. రొయ్యల గుంటల్లోని నీటి ప్రవాహంతో రహదారి కోతకు గురై, గోతి ఏర్పడింది. జువ్వలదిన్నె, ఫిషింగ్ హార్బర్లకు తరచూ వాహన రాకపోకల వల్ల రోడ్డు దెబ్బతినింది. ప్రమాదాలు సంభవించ కముందే సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేప ట్టాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

కారు ఢీకొని గేదె మృతి

కలిగిరి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పెదకొండూరు వద్ద గురువారం రాత్రి కారు ఢీకొని గేదె మృతి చెందింది. గుంటూరు నుంచి ఆత్మకూరుకు వెళ్తున్న కారు ఢీకొనడంతో ద్రోణాదుల వెంకటేశ్వర్లు అనే రైతుకు చెందిన గేదె మృతి చెందింది. గేదె ఖరీదు సుమారు రూ. 1 లక్ష ఉంటుందని బాధితులు కన్నీరు మున్నీరయ్యారు. ఇదిలా ఉండగా కారులో ప్రయాణిస్తున్నవారు ఆత్మకూరు చెందిన బట్టేపాడు వాసులని తెలిసింది. కారులో ఉన్న ఇద్దరు గాయపడగా వారిని కలిగిరి ప్రవేటు వైద్యశాలకు తరలిం చారు. కేసు దర్యాప్తు చేపట్టినట్లు ఎస్‌ఐ ఉమాశంకర్ తెలిపారు.

ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయండి

గిరిజనులకు కావలి ఆర్డీవో వంశీకృష్ణ భరోసా

అల్లూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : గిరిజనులు సమాజంలో కలసి మెలసి జీవించేందుకు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని కావలి ఆర్డీవో వంశీకృష్ణ గిరిజనులకు పిలుపునిచ్చారు. అల్లూరు మండలం సింగపేట గిరిజన కాలనీలో ఏఆర్డీ సంస్థ ఆధ్వర్యంలో గురువారం గిరిజనులకు ఆర్డీవో నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గిరిజనుల సమస్యలను స్థానిక నాయకుడు బండి అమర్‌రెడ్డి ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. బాల్యవివాహాలు మానేసి, బాలబాలికలను చదివించాలని సూచించారు. చదువుతోనే గౌరవం లభిస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా గిరిజనులను ఆదుకుంటామన్నారు. ఒకచోట స్థిరనివాసం లేకపోవడం వల్ల గిరిజనులు సంక్షేమ పథకాలను పొందే అవకాశాన్ని కోల్పోతున్నారని ఆర్డీవో అన్నారు. ఏఆర్డీ సంస్థ ప్రతినిధి బషీర్, తహసీల్దారు లక్ష్మీనారాయణ, డీడీఓ వరప్రసాద్, గిరిజన నాయకు రాలు బాపన సత్యవతమ్మ, స్థానిక గిరిజన నాయకులు పాల్గొన్నారు.


నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఆర్డీవో వంశీకృష్ణ

మహిళా స్టేషన్ డీఎస్పీ సస్పెన్షన్

నెల్లూరు(క్రైం,ఆంధ్రజ్యోతి): మహిళా పోలీ సు స్టేషన్ డీఎస్పీ చెంచు రామారావును స స్పెండ్ చేస్తూ గురువారం రాష్ట్ర డీజీపీ హరీ ష్‌కుమార్ గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. ఓ కేసులో నగదు తీసుకున్నారన్న అభియోగం నేపథ్యంలో ఆయనను సస్పెండ్ చేశారు.

హెల్మెట్ వాడకమే ప్రాణాలకు శ్రీరామరక్ష

సీఐ రాజేశ్వరరావు

కావలి రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల సమయంలో హెల్మెట్ వాడకమే వాహనదారులకు శ్రీరామరక్ష అని సీఐ జీ రాజేశ్వర రావు పేర్కొన్నారు. పట్టణంలోని మద్దూరుపాడు క్రాస్ రోడ్డు సమీపంలో గురువారం హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమం జరిగింది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వాహనదా రులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, తలకు తగిలిన గాయాలతోనే ఎంతో మంది మృత్యువాత పడుతున్నా రన్నారు. తప్పనిసరిగా హెల్మెట్ కొను గోలు చేసి ధరించాలని వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపటం, త్రిబుల్ రైడ్, మైనర్ బాలురకు వాహనాలు అప్పగించటం చేయరాద న్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు తిరుమల రెడ్డి, బాజీబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలిగిరి: మండలంలోని పెదకొండూరు గ్రామంలో గురువారం రాత్రి ఎస్‌ఐ ఉమాశంకర్ స్థానిక ప్రజల కు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. కావలి-దుత్తలూరు 167 జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలు అతి వేగంతో వెళ్తాయని, రోడ్డు పక్కన ఉన్న గ్రామాల ప్రజలు నిత్యం జాగ్ర త్తగా ఉండాలన్నారు. రోడ్డు దాటేటప్పుడు పూర్తిగా ఆగి వెళ్లాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడి పితే ప్రాణాలు గాలిలో కలిసిపోతాయని వీడియో ద్వారా యువకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెదకొండూరు మాజీ సర్పంచ్ చావా హజరత్‌బాబు, పోలీసు సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.


వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న సీఐ రాజేశ్వరరావు

ప్రకటన

మహారాజశ్రీ నరసరావుపేట రిజిస్ట్రార్‌గారి కోర్టు నందు
Dispute No : 169/2023
వెంకట తిరుమల చిట్ ఫండ్(ప్రై)లిమిటెడ్
నరసరావుపేట Disputant
Vs
బడుగు యల్లమంద మరియు ఇతరులు
opponents
Notice as per rule 50 of the A.P. Chit Fund Rules 2008
Opponent 2:
Opponent 2 - కాకుమాను ఉమామహేశ్వరావు S/o యలమంద, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, O/o గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్, రుద్రకోట (వి), కావలి (మం), యస్‌పియస్‌ఆర్, నెల్లూరు జిల్లా.
పైన తెలియచేసిన Disputeకి సంబంధించి, వెంకట తిరుమల చిట్‌ఫండ్ కంపెనీవారు మీపై డిప్యూటీ రిజిస్ట్రారు గారి కోర్టులో పైనంబరుపైన Dispute దాఖలు చేసి ఉన్నారు. అందుకు సంబంధించి ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు జారీ చేసినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందువల్ల పైనంబరు Disputeలో మీకు నోటీసులు జారీ కాగలందులకు గాను, ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచవలసిందిగా ఆర్డరు వేసినారు. కావున మీరు ది.29-11-2025వ తేదీన ఉదయం గం॥ 10-30ని॥లకు నర్సరావుపేట డిప్యూటీ రిజిస్ట్రార్ గారి కోర్టులో హాజరు అయ్యి, మీకు గల ఆక్షేపణలను స్వయంగా గాని, లేక న్యాయవాది ద్వారా గాని తెలియచేసుకొనగలరు. లేని యెడల మీపై పరోక్షంగా పై Dispute 169/2023 నందు తీర్మానం చేయబడునని ఈపేపరు ప్రకటన ద్వారా తెలియచేయటమైనది.
వాయిదా తేది : 29-11-2025, నర్సరావుపేట, పల్నాడు జిల్లా.
ఇట్లు : మేనేజరు / ఫోర్‌మెన్
వెంకట తిరుమల చిట్‌ఫండ్(ప్రై)లిమిటెడ్
నర్సరావుపేట.

పగులగొట్టారు.. వదిలేశారు!

గులకరాళ్ల రహదారిపై తప్పని ఇబ్బందులు

కొండాపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో గులకరాళ్ల రహదారిని పగులగొట్టి అలాగే వదిలేయడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నేటికీ ఈ రహదారి మరమ్మతులకు నోచుకోలేదు. మండలంలోని ఆదిమూర్తిపురం నుండి గరిమెనపెంట వరకు అర్ అండ్ బీ రోడ్డులో ఏర్పడిన గుంతలమయం అయింది. రెండు సంవ త్సరాల క్రితం మరమ్మతు పనులు మొదలుపెట్టారు. సగం చేసి అర్ధంత రంగా ఆపేయడంతో వాహనచోదకులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గులకరాళ్ల రోడ్డుపై తప్పని ఇబ్బందులు

మండలంలోని ఆదిమూర్తిపురం నుండి గరిమెనపెంట వరకు దాదాపు 15 కిలోమీటర్ల మేర రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. గత ప్రభుత్వ హయాంలో నూతనంగా రోడ్లను వేయకపోగా కనీసం ఉన్న గుంతలను కూడా పూడ్చలేదు. ఈక్రమంలో ఆదిమూర్తిపురంనుండి గరిమెనపెంట వరకు ఉన్న ఆర్‌అండ్ బీ రోడ్డులో గుంతలను కాంట్రాక్టరు సుమారు రెండు సంవత్సరాల క్రితం పగులగొట్టి గ్రావెల్ తోలి రోలర్‌తో తొక్కించారు. అలాగే డస్ట్‌ను వేయించి వదలివేశారు. ఇప్పటివరకు తారువేయకపోవడంతో ఆ రోడ్డుపై ప్రయాణికులు దుమ్ము ధూళి, గులకరాళ్లతో ప్రయాణంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంనుండి చింతలదీవి, తూర్పు ఎర్రబల్లి, వెలిగండ్ల, ఉప్పలూరు, గరిమెనపెంట, గొట్టిగుండాల, గొట్టిగుండా లపాలెం తదితర పంచాయతీల్లో విధులు నిర్వర్తించే సచివాలయ ఉద్యో గులు, ఉపాధ్యాయులతో పాటు ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు దుమ్ము గులకరాళ్లు తగిలి అదుపుతప్పి ప్రమాదాలకు లోనవుతున్నారు. రెండేళ్లు గడచినా రోడ్డుకు తారు వేయకపోవడంపై వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. అధికారులు, పాలకులు ఇప్పటికైనా స్పందించి సదరు కాంట్రా క్టరుపై చర్యలు తీసుకొని పగులగొట్టిన చోట్ల తారు వేయించి ఇబ్బందులు తీర్చాలని కోరుతున్నారు.


పగులగొట్టిన రోడ్డుపై వెళ్తున్న ట్రాక్టరు

రైతులకు యూరియా పంపిణీ

కొండాపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక పంచాయతీ కార్యా లయం వద్ద గురువారం భీమవర ప్పాడు గ్రామ టీడీపీ నా యకుడు మామిళ్లపల్లి వెం కటేశ్వర్లు రాయితీపై రైతు లకు యూరియా బస్తాలు పంపిణీ చేశారు. బయటి మార్కెట్లో యూరియా ధర ఎక్కువగా ఉండటంతో రూ.280కే ప్రభుత్వం యూరియా అందిస్తోందన్నారు. పార్ల పల్లిలో రైతుసేవాకేంద్రం ఉండగా భీమవరప్పాడు గ్రామంనుండి అక్కడ కువెళ్లి యూరియా తెచ్చుకు నేందుకు ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకు వెళ్లగా 400 బస్తాల యూరియాను గ్రామానికే పంపిం చేలా చర్యలు తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో వీఏఏ వెంగ మ్మ, రైతులు మాల్యాద్రి, మాధవ పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీస్

బ్యాంక్ ఆఫ్ బరోడా, మిడ్ కార్పోరేట్ బ్రాంచ్, నెం. 510-511, 5వ అంతస్తు, ఫేస్-2, స్పెన్సర్ ప్లాజా, అన్నాసాలై, చెన్నై-600002, తమిళనాడు రాష్ట్రం వారు కేర్‌వెల్ మెరైన్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, ఇస్కపల్లి, అల్లూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి పేరు మీద ఉన్న క్రింద పేర్కొన్న ఆస్తిని దాని కస్టమర్లలో ఒకరు అభ్యర్థించిన రుణం/ క్రెడిట్ సౌకర్యం కోసం సెక్యూరిటీగా అంగీకరించాలని భావిస్తున్నట్లు సాధారణ ప్రజలకు తెలియచేయడానికి ఈ పబ్లిక్ నోటీసు జారీ చేయడమైనది.
క్రింద పేర్కొన్న ఆస్తిపై ఎవరైనా ఏదైనా హక్కు/టైటిల్/వడ్డీ/క్లెయిమును కలిగి ఉంటే, వారు తమ క్లెయిమ్‌ను ధృవీకరించడానికి అవసరమైన రుజువుతో పాటు 10 రోజుల్లోపు బ్యాంకును సంప్రదించాలని సూచించారు.
10 రోజుల్లోపు ఎటువంటి ప్రతిస్పందన రాకపోతే, ఆస్తికి ఎటువంటి చార్జి/క్లెయిమ్/ భారం లేదని భావించబడుతుంది మరియు బ్యాంక్ తనఖాతో ముందుకు సాగుతుంది.
ఆస్తి వివరాలు (సర్వే నెంబరు/విస్తీర్ణం/విక్రయపత్రములతో పాటు)

వ. నెం.	పాత సర్వే నెంబరు	రీ-సర్వే అన్ ఎల్.పి.నెం.	విస్తీర్ణం ఎ॥సెం॥	కొనుగోలు డాక్యుమెంట్ నెంబర్లు (Sale deeds, SRO, Allur)
1.	713, 719, 719-ఎ, 722, 722-ఎ, 724 711, 711/ఎ	2772, 2773.	16.41 25.05	145/1992, 146/1992, 483/2015, 484/2015, 591/1991, 592/1991, 585/1991, 586/1991, 24/1992, 589/1991.
		మొత్తం	ఎ.41.46 సెంట్లు	

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని, అల్లూరు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం, అల్లూరు మండలం, ఇస్కపల్లి గ్రామం.

బ్రాంచి వివరములు : బ్యాంక్ ఆఫ్ బరోడా, మిడ్ కార్పోరేట్ బ్రాంచి, నెం.510-511, 5వ అంతస్తు, ఫేస్-2, స్పెన్సర్‌ప్లాజా, అన్నాసాలై, చెన్నై - 600002, తమిళనాడు రాష్ట్రం. కాంటాక్ట్ నెం : 04423467134.

దామా ధమరేశ్వర్, బి.ఎ., బి.యల్. బ్యాంక్ ఆఫ్ బరోడా, అడ్వకేట్, రూమ్ నెం :11, 1వ అంతస్తు, ఎస్.వి.యస్.కాంప్లెక్స్, ఆచారిస్ట్రీట్, నెల్లూరు - 524003. మొబైల్ నెం : 63019 59778, 94405 68089.

మున్సిపల్ కమిషనర్‌గా పదోన్నతి పొందిన నాగేశ్వరరావుకు సత్కారం

కావలి, నవంబరు13(ఆంధ్రజ్యోతి): కావలి పురపాలకసంఘంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూ పుత్తూరు మున్సిపల్ కమిషనర్‌గా పదోన్నతి పొందిన డీవీ నాగేశ్వరరావును గురు వారం సాయంత్రం కావలి మున్సిపల్ కార్యా లయంలో అధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కావలి మున్సిపల్ కమిషనర్ జీ శ్రావణ్‌కుమార్ మా ట్లాడుతూ కావలి పురపాలకసంఘంలో శాని టరీ ఇన్‌స్పెక్టర్‌గా ఆయన చేసిన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ పీ. సాయిరాం, టీపీవో ఏ వివేకానందకుమార్, మేనేజరు ఫణికుమార్. ఆర్వో ఎండీ అలీం, జేఏవో సుప్రజ, ఏఈలు వినోద్, షైనీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.


నాగేశ్వరరావును సత్కరిస్తున్న అధికారులు

వావిలి కుటుంబానికి పలువురి పరామర్శ

చీట్రగుంట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీ తాటిచెట్లపాలెంకు చెందిన మత్స్యకార నాయ కుడు వావిలి చిట్టిబాబు తల్లి వావిలి మ స్తానమ్మ (76) ఇటీవల మృతి చెందడంతో గురువారం పలువురు నేతలు పరామర్శిం చారు. విషయం తెలుసుకున్న మాజీఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి చిట్టిబాబును పరా మర్శించారు. మస్తానమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. స్థానిక సర్పంచ్ కుమారి గిరిబాబు, రాష్ట్ర ఆబ్కాఫ్ మాజీ చైర్మన్ కొండూరు అనిల్‌బాబు, మాజీ ఎంపీటీసీ బుర్ల శరత్‌చంద్రారెడ్డి, చెన్నాయ పాలెం మాజీ సర్పంచ్ బాబు మస్తానమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. నాగులవరం పీఏసీఎస్ సభ్యుడు వాయిల సుధాకర్, చిట్టిబాబును పరామర్శించారు.

సత్యనారాయణ, కనకదుర్గమ్మకు పూజలు


పూజలు నిర్వహిస్తున్న అయ్యప్ప భక్తులు

చీట్రగుంట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): బోగోలు మండలం కోవూరుపల్లిలోని నాటక రాణిపోలయ్య, బుజ్జమ్మ దంపతుల ఆధ్వర్యంలో గురువారం కార్తీకమాసం సందర్భంగా సత్యనారాయణ, కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదగిరి ఆంజనేయ వరప్రసాదాచా ర్యులు, గురుస్వామి దొడ్ల అంజయ్య యాదవ్‌స్వామి శాస్త్రోక్తంగా కలశ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాటక రాణిపద్మ, టీడీపీ నేత ఎన్ శీనయ్య, రంగయ్య, శ్రీనివాసులుస్వామి తది తరులు పాల్గొన్నారు. అయ్యప్ప భక్తులకు అన్నసంతర్పణ చేశారు.

కార్యకర్తల కష్టమే.. నేటి విజయానికి పునాది!

కావలి, నవంబరు13 (ఆంధ్రజ్యోతి): టీడీపీ కార్యకర్తల కష్టమే నేటి విజయానికి పునాది అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కావలి టీడీపీ కార్యాలయంలో గురువారం కావలి నియోజకవర్గంలోని పట్టణ కమిటీ నాయకుల క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిలు, కో ఇన్‌చార్జిలు వార్డుల బాధ్యు లచే ఎమ్మెల్యే వైభవంగా ప్రమాణస్వీకారం చేయిం చారు. ముందుగా పార్టీ నాయకులతో కలిసి పార్టీ జెం డాను ఆవిష్కరించి, అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలు, నేతలకు తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి శ్రీరామరక్ష అని, వారి కృషి ఎప్పటికీ మరవలేమన్నారు. పార్టీ కష్టాలలో ఉన్నపుడు పనిచేసిన వారందరికీ పదవులలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పార్టీలో నిజాయితీతో పనిచేసే వారికి ఎల్లప్పుడు అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని కావలి పట్టణ కార్యవర్గం, టీడీపీ సీనియర్ నాయకులు క్లస్టర్, కో క్లస్టర్ ఇన్‌చార్జిలు, కో యూనిట్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

● **మాజీ ఎమ్మెల్యే మతిభ్రమించి మాట్లాడుతున్నారు...**

మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి చెన్నాయపాలెం భూములపై మతి భ్రమించి మాట్లాడుతున్నారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కావలి టీడీపీ కార్యాలయంలో గురువారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైసీపీ హయాంలో చేసిన దోపిడీలకు ప్రజలు ఛీ కొటట్టంతో ఉనికిని కాపాడుకునేందుకు ప్రతాప్ ఏదేదో మాట్లాడుతున్నారన్నారు. చెన్నాయపాలెం భూములకు ఇప్పటికీ రేటు నిర్ణయించలేదని, వాటిని ఇంకా తీసుకోలేదన్నారు. భూములు తీసుకోకుండా, పరిశ్రమలు నెలకొల్పకుండా ఇంటికో ఉద్యోగం ఎలా వస్తుందన్నారు. గత వైసీపీ పాలనలో ఆనెడుగు, సర్వాయపాలెం భూములను ఇండోసోల్ కంపెనీకి ఇచ్చారని, ఇండోసోల్‌ను కరేడు వైపు పంపి ఇక్కడ బీపీసీఎల్ కంపెనీ తెస్తున్నారన్నారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు భూములకు ధరలు నిర్ణయించి పరిహారం ఇస్తారన్నారు. వారికి మంచి ధరలు వచ్చేందుకు తాను ముఖ్యమంత్రితో మాట్లాడతానన్నారు.


ప్రమాణస్వీకారం చేస్తున్న కావలి పట్టణ టీడీపీ నేతలు

● **సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ**

కావలి నియోజకవర్గంలో 21 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద గురువారం రూ.13,48,805 చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. జిల్లాలో కావలి సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటూరిని విమర్శిస్తే సహించం

కందుకూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కనిగిరి ఎమ్మెల్యేగా అక్కడ అవినీతిలో మునిగితేలిన బుర్రా మధుసూదన్‌యాదవ్ కందు కూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుపై విమర్శలు చేస్తే సహించేది లేదని టీడీపీ నాయకులు హెచ్చరించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల టీడీపీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, దామా మల్లేశ్వరరావు, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, మాదాల లక్ష్మీనరసింహ్మం, పూరిమిట్ల గురునాథం, పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, కల్లూరి శైలజ తదితరులు మాట్లాడుతూ బుర్రా అవినీతి గురించి కనిగిరి ప్రజలు ఇప్పటికీ కథలు కథలుగా చెప్పుకుంటున్నారని, అవినీతి జరుగుతున్నట్లు ఒక్క ఆధారమైనా చూపించకుండా ఇంటూరి నాగేశ్వరరావు అవినీతికి పాల్పడుతున్నట్లు విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. కందుకూరులో అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు షేక్ సలాం, ముచ్చు శ్రీనివాసరావు, చిత్తారి మల్లిఖార్జున, పులి నాగరాజు, షేక్ రూబీ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

నీటి యాజమాన్యం ఎలా!?

(5వ పేజీ తరువాయి)

చాలా కాలం నుంచి జిల్లాలో శిస్తు వసూలు జరగడం లేదు. సాగు నీటి సంఘాలు లేకపోవడంతో శిస్తు వసూళ్లను ఎవరూ పట్టించుకో లేదు. సుమారు రూ.50 కోట్ల వరకూ జిల్లాలో శిస్తు వసూళ్లు జరగాల్సి ఉంది. అయితే గతేడాది సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరిగి పాలక వర్గాలు రావడంతో శిస్తు వసూళ్లపై దృష్టి పెట్టారు. రైతులు కూడా శిస్తు చెల్లించేందుకు ముందుకొస్తున్నారు. కానీ కట్టించుకునేవారు కరు వయ్యారు. శిస్తు పన్ను కట్టించుకునే వెబ్‌సైట్ పనిచేయడం లేదని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. మాన్యువల్‌గా కట్టించుకునేందుకు నిరాకరిస్తున్నారు.







నగరంలో వాన

వాతావరణ ప్రతికూలతతో రెండు, మూడు రోజులుగా చలిగాలులు వీస్తున్నాయి. దీనికితోడు గురువారం నెల్లూరు నగరంలో అక్కడక్కడా వర్షం కురిసింది. ఉదయం నుంచి మబ్బులు కమ్మేశాయి. ఆ తర్వాత చిరుజల్లులతో కూడిన వాన పడటంతో నగర వాసులు కాస్త అసౌకర్యాన్నికి గురయ్యారు. చలి కూడా ఉండటంతో వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.

- నెల్లూరు (సిటీ, ఆంధ్రజ్యోతి)



నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

నెల్లూరు (సాంస్కృతికం), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్నీ గ్రంథాలయాల్లో శుక్రవారం నుంచి వారోత్సవాలు జరగనున్నాయి. నెల్లూరులోని రేబాల వారివీధిలో ఉన్న జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని వారం రోజులు నిర్వహించే వివిధ కార్యక్రమాల బ్రోచర్లను గురువారం విడుదల చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కే కుమార్‌రాజా మాట్లాడుతూ విద్యార్థులు ఈ వారోత్సవాల్లో పాల్గొని వారి ప్రతిభను కనబరచాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సతీష్ కుమార్, లైబ్రేరియన్ సునీత, జితేంద్ర, కృష్ణయ్య పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా నవీకరణకు సహకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఈఆర్వో మురళి

ఉదయగిరి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో తప్పుల తడకలు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా నవీకరణకు అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మురళి కోరారు. గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల తహసీల్దారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషనలైజేషన్ ప్రక్రియలో భాగంగా వింజమూరు మండలం కాటేపల్లి పోలింగ్ కేంద్రం-143ను వన్నూరప్పపాళెంకు మార్చేందుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా 2025 ఓటర్ల జాబితాను 2002 ఓటర్ల జాబితాతో సరిచూసే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ నీహా, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కాంతారావు

నెల్లూరు (హరనాథపురం) నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు బి. కాంతారావు అధికారులను హెచ్చరించారు. గురువారం నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహానికి చేరుకున్న కాంతారావుకు జేసీ మొగిలి వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛం అందచేసి స్వాగతం పలికారు. అనంతరం ఎంఎల్‌ఎస్ స్టాక్ పాయింట్‌ను తనిఖీ చేసి అరకేజీ చక్కెర ప్యాకెట్లలో చక్కెర తక్కువగా ఉండటాన్ని గుర్తించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని చెప్పారు. హమాలీలతో జీతాల విషయం మాట్లాడారు. ఇందిరాగాంధీ నగర్‌లోని రేషన్ షాపును తనిఖీ చేసి ఈపాస్ మిషన్‌లో సాంకేతిక లోపాలను గుర్తించారు. కార్డుదారులందరికీ ప్రభుత్వ నిబంధనల మేరకు బియ్యం, చక్కెర అందించాలని సూచించారు. దర్గామిట్టలోని గిరిజన సంక్షేమ హాస్టల్‌ను తనిఖీ చేసిన ఆయన గడువు ముగిసిన సాల్ట్ ప్యాకెట్లను గుర్తించి హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడిగుడ్ల బరువు తక్కువగా ఉందని గుర్తించారు. విద్యార్థులతో ముఖాముఖీ మాట్లాడారు. మరుగుదొడ్లకు తలుపులు లేవని, శుభ్రంగా లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు వివరించారు.

● అశ్రద్ధ వద్దు!

ఈ సందర్భంగా అధికారుల సమావేశంలో కాంతారావు మాట్లాడుతూ హాస్టళ్లలో విద్యార్థులకు అందించే ఆహారంలో అశ్రద్ధగా ఉన్నా, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోయినా ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. హాస్టళ్లకు సరఫరా అయ్యే వస్తువులను ముందుగా సరిచూసుకోవాలన్నారు. పౌరసరఫరాల విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులంతా సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్వో లీలారాణి, సివిల్ సప్లయిస్ డీఎం అర్జున్‌రావు, లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ ఐజాక్, జిల్లా బీసీ సంక్షేమాధికారి వెంకటలక్ష్మమ్మ, ఐసీడీఎస్ పీడీ హేనాసుజన్ తదితరులు పాల్గొన్నారు.



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కాంతారావు



వలేటివారిపాలెంలో సాగవుతున్న కర్రపెండలం పంట, (ఇన్‌సర్ట్) అళ్వార్ గడ్డలు

అళ్వార్.. అదుర్స్!

ఆయనో ఆర్‌ఎంపీ డాక్టర్. కానీ వ్యవసాయం అంటే చాలా ఇష్టం. మూడేళ్లపాటు మినుము సాగు చేపట్టి బాగా నష్టపోయాడు. అయినా ఆశ చావని ఆయన కొత్తరకం పంట సాగు చేయాలని భావించాడు. అంతే తూర్పు గోదావరి జిల్లాలో విస్తారంగా సాగులో ఉన్న కర్రపెండలం (అళ్వార్ గడ్డ) సాగుపై ఆసక్తి పెంచుకున్నాడు. వెంటనే తన స్వగ్రామానికి చేరుకుని 80 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేపట్టాడు. తొలిసారిగా వలేటివారిపాళెంలో డాక్టర్ రెడ్డయ్య యాదవ్ సాగు చేసిన పంటను చూసేందుకు చుట్టుపక్కల రైతులు తరలివస్తున్నారు.

- వలేటివారిపాళెంలో కర్రపెండలం సాగు
- 80 ఎకరాల్లో పండిస్తున్న రైతు రెడ్డయ్య
- ఖర్చు తక్కువ.. లాభాలు ఎక్కువ

వలేటివారిపాలెం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : వలేటివారిపాలెంలో రెడ్డెయ్య యాదవ్ ఆర్‌ఎంపీ డాక్టర్‌గా తన వృత్తి కొనసాగిస్తూనే వ్యవసాయంపై మక్కువతో కొత్త ఆలోచనలతో శ్రీకారం చుట్టారు. వరుసగా మూడేళ్లు మినుము సాగు చేసి తీవ్రంగా నష్టపోయారు. ఈ ప్రాంతంలోని ఎర్రరేగడి భూముల్లో వర్షంపై ఆధార పడి అధిక లాభాలు ఇచ్చే కొత్త రకం పంట సాగు చేయాలనే ఆలోచనతో తన మెదడుకు పదునుపెట్టారు. యూ ట్యూబ్ ద్వారా కొత్త పంటలు, వాటి లాభాలను తెలుసు కొని కర్రపెండలం పంట ఈ ప్రాంతానికి అనువుగా ఉంటుందని భావించారు. ఈ పంట ఎక్కువగా తూర్పుగోదావరి జిల్లాలో సాగు చేస్తున్నారని గ్రహించి, అక్కడకు వెళ్లారు. పంట సాగు, పెట్టుబడులు, దిగుబడులు, వచ్చే లాభాలను రైతులను అడిగి తెలుసుకొన్నారు. వెంటనే వలేటివారిపాలెంలో ఎర్రరేగడి భూములు 80 ఎకరాలను కౌలుకు తీసుకొని తూర్పుగోదావరి జిల్లా నుంచి కర్రపెండలం పంట సాగు చేసే కూలీలను తీసుకొచ్చారు. ఎకరాకు రూ.25 వేల వరకు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. దుక్కులు దున్నుకొని జూలై నెలలో కర్రపెండలం పంట సాగు చేపట్టారు తూర్పుగోదావరి జిల్లాలోని పలు ప్రాంతాలకు వెళ్లి ట్రేలలో ఉన్న దుంపలను తెచ్చి నాటారు. నాటిన ఏడు నెలలకు పంట చేతికి వస్తుందని రైతు రెడ్డెయ్య యాదవ్ తెలిపారు. కర్రపెండలం దుంపలను తూర్పుగోదావరి జిల్లాలోని పెద్దాపురం, సామర్లకోట నుంచి వ్యాపారులు వచ్చి కొనుగోలు చేస్తారని, పలసాయాన్ని అక్కడి పరిశ్రమలకు తీసుకెళ్లి సగ్గుబియ్యం తయారీకి వినియోగిస్తారని తెలిపారు. సకాలంలో వర్షాలు కురిసి వాతావరణం అనుకూలిస్తే ఎకరానికి 80 నుంచి వంద క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని ఆయన వివరించారు. ఈ పంట సాగు చేస్తే అధిక లాభాలు వస్తాయని చెప్పుకొచ్చారు.



ఆర్‌ఎంపీ డాక్టర్, రైతు రెడ్డయ్య యాదవ్

16న స్విమ్మింగ్ జిల్లా జట్ల ఎంపిక

నెల్లూరు(విద్య), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16న నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జూనియర్, సబ్‌జూనియర్ బాలబాలికల ఈత జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు సుంకర మధు, సనత్‌కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారుల కు ఎస్‌ఎఫ్‌ఐ గుర్తింపు కార్డు ఉండాలని, గ్రూప్-1 విభాగంలో పోటీకి 2008, 09, 10 సంవత్సరాల్లో పుట్టిన వారై ఉండాలన్నారు. గ్రూప్-2లో 2011, 12 సంవత్సరాల్లో, గ్రూప్-3లో 2013, 14 సంవత్సరాల్లో పుట్టిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి గల వారు వయసు ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 9 గంటలకు హాజరై కోచ్ నాగరాజు వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

వెంకటేశ్వరపురం ఐటీఐలో 18న ఉద్యోగ మేళా

నెల్లూరు(విద్య), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఏపీ స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీస్, సీడాప్ సంయుక్తంగా ఈనెల 18వ తేదీన వెంకటేశ్వరపురం ప్రభుత్వ బాలుర ఐటీఐలో ఉద్యోగమేళా నిర్వహిస్తు న్నట్లు ఆ ఐటీఐ ప్రిన్సిపాల్ కే శ్రీధర్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో టెన్త్, ఇంటర్, డిగ్రీ, డిప్లమో, ఐటీఐ పూర్తిచేసిన నిరుద్యోగ యువత ఈ మేళాలో పాల్గొనవచ్చన్నారు. 14 ప్రముఖ కంపెనీ లు హాజరై అర్హత కలిగిన యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తాయని తెలిపారు. ఆసక్తి గల వారు బయోడేటా, ఆధార్ కార్డుతో సంబంధిత తేదీ లో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు నైపుణ్యం డాట్ ఏపీ డాట్ జీఓవీ డాట్ ఇన్ వెబ్‌సైట్‌ను పరిశీలించాలని కోరారు.

సింగపూర్ టూర్‌కు ముగ్గురు టీచర్ల ఎంపిక

బుచ్చిరెడ్డిపాళెం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : విద్యా వ్యవస్థలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం సింగపూర్‌లో అమలు చేస్తున్న అధునాతన విద్యా విధానంపై అధ్యయనానికి జిల్లా నుంచి ముగ్గురు ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. బుచ్చిరెడ్డిపాళెంలోని పెనుబల్లి ఎంపీపీ మెయిన్ పాఠశాల నుంచి చీదరాల చెన్నయ్య, ఇందుకూరుపేట మండలంలోని ఎంకేఆర్ ఉన్నత పాఠశాల నుంచి డొమినిక్‌రెడ్డి, నరసాపురం జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్ ముజీర్‌లు ఎంపికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 78 మందితో కలిసి వీరు ఈ నెల 27 నుంచి డిసెంబరు 2వ తేదీ వరకు సింగపూర్‌లో పర్యటించనున్నారు. అక్కడ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను సందర్శించి బోధన, అందులో నైపుణ్యం, బోధనేతర పద్ధతులు, కరికులం, తరగతి గదుల్లో వాతావరణం, క్రమశిక్షణ, విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య అనుబంధం, అనుసరిస్తున్న సాంకేతికత తదితర అంశాలపై వారు అధ్యయనం చేస్తారు.

ఎవరు.. ఎక్కడున్నారు!

(5వ పేజీ తరువాయి)

ఆంధ్రజ్యోతి ప్రచురించిన కథనాల ఆధారంగా ఎంపీడీఓలను ప్రశ్నించారు. సిబ్బంది గైర్హాజరు కావడం, ఏదో ఒక నెపంతో సచివాలయానికి దూరంగా సొంత పనులకు నిమగ్నం కావడం పట్ల కలెక్టర్ సీరియస్ అయ్యారు. ఉన్న పళంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న సచివాలయాలను ఆకస్మిక తనిఖీలు చేయమని ఆదేశించారు. అందుకోసం ప్రత్యేకంగా ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీఓ, మరి కొంతమంది జిల్లా అధికారులతో 70 బృందాలు ఏర్పాటు చేశారు. ఈ బృందాలు గురువారం ఉదయం నుంచి సచివాలయాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. జిల్లావ్యాప్తంగా 779 సచివాలయాలు ఉండగా వాటిలో 260 సచివాలయాలను గురువారం ఒక్కరోజే తనిఖీలు చేశారు. సచివాలయాల్లో ఎంత మంది ఉండాలి, ఎంత మంది ఉన్నారో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్లను, మూవ్‌మెంట్ రిజిస్టర్లను పరిశీలించారు. వీరు సందర్శించిన సచివాలయాల్లో మొత్తం 1967 మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా 1566 మంది మాత్రమే సచివాలయాల్లో ఉన్నారు. మిగిలిన 369 మంది కనిపించలేదు. వీరికి సంబంధించిన అటెండెన్స్‌ను, మూవ్‌మెంట్ రికార్డులను పరిశీలించారు. వీరిలో చాలా మంది ఫీల్డ్‌లోకి వెళ్లారని సహ సిబ్బంది సమాచారం ఇవ్వడంతో మూవ్‌మెంట్ రిజిస్టర్లు పరిశీలించారు. ఇందు లో 84 మంది సిబ్బంది ఎలాంటి సమాచారం లేకుండా గైర్హాజరు అయ్యారనే విషయాన్ని గుర్తించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్య వైఖరికి సమాధానం ఇవ్వాలని ఆ 84 మంది సిబ్బందికి షోకాజ్ నోటీసులు ఇచ్చారు. నెల్లూరులో కమిషనర్ నందన్, కార్యదర్శి శ్రీలక్ష్మి, సిటీ ప్లానర్ హిమబిందులు తనిఖీల్లో పాల్గొనగా, మండల స్థాయిలో ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు, పలువురు జిల్లాస్థాయి అధికారులు తనిఖీల్లో పాల్గొన్నారు .



లింగసముద్రంలో..

కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించండి

- జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ ఖాదర్‌వలి



మాట్లాడుతున్న జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ ఖాదర్‌వలి

నెల్లూరు (వైద్యం), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : పట్టణ ఆరోగ్యకేంద్రం పరిధిలో కుష్ఠువ్యాధి కొత్త కేసులను పక్కాగా గుర్తించాలని జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ ఖాదర్‌వలి ఆదేశించారు. శుక్రవారం నెల్లూరులోని జనార్ధన్‌రెడ్డి కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బందికి కుష్ఠు వ్యాధిగ్రస్తుల గుర్తింపుపై శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీ వరకు కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తించేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. దీనికి అనుగుణంగా ప్రతీ ఆరోగ్య, ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి వ్యాధిగ్రస్తులను గుర్తించాలని సూచించారు. రాగివర్ణపు మచ్చలు ఉన్న వారిని అనుమానితులుగా గుర్తించి వైద్యులకు సిఫార్సు చేయాలన్నారు. వారి వివరాలను సకాలంలో జిల్లా కార్యాలయానికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కల్యాణి, డీపీఎంవో సుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఉడ్ బ్యాంకు ఏర్పాటుకు చర్యలు : డీఎఫ్‌వో



సమావేశంలో మాట్లాడుతున్న డీఎఫ్‌వో మహబూబ్‌బాషా

ఉదయగిరి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉదయగిరి చెక్కనగిషీ కేంద్రంలో కళాకారులు తయారుచేసే చెక్కనగిషీ వస్తువులకు సంబంధించిన ఉడ్ కొరత లేకుండా ఉడ్ బ్యాంకు ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా అటవీ శాఖాధికారి కే మహబూబ్‌బాషా పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని దిలావర్‌భాయ్ వీధి చెక్కనగిషీ కేంద్రంలో సబ్ డీఎఫ్‌వో శ్రీకాంత్‌రెడ్డితో కలిసి కళాకారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో కర్రతో బొమ్మలు, చెక్కనగిషీ, ఇతరత్రా వస్తువులు తయారు చేస్తారన్నారు. కళాకారులకు వస్తువులు తయారు చేసేందుకు తగినంత ఉడ్ సరఫరా లేక కళను వదిలేస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించిందన్నారు. వారికి తగిన సహాయ సహకారాలు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, అటవీ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కళాకారులు తయారుచేసే కర్ర కొరత లేకుండా అందుబాటులో ఉంచేందుకు ఉడ్ బ్యాంకు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉదయగిరి చెక్కనగిషీ కేంద్రంలో పలు రకాల వస్తువుల తయారీకి కలివి, వేప, బిల్లనెర్ధి, నెర్ధి కర్రను అధికంగా ఉపయోగిస్తున్నారన్నారు. వాటిని రిజర్వు ఫారెస్టుతోపాటు రైతుల పొలాల నుంచి సేకరిస్తున్నారన్నారు. అటవీ ప్రాంతం నుంచి ఆయా చెట్ల కర్రను తరలిస్తే భవిష్యత్తులో ఆయా జాతులు అంతరించే ప్రమాదముందన్నారు. అలా కాకుండా కళాకారులు తయారు చేసే చెక్కనగిషీ వస్తువులకు సంబంధించి ఏడాదికి ఎంత కర్ర అవసరమవుతుందని తెలుసుకుని అందుకు అనుగుణంగా అటవీ శాఖ ద్వారా ఉడ్ బ్యాంకు ఏర్పాటుచేసి ఆయా జాతుల మొక్కలను పెంచి వారికి సరఫరా చేసేందుకు వివరాలు సేకరించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌ఎస్‌వో చిన వెంకటయ్య, ఎఫ్‌బీవో లక్ష్మీప్రసన్న, ఏబీవో బచ్చల వెంకటేశ్వర్లు, కేంద్రం నిర్వాహకులు గౌసియాబేగం, జాకీర్, కళాకారులు, సిబ్బంది పాల్గొన్నారు.

షుగర్ @ 5 లక్షలు 5 కోట్లు

- ఆందోళన కలిగిస్తున్న మధుమేహం
- జిల్లాలో 5 లక్షల మందికిపైగా వ్యాధిగ్రస్థులు
- ఇందులో చిన్నారులు 30వేల మంది
- ప్రతి నెల రూ.5 కోట్లకుపైగా ఖర్చు

● నేడు ప్రపంచ మధుమేహ నివారణ దినం



నెల్లూరు (వైద్యం), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : శరీరంలోని ప్రతీ కణానికి గ్లూకోజ్ అవసరం. అందుకే మనం తీసుకున్న ఆహారం జీర్ణమై గ్లూకోజ్‌గా మారి రక్తం ద్వారా ఒంట్లోని కణాలన్నింటికీ చేరుతుంది. ఆ గ్లూకోజ్‌ను కణాలు చక్కగా ఉపయోగించుకోవాలంటే ఇన్సులిన్ అనే హార్మోన్ అవసరం. ఈ హార్మోన్‌ను మన శరీరంలోని క్లోమ గ్రంధి ఉత్పత్తి చేస్తుంది. అయితే కొందరిలో ఇన్సులిన్ సరిగా ఉత్పత్తి కాకపోవడం, మరికొందరిలో ఉత్పత్తి అయినా సక్రమంగా పనిచేయకపోవడంతో రక్తంలో గ్లూకోజ్ నిలిచిపోతుంది. దీనినే మధుమేహం(చక్కెరవ్యాధి)గా పిలుస్తారు. సాధారణంగా మన శరీరంలో పరగడుపున పరీక్ష చేస్తే 100 మి.గ్రా. మించకుండా చక్కెర శాతం ఉండాలి. తిన్న తర్వాత 160 మిల్లీ గ్రాముల్లోపు ఉండాలి. ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకమే. జిల్లా వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో 20 శాతం మంది, గ్రామీణ ప్రాంతాల్లో 15 శాతం మంది మధుమేహంతో బాధపడుతున్నారు. చదువులో ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం, రోగ నిరోధక శక్తి తగ్గిపోవడం వంటి కారణాలతో పిల్లల్లోనూ మధుమేహాలు పెరుగుతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి.

పరీక్షలు... మందులు

మధుమేహ వ్యాధిగ్రస్తులు తరచూ రక్తంలో గ్లూకోజ్ శాతాన్ని పరీక్షించుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం ప్రతీనెల వైద్యశాలలు, ల్యాబ్‌లకు వెళ్లాల్సి రావడం ఇబ్బందికరమే. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఇళ్లలోనే రక్తపరీక్షలు చేసుకునేందుకు వీలుగా గ్లూకోమీటర్ అందుబాటులోకి వచ్చింది. కొత్తగా భుజానికి ఒక బిళ్ల రూపంలో అతికించి గ్లూకోజ్ స్థాయిని ఎప్పటికప్పుడు గుర్తించే విధానం కూడా వచ్చింది. అలాగే మధుమేహ నియంత్రణకు ఆధునిక మందులు లభిస్తున్నాయి. ప్రభుత్వం తరపున వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నా 65 శాతం మంది రోగులు బయట కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఇందుకోసం ప్రతి నెల సరాసరి రూ.5 కోట్లకుపైగా బాధితులు ఖర్చు చేస్తున్నారంటే వ్యాధి తీవ్రత, మందుల అమ్మకాలు ఎలా ఉన్నాయో తెలుస్తుంది. ఈ వ్యాధి నియంత్రణకు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంటూ సమతులం ఆహారం తీసుకోవాలని, నిత్యం వ్యాయామం చేయాలని వైద్యులు సూచిస్తున్నారు.

ఎన్నో ఆధునిక వైద్య విధానాలు



మధుమేహం. ఊబకాయ చికిత్సలో అనేక మార్పులు వచ్చాయి. జీపీఎల్ 1 వంటి ఇంజక్షన్ రెండువారాలకు ఒకసారి ఇవ్వటం ద్వారా ఊబకాయం అదుపులో ఉంటుంది. తద్వారా ఆహారం తక్కువగా తీసుకుంటూ మధు మేహాన్ని నియంత్రించుకునే వీలుంటుంది. టైపు 2 మధుమేహం ఉన్న వారి గుండె వ్యాధులను పూర్తిగా నియంత్రించ వచ్చు. సహజమైన ఆహారం తీసుకుంటూ, ప్రతిరోజూ వ్యాయామం చేయడం మంచిది. మందులతో పాటు ఇతర నియమాలు తప్పనిసరిగా పాటించాలి.

- డాక్టర్ రామ్మోహన్, ఎండోక్రైనాలజిస్ట్, అపోలో హస్పిటల్

చిన్నారుల విషయంలో జాగ్రత్త



ప్రస్తుతం చిన్నపిల్లలు ఎక్కువగా మధుమేహానికి గురవుతున్నారు. ప్రధానంగా టైప్‌వన్ డయాబెటిస్ బాధితులు ఇన్సులిన్ తప్పనిసరిగా జీవితాంతం వాడాల్సి ఉంటుంది. రెగ్యులర్‌గా వ్యాయామం, ఆహార నియమాలు తప్పనిసరిగా పాటించాలి. వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే గుండె, మూత్రపిండాలు, నేత్ర వ్యాధులు సంక్రమిస్తాయి. ఎప్పటికప్పుడు రక్తంలో చక్కెర శాతాన్ని పరీక్ష చేయించుకుని పూర్తి నియంత్రణలో ఉంచుకోవాలి.

- డాక్టర్ సునంద, ఎండోక్రైనాలజిస్ట్, నారాయణ ఆసుపత్రి

యువతలో షుగర్ ఎక్కువ

- మెడికవర్ వైద్య నిపుణులు

మధుమేహ బాధితుల సంఖ్య గత మూడు దశాబ్దాలలో రెండింతలు పెరిగింది. వీరితో యువత ఎక్కువగా ఉన్నారని మెడికవర్ వైద్య నిపుణులు వెల్లడించారు. గురువారం ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో వైద్య నిపుణులు డాక్టర్ రవీంద్రరెడ్డి, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ పెంచలప్రసాద్, డాక్టర్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా 20 ఏళ్లలోపు వారిలో 11 లక్షల మంది షుగర్‌తో బాధపడుతున్నారని చెప్పారు. టైపు 2 మధుమేహాల సంఖ్య కూడా బాగా పెరిగిందన్నారు. వైద్యులను సంప్రదించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.